అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో: కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో: సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్లపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయినపల్లి.
పెద్దపల్లి జిల్లాలో: పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్.
జగిత్యాల జిల్లాలో: జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మెట్‌పల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :75 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 07 - నవంబర్- 2025


### సెంటిమెంట్ అన్నిసార్లూ
## పనిచేయదు




- పీజేఆర్ విషయంలో బీఆర్ఎస్ సెంటిమెంట్ ఏమైందని కోమటిరెడ్డి ప్రశ్న
- జూబ్లీహిల్స్‌లో 30 నుంచి 50 వేల మెజార్టీతో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా
- ప్రభుత్వ పనితీరు చూసే ప్రజలు మద్దతిస్తున్నారని వెల్లడి

### జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ప్రచారంపై
## సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

- జూబ్లీహిల్స్ బైపోల్ ఉప ఎన్నిక, ప్రచార సరళిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
- మంత్రులు, నేతలకు బాధ్యతలు అప్పగించి ప్రచార పర్వాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి.




హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ జెండా పాతాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రచార పర్వంలో స్వయంగా రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి రేవంత్

### బోరబండలో బండి సంజయ్ సభకు అనుమతి..
### భారీగా కేంద్ర బలగాలు మోహరింపు



హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. బోరబండలో బండి సంజయ్ సభకు పోలీసులు అనుమతి ఇచ్చారు. బోరబండ సైట్-3లో సభకు అనుమతి ఇస్తూ గురువారం సాయంత్రం ఉత్తర్వుల జారీ చేశారు. దీంతో సభా ప్రాంగణంలో మిగతా..2లో

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సర్వేలపై
## కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపెవరిదో సర్వేల్లో తేలడం లేదన్న కిషన్ రెడ్డి
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని వ్యాఖ్య
- నియోజకవర్గ వెనుకబాటుకు బీఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలన్న కేంద్ర మంత్రి




హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం చివరి దశకు చేరుకున్నప్పటికీ, ఏ పార్టీ గెలుస్తుందనే దానిపై సర్వేల్లోనూ స్పష్టత రావడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతున్నారనే విషయంలో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన వ్యాఖ్యానించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తమ హామీల గురించి ప్రస్తావించడం లేదని, ఇచ్చిన గ్యారంటీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### జంగిల్ రాజ్ వల్ల బిహార్‌లో జరిగిన అభివృద్ధి శూన్యం' ఆర్‌జేడీపై ప్రధాని మోదీ ఫైర్

బిహార్ లోని ఆరారియా ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రధాని మోదీ



ఢిల్లీ : బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ వేళ విపక్ష ఆర్‌జేడీపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫైర్ అయ్యారు. 15 ఏళ్ల ఆర్‌జేడీ జంగిల్ రాజ్ వల్ల రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. గురువారం రోజు బిహార్‌లోని అరారియాలో ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రసంగిస్తూ నిల్ బటే సన్నాటా అనే పదాన్ని ప్రధాని ప్రయోగించారు. 'సున్నాను సున్నాతో భాగిస్తే ఏమీ మిగలదు' అని దానర్థం. జంగిల్ రాజ్ కాలంలో ఎన్ని ఎక్స్‌ప్రెస్ వేలు, వంతెనలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, టూరిస్ట్ సర్క్యూట్‌లు నిర్మించారు అంటే వచ్చే సమాధానం సున్నా అని మోదీ విమర్శించారు. మిగతా..2లో

### రాష్ట్రంలో నాయకత్వ మార్పులను
## ఖండించిన శివకుమార్

పార్టీ గీతను తాను ఎప్పుడూ దాటబోనని స్పష్టీకరణ

నవంబర్ విప్లవం ఉండదన్న శివకుమార్



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఉప ముఖ్యమంత్రి డీ.కె. శివకుమార్ మరోసారి స్పందించారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు వార్తలను ఆయన ఖండించారు. పార్టీ గీతను తాను ఎప్పుడూ దాటబోనని స్పష్టం చేశారు. 'నవంబర్ విప్లవం' ఉండదని ఆయన తేల్చి చెప్పారు. పార్టీకి ఎల్లప్పుడూ క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా ఉంటానని స్పష్టం చేశారు. కర్ణాటకలో సిద్ధరామయ్య, డీ.కె. శివకుమార్ చెరో రెండున్నరేళ్లు పదవీ కాలాన్ని పంచుకుంటారనే ప్రచారం మొదటి నుంచి ఉంది. సిద్ధరామయ్య పదవీ కాలం రెండున్నరేళ్లు ముగియనుండటంతో డీ.కె. శివకుమార్ ముఖ్యమంత్రి పదవిపై దృష్టి సారించారనే వాదనలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆయన మిగతా..2లో

### బిహార్ ఎన్నికల్లో ఓట్లు చోరీకి బీజేపీ యత్నం
## దేశాన్ని జంగిల్ రాజ్‌గా మార్చారు

ఓట్ చోరీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత యువకులపైన ఉందన్న రాహుల్ గాంధీ

యువతకు ఉపాధి కల్పించకుండా మోదీ కోటీశ్వరుల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు.



ఢిల్ల : బిహార్ ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత యువకులపైన ఉందని తెలిపారు. పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రతీ ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి గెలుస్తుందని విమర్శించారు. యువతకు ఉపాధి కల్పించకుండా మోదీ కోటీశ్వరుల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?పై తీవ్ర స్థాయిలో విరుచుకపడిన మిగతా..2లో

### నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం - ఆటో, కారు ఢీకొని 16 మందికి గాయాలు

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం మోచర్ల జాతీయ రహదారిపై ప్రమాదం

ఆటోను ఢీకొన్న కారు, 16 మందికి గాయాలు, ఆస్పత్రికి తరలింపు



నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం మోచెర్ల వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటో, కారు ఢీకొని 16మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఉలవపాడు, కావలి ఆస్పత్రులకు తరలించారు. మోచెర్ల వద్ద జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్ బంకులో మిగతా..2లో

### ద్రోణి ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు

నైరుతి బంగాళాఖాతం నుండి ఉత్తర కేరళ వరకు తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

ద్రోణి ప్రభావంతో రేపు ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది.



అమరావతి : ద్రోణి ప్రభావంతో రేపు (శుక్రవారం) ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మిగతా..2లో

### మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే..
### వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది




- డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
- ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత
- వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక

## ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన
- 20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం
- ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

### పత్తి రైతులను ఆదుకోండి'
## కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు లేఖ

18 శాతం వరకు తేమ ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనాలి

తడిసిన, రంగుమారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలి: మంత్రి అచ్చెన్నాయుడు




అమరావతి : పత్తి రైతుల సమస్యలపై కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుపాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులను ఆదుకోవడంలో కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 18 శాతం వరకు తేమ ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయాలన్నారు. తడిసిన, రంగుమారిన పత్తిని తగిన ధరకు కొనాలని కోరారు. గుంటూరులో ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. రైతులు సమీప మిల్లుల్లో అమ్ముకునేలా మ్యాపింగ్ చేయాలి విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రంలో 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేయగా 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేసినట్లు వెల్లడించారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో
# డేటా ఆధారిత పాలనపై సదస్సు

వినియోగించుకుందామని పిలుపునిచ్చారు. అంతా కలిసికట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను సాంకేతిక వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగినట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామని అన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్ధంగా వనరులను వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. నెలలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అన్నారు. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే..
# వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

అమరావతి : ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో' అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు. యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు. తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

## రాష్ట్రంలో నాయకత్వ
# మార్పులను ఖండించిన శివకుమార్

వర్గం నాయకులు కూడా ఆయన ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీ.కె. శివకుమార్ మాట్లాడుతూ, "నవంబర్ విప్లవం ఉండదు, డిసెంబర్ విప్లవం ఉండదు. జనవరి లేదా ఫిబ్రవరిలో కూడా ఏమీ ఉండదు. ఏ విప్లవం వచ్చినా 2028లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ విప్లవం అంటూ ఎవరో కారణం లేకుండా అలా మాట్లాడుతున్నారని అన్నారు. పార్టీ తమకు ఎన్నో బాధ్యతలు అప్పగించిందని తెలిపారు. బీహార్ ఎన్నికల బాధ్యతలను కూడా అధిష్ఠానం తమకు అప్పగించిందని అన్నారు. ఇదితప్ప మరో ఇతర విప్లవం లేదని అన్నారు. తన ఢిల్లీ పర్యటనలో తాను ఎవరితోనూ మంత్రివర్గ విస్తరణ గురించి మాట్లాడలేదని అన్నారు. "నాయకత్వ మార్పు గురించి నేను ఏమైనా చెప్పానా? పార్టీ సూచించిన దారిలోనే నడుస్తాం. సిద్ధరామయ్య ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఢిల్లీ నాయకులు ఏం చెబితే అదే చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.

# ద్రోణి ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు

కోనసీమ, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతం నుండి ఉత్తర కేరళ వరకు తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోస్తా తీరానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఓ ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దాని కారణంగా ఏపీలోని పలు జిల్లాల్లో ఈ రోజు(గురువారం) వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ రోజు కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటించింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సర్వేలపై
# కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. ఉచిత బస్సు పథకం గురించి మాట్లాడుతున్నారని, అన్ని సమస్యలకు అదే పరిష్కారమన్నట్లు వ్యవహరించడం వారి మూర?త్వమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో ఎక్కువ వాటా కేంద్రానిదేనని, ఆ పథకాన్ని ఆపేస్తామని సీఎం ఎలా అంటారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెనుకబాటుకు గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో ఉండే కనీస అభివృద్ధి కూడా ఇక్కడ కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి కూడా నిధులు లేవని విమర్శించారు. గత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైందని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత, బీఆర్ఎస్‌పై నమ్మకం లేకపోవడంతో జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకోలేకపోతున్నారని, ఈ గందరగోళం సర్వేల్లోనూ ప్రతిబింబిస్తోందని ఆయన విశ్లేషించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ప్రచారంపై
# సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

ఓటర్లను తమ వైపు ఆకర్శించే పని పెట్టుకున్నారు. మరోవైపు మంత్రులు, నేతలకు బాధ్యతలు అప్పగించి ప్రచార పర్వాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా జూబ్లీహిల్స్ బైపోల్ ఉప ఎన్నిక, ప్రచార సరళిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇవాళ జూబ్లీహిల్స్ లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు అందుబాటులో ఉన్న మంత్రులతో రివ్యూ నిర్వహించారు. ఈ సమీక్షలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రచారానికి గడువు మరో మూడు రోజులు మాత్రమే ఉండటంతో ప్రచార పర్వం ఎలా ముందుకు తీసుకువెళ్లాలి అనే విషయంలో సీఎం మంత్రులకు కీలక దిశానిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే విషయంలో సూచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## బోరబండలో బండి సంజయ్ సభకు అనుమతి..
# భారీగా కేంద్ర బలగాలు మోహరింపు

భారీ కేంద్ర బలగాలు మోహరించాయి. కాగా, అంతకుముందు బోరబండలో బండి సంజయ్ నిర్వహించబోయే సమావేశానికి పోలీసులు అనుమతి రద్దు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణులు మండిపడ్డారు. తొలుత అనుమతిచ్చి రద్దు చేయడం ఏంటని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సాయంత్రం బోరబండలో సమావేశం నిర్వహించి తీరుతామని.. పార్టీ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

# సెంటిమెంట్ అన్నిసార్లూ పనిచేయదు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సెంటిమెంట్ రాజకీయాలు అన్ని సమయాల్లో పనిచేయవని, ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేస్తారని ఆయన స్పష్టం చేశారు. 30 నుంచి 50 వేల ఓట్ల భారీ మెజార్టీతో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. "దివంగత నేత పీజేఆర్ చనిపోయినప్పుడు, ఆయన భార్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి మూడు గంటలు పట్టింది. అప్పుడు వారి సెంటిమెంట్ ఏమైంది? నిజంగా సెంటిమెంట్ పనిచేస్తే కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనే బీఆర్ఎస్ గెలిచి ఉండేది" అని అన్నారు. ప్రజలు సెంటిమెంట్‌ను నమ్మే స్థితిలో లేరని, ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వ పాలనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారని, కాంగ్రెస్ పార్టీకే తమ ఓటు అని స్పష్టంగా చెబుతున్నారని వివరించారు.

# పత్తి రైతులను ఆదుకోండి' కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు లేఖ

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం అప్, ఆధార్ ఆధారిత -పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ను రాష్ట్ర తో అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ నుంచి కు రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని సూచించారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా. జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వాతావరణ ప్రభావం వల్ల తేమ శాతం 12 నుండి 18 శాతం వరకు ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయాలని లేఖ లో ప్రస్తావించారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన



ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఈ చర్యలు రైతులలో ఉన్న అసంతృప్తిని తగ్గించి, పత్తి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని వెల్లడించారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

### ఉమ్మడి గుంటూరు జిల్లాలో 'మొంథా' నష్టం - నీటమునిగిన వేలాది ఎకరాలు రైతన్నను ముంచిన మొంథా - వేల ఎకరాల్లో పంట నష్టం

పంట చేతికొస్తుందనే సమయంలో దూసుకొచ్చిన మొంథా తుపాను రైతులను కోలుకోలేని దెబ్బతీసిన విషయం విదితమే. ఈ తుపాను రైతులకు తీవ్ర నష్టాలను మిగిల్చింది. రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల్లో పంటలను ముంచెత్తింది. పైరును నేలకూల్చింది. మొంథా తుపాను ప్రభావంతో వరి చేలు నేలకొరగడంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పొలాల్లో నీళ్లు ఉండటం వరి దుబ్బులు కుళ్లిపోయి, దిగుబడులు పడిపోయే ప్రమాదం ఉండటంతో ఆందోళన చెందుతున్నారు.

# బిహార్ ఎన్నికల్లో ఓట్లు చోరీకి బీజేపీ యత్నం- దేశాన్ని జంగిల్ రాజ్‌గా మార్చారు

మొదటి పేజి తరువాయి



ఆయన, రాష్ట్ర యువతను కార్మికులుగా మారుస్తున్నారని మండిపడ్డారు. "బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి హరియాణా ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసిందని ప్రపంచానికి చూపించాం. అచ్చం అలాగే బిహార్?లో కూడా ఓట్లు చోరీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని నాకు అనిపిస్తుంది. గత బిహార్? ఎన్నికల్లో కూడా ఓట్లను దొంగిలించారు. ఓట్? చోరీలో నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘం పాత్ర ఉంది. దీనిని అడ్డుకుని రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత బిహార్ యువతపైన ఉంది. మీరందరూ పోలింగ్? బూత్?లో చాలా జాగ్రత్తగా ఉండాలి."

### రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

"బిహార్? అభివృద్ధి పథంలో దూసుకుపోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ఆస్పత్రులు బిహార్?లో స్థాపించాలి. బిహార్? గ్లోబల్? టూరిజం, ఇండస్ట్రియల్? హబ్?గా మారాలి. కానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్? కుమార్? ఈ పనులను కానివ్వరు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో నీతీశ్? కుమార్? రిమోట్?గా మారడం వల్లే ఏ పని చేయలేకపోతున్నారు. బిహార్ ప్రభుత్వం నీతీశ్? కుమార్? చేతుల్లో లేదు. బిహార్?, దిల్లీ అధికారులతో పాటు ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేతుల్లోనే ప్రభుత్వం ఉంది." అని రాహుల్ గాంధీ అన్నారు.

### 'దేశాన్ని జంగిల్ రాజ్యంగా మార్చారు'

అనంతరం ఆరారియాలో నిర్వహించిన మరో ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ, దేశాన్ని జంగిల్ రాజ్యంగా మార్చారని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై మండిపడ్డారు. నీతీశ్? కుమార్? బిహార్?లోని జంగిల్ రాజ్? గురించి మాట్లాడుతున్నారని, కానీ ప్రధాని మోదీ, షా దిల్లీతో పాటు దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితిని తెచ్చారని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఐటీ దాడులతో పాటు నిరుద్యోగం, విద్వేషాలు రెచ్చగొట్టి దేశంలో జంగిల్ రాజ్?ను సృష్టించారని విమర్శించారు. బిహార్?తో పాటు దేశ ప్రజల మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు.

### 'పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తే ఎన్డీఏ ప్రభుత్వం దిగిపోతుంది'

మరోవైపు బిహార్?లో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తే ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం దిగిపోయి కొత్త సర్కార్ వస్తుందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోరీ ఆరోపణలను ఆమె సమర్థించారు. ఈస్ట్ చంపారణ్?లోని గోవింద్ రాజ్? ప్రాంతంలో ఏర్పాటు చేసిన ర్యాలీ పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బిహార్?లో దాదాపు 65 లక్షల ఓట్లను తొలగించారని, హరియాణా అసెంబ్లీ ఎన్నికల సమయంలో 25 లక్షల ఫేక్ ఓట్లు యాడ్ చేశారని ఆరోపించారు.

# నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం - ఆటో, కారు ఢీకొని 16 మందికి గాయాలు

మొదటి పేజి తరువాయి

ఆయిల్ నింపుకుని జాతీయ రహదారిపైకి వచ్చిన ఆటో రోడ్డును దాటుతున్న సమయంలో కారు ఢీకొట్టింది. గాయపడిన వారందరూ కరెడు పంచాయితీ అలగాయిపాలెం గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. లోకేశ్ పర్యటనకు వెళ్లి వస్తుండగా : రోడ్డు ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ పెను ప్రమాదం తప్పింది. ఎవరి ప్రాణాలకూ ముప్పులేదని తెలిసింది. వీరంతా మంత్రి లోకేశ్ పర్యటనకు వచ్చిన టీడీపీ కార్యకర్తలు. జాతీయ రహదారి నుంచి తిరుగు ప్రయాణంలో అప్పి ఆటోలో వెళ్తున్న 12 మంది మహిళలు ఒక డ్రైవర్?కు గాయాలు అయ్యాయి. అందులో నలుగురు మహిళలకు తీవ్ర గాయాలుకాగా వీరిని ఉలవపాడు, కావలి ఆసుపత్రులకు చికిత్స కోసం 108 అంబులెన్స్?లో తరలించారు. అలాగే అప్పి ఆటోను ఢీకొన్న కారులో ముగ్గురికి గాయాలు అయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ప్రమాదంలో కారు, అప్పి ఆటో నుజ్జు నుజ్జు అయ్యాయి. ప్రమాదంపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి : రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన పర్యటనకు వచ్చి వెళ్తుండగా గాయపడటం బాధాకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఉలవపాడు, కావలి ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను పరామర్శించేందుకు టీడీపీ నేతలను పంపించారు. కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రెండు కార్లు ఢీ - ఇద్దరు మహిళలు మృతి : మరోవైపు పల్నాడు జిల్లా పసుమర్రు వద్ద వాడరేవు-పిడుగురాళ్ల రహదారిపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బాపట్ల జిల్లా వింజనంపాడు గ్రామంలో బంధువు చనిపోతే పరామర్శించేందుకు వెళ్లిన సాదినేని సుధీర్ బాబు, చెరుకూరి విజయలక్ష్మి, కనపర్తి వరలక్ష్మి, నూతలపాటి సుబ్బారావు, వజ్జా సాహిత్యలు కారులో తిరిగి వస్తుండగా చీరాల వైపు నుంచి వస్తున్న మరో కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు కార్లు నుజ్జునుజ్జు అయ్యాయి. ప్రమాదంలో వింజనంపాడు నుంచి వచ్చే కారులోని ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలోపే ఇద్దరు మహిళలు మృతి చెందారు. మిగిలిన ముగ్గురుని చిలకలూరిపేటలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంఘటన స్థలాన్ని చిలకలూరిపేట గ్రామీణ ఎస్సై అనిల్ కుమార్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. లారీని ఢీకొట్టిన బైక్ - ఇద్దరు యువకులు మృతి : బాపట్ల



పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గడియార స్తంభం కూడలిలో వేగంగా వస్తున్న బైక్ లారీని ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. గుంటూరు జిల్లా కొరిటపాడుకు చెందిన షేక్ రిజ్వాన్ (21) చింతల నాని (21) సూర్యలంక బీచ్‌కి వెళ్లారు. అక్కడ బీచ్ మూసివేయడంతో తిరిగి గుంటూరుకి బయలుదేరారు. ఈ క్రమంలో చీరాల నుంచి గుంటూరు వైపు వెళ్తున్న లారీ వెనుక భాగాన్ని బైక్ బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు ఒక్కసారిగా ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జంగిల్ రాజ్ వల్ల బిహార్‌లో జరిగిన అభివృద్ధి శూన్యం' ఆర్‌జేడీపై ప్రధాని మోదీ ఫైర్

మొదటి పేజి తరువాయి

1990 నుంచి 2005 వరకు సాగిన జంగిల్ రాజ్ వల్ల యావత్ బిహార్ రాష్ట్రం నాశనమైందన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నామనే పేరుతో ఖజానాను ఆర్‌జేడీ లూటీ చేసిందని ఆరోపించారు.

### 'జంగిల్ రాజ్' పార్టీలు వేరు, మోదీ వేరు

'15 ఏళ్ల జంగిల్ రాజ్‌లో కోసీ నదిపై ఎన్ని వంతెనలు కట్టారు ? సున్నా. కనీసం ఒక్కటి కూడా నిర్మించలేదు. అసలు రాష్ట్ర ప్రజలను పట్టించుకోలేదు. అప్పట్లో బిహార్‌ను పాలించిన జంగిల్ రాజ్ పార్టీలు తామే అంతిమ పాలకులం అని భావించేవి. కానీ నా దృష్టిలో ప్రజలే సుప్రీం. ఆనాడు రాష్ట్రాన్ని పాలించిన వాళ్లు తమను తాము 'మాయీ-బాప్' అని చెప్పుకునేవారు. తమను తాము చక్రవర్తులు అనుకునేవారు. కానీ మోదీ విభిన్నం. నాకు ప్రజలే మాయీ-బాప్. మీరే నా శక్తి. మీరే నా మార్గదర్శకులు. ప్రజల చేతిలోనే నా రిమోట్ కంట్రోల్ ఉంది. పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేస్తున్న ప్రజలకు నా అభినందనలు. అందరూ తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలి. మళ్లీ తప్పకుండా ఎన్‌డీఏ కూటమే గెలుస్తుంది. రాష్ట్ర ప్రజలంతా ఇదే అనుకుంటున్నారు. రాష్ట్ర ప్రజల స్వప్నాలను,



లక్ష్యాలను సాకారం చేయడమే మోదీ పని. ఇది మోదీ గ్యారంటీ' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### చొరబాటుదారులపై ఆర్‌జేడీ, కాంగ్రెస్ మెతక వైఖరి

'చొరబాటుదారులపై ఆర్‌జేడీ, కాంగ్రెస్ పార్టీలు మెతక వైఖరిని అవలంభిస్తాయి. కానీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శ్రీరాముడు, ఛఠీ మయ్యాలను ఆ పార్టీలు ఇష్టపడవు. అయోధ్యతో పాటు నిశాద్ రాజ్, మాతా శబరి, మహర్షి వాల్మీకీల పుణ్య క్షేత్రాలను దర్శించేందుకు విపక్ష నేతలు రెడీగా లేరు. వాళ్లకు దళితులు, బీసీలు అంటే ద్వేషం. ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లకు అధికారం వస్తే, వాళ్లు చొరబాటుదారులకు వెనుక తలుపు నుంచి ఎంట్రీ కల్పిస్తారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇదంతా చేస్తారు. కానీ దీని ప్రతికూల ప్రభావం దేశ ప్రజలపై పడుతుంది. భారత పౌరులకు చెందాల్సిన ప్రతీ దానిలో చొరబాటుదారులు వాటాను అడుగుతారు. ఛఠీ మయ్యాపై ప్రజలకు ఉండే భక్తిని ఒక నాటకంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈ ఎన్నికల ఫలితాల ద్వారా బిహార్‌లోని విపక్ష కూటమిలో ఉన్న పార్టీలు ఒకరి తలలను మరొకరు పగలగొట్టుకుంటాయి. ఆర్‌జేడీ, కాంగ్రెస్ మధ్య ఘర్షణ పతాక స్థాయికి చేరింది. ఇప్పుడు వాళ్ల డిప్యూటీ సీఎం అభ్యర్థి కూడా జంగిల్ రాజ్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు' అని ప్రధాని మోదీ చెప్పారు.

# దశాబ్దాల నిర్లక్ష్యం.. కన్నీటి మడుగుగా మారింది!

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 మంది మరణించారు. అయితే ఈ ప్రమాదం వెనక ఎన్నో కారణాలు ఉన్నాయి. కారణాలపై పోలీసు, రవాణా శాఖల అధికారుల దర్యాప్తు మొదలైంది. అసలు ఒక రాష్ట్ర రాజధానికి వెళ్లే 100 కి.మీ. మార్గం, ఒక డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ మీదుగా వెళ్లే రోడ్డు ఇలాగేనా ఉండేది? రోడ్డు కోసం దశాబ్దాల కాలంగా ఎన్నో ఆశలతో ఎదురుచూస్తే.. చివరికి ఆ ప్రాంత ప్రజల ప్రాణాలనే పొట్టన పెట్టుకున్నారు. ఏమి చేసి రాజకీయ నాయకులు ఈ పాపాన్ని కడిగేసుకుంటారు? ఇది ప్రాయశ్చిత్తం లేని తప్పు. ఇందుకు కారణమైన వారిని ఎప్పటికీ క్షమించలేని తప్పు చేశారు. ఈ ప్రమాదంలో అస్తిత్వం కోల్పోయి నిర్వీర్యం అయిపోయిన అనాథల పరిస్థితి ఏమిటి? ఏమి చేసి బలి తీసుకున్న ప్రాణాలకు శాంతి చేస్తారు? మొదటి నుండి నాపరాయి.. సిమెంట్.. కందిపప్పు.. ప్రధాన వ్యాపారంగా నిత్యం కొన్ని వేల సంఖ్యలో లారీలు తిరుగుతున్నా.. ప్రజలు గెలిపించుకున్న రాజకీయ నాయకులు మాత్రం దశాబ్దాలుగా రోడ్లు వేయడానికి ఎందుకు నిర్లక్ష్యం? రెవెన్యూ రూపంలో తాండూరు ప్రాంతం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా.. ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు నిషేధమా? మా నాయకులుగా మిమ్మల్ని నమ్మడమే.. మా పాలిట శాపమా? రోడ్డు విస్తరించడానికి వీలుగా.. అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడానికి వెళ్తే.. ఒకరు పర్యావరణ పరిరక్షణ కింద కోర్టులో పిటిషన్ వేస్తారు. మనుషుల



ప్రాణాల కంటే మీకు చెట్ల ప్రాణాలు ఎక్కువైపోయాయా? మనుషుల ప్రాణాలే పోతుంటే పర్యావరణ పరిరక్షణ ఇంకెవరి కోసం? ఒక జాతీయ రహదారి అంటే ఎలా ఉండాలి? కానీ ఎన్.హెచ్ 163 ఎలా ఉంది? స్థాయికి మించిన కంకర లోడ్ బరువును అధికారులు పరిశీలించకుండా.. అసలు ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకుండా రోడ్డు పైకి వదిలేయడం. సమాజంలోని మనుషుల ప్రాణాలకు మౌలిక భద్రత లేదా? అసలు మనుషుల ప్రాణాలకే విలువ లేదా? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రహదారి నాణ్యతకు దృష్టి పెట్టాలి.

# శివ నామస్మరణతో మార్మోగిన మహేశ్వరం

## దీపాల అంతులతో వెలుగుతున్న శ్రీ శివ గంగ రాజా రాజరాజేశ్వరి స్వామి దేవాలయం



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన భక్తులు దేవాలయంలో దీపాల కాంతులతో భక్తుల్లో భక్తి భావం నింపాయి. కార్తీక పౌర్ణమి దినోత్సవం సందర్భంగా ఉదయం అర్చకులు.తెల్లవారుజామున కార్తిక దీపాలను వెలిగించి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. మహేశ్వరం శ్రీ శివంగ రాజరాజేశ్వరి దేవాలయా వివిధ ప్రాంతాల నుండి భక్తుల అధిక సంఖ్యలోవచ్చిస్వామివారికి రుద్రాభిషేకం, పాలాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా .మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు . చెల్లించుకున్నారని ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ , తెలిపారు , భక్తులకు ఏలాంటి అసౌకర్యంకలిగించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు,

# బ్రెయిన్ స్ట్రోక్ తో ఆస్పత్రి పాలైన క్షేత్ర సహాయకుడు జంగయ్య

## 3 నెలల నుండి జీతాలు రాక కుటుంబ పోషణ భారంగా మారిన బతుకులు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు పనిచేయు క్షేత్ర సహాయకుడు చర్ల పటేల్ గూడ గ్రామానికి చెందిన జంగయ్య మూడు నెలల నుండి జీతాలు రాక కుటుంబ పోషణ భారంగా మారి చిట్టీలు కట్టలేక ఈఎంఐ లు కట్టలేక బీపీ షుగర్ ఎక్కువ అయినందున, పని ఒత్తిడి వల్ల బ్రెయిన్ స్ట్రోక్ తో ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుచున్నాడు ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి మాకు జీతాలు మంజూరు చేసి మాపై పని భారం తగ్గించగలరని రాత్రి పగలు మాకు మెసేజ్లు చేసి ఈ కేవైసీ అని కొత్త పనులు గుర్తించాలని ఎన్.ఎం.ఎం.ఎస్ కొట్టాలని ఇవే కాకుండా మరి ఇతర పనులు చెబుతూ మాపై అధికారులు నిత్యం మమ్ముల వేధిస్తున్నారు. ఇకపై ఇట్టి వేధింపులు ఆపాలని ఇబ్రహీంపట్నం మండలం ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పాపన్నపేట సొసైటీ చైర్మన్ గుణిశెట్టి మల్లేశం



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట సొసైటీ పరిధిలోని రామతీర్థం గ్రామంలో డిసిసిబి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సొసైటీ చైర్మన్ గుణిశెట్టి మల్లేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎఈఓ నాగరాజు, సొసైటీ మాజీ డైరెక్టర్ ఎండి షాహేద్ పాషా, సొసైటీ సిఈఓ నవీన్, నర్సింలు, ఈశ్వరప్ప, బాబాగౌడ్, సాయిరెడ్డి, భాగేష్, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ మండల స్థాయి పోటీలు





**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు టీ సాట్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపన్యాస వ్యాసరచన క్విజ్ పోటీలు మండల విద్యాధికారి నిజాముద్దీన్ అధ్యక్షతన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్ కిశోర్ కుమార్ సమక్షంలో నిర్వహించనైనది ఈ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణ,గుడెబల్లూర్,ముడుమాల, కున్సి పాఠశాలల 6 నుండి 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులంతా చక్కగా పాల్గొని పోటీలలో చక్కని ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలోకృష్ణ మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు ఉపన్యాస పోటీలో మొదటి స్థానంలో గుడెబల్లూర్ పాఠశాల విద్యార్థి సింధు, రెండవ స్థానంలో ముడుమాల విద్యార్థి.నర్సిములు.వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో కృష్ణ విద్యార్థి గాయత్రి, రెండవ స్థానంలో ముడుమాల విద్యార్థి వై అమృత. క్విజ్ పోటీలో మొదటి స్థానంలో కృష్ణ విద్యార్థులు, రెండవ స్థానంలో గుడెబల్లూర్ విద్యార్థులు గెలుపొందారు. వీరికి ప్రశంసా పత్రంతో పాటు బహుమతుల ప్రదానం చేశారు. మండల స్థాయిలోగెలుపొందిన వారు 10వ తేదిన నారాయణ జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో జిల్లా నరసిమయ్య శెట్టి జి నాగరాజు తిరుమల రావు దండు శేఖర్ పి రాఘవేంద్ర అనిల్ కుమార్ ఖాసీం అలీ సత్యనారాయణ రెడ్డి తిమ్మప్ప అమీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్లే బస్సు ప్రమాదంలో చనిపోయిన ముగ్గురు కూతుర్లు

## ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున మొత్తం 21 లక్షల రూపాయలు అందజేసిన ప్రభుత్వం
## ముగ్గురు అక్క చెల్లెలు కలిసి పంపించిన జీతమా
## తీవ్రంగా గుండెలు కరిగేలా రోదించాడు తండ్రి ఎల్లయ్య గౌడ్





**అక్షర విజేత చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడలోని బస్సు ప్రమాదంలో ముగ్గురు ఆడబిడ్డలను కోల్పోయిన కుటుంబం ఆవేదన వర్ణనాతీతం. ఒకేసారి ముగ్గురు చనిపోవడంతో ఆ కుటుంబ సభ్యులు ఇప్పటికీ కోలుకోలేక పోతున్నారు.కను మూసినా తెరిచినా వారి జ్ఞాపకాలతో కన్నీరు మున్నీరవుతున్నారు. ఏడ్చి ఏడ్చి కళ్లలో నీళ్లు ఇంకిపోయినా.. గుండెల్లో నుంచి వచ్చే వేదనతో ఆ ఇల్లు ఇప్పటికీ కన్నీటి సంద్రంలోనే మునిగిపోయింది. గురువారం పరిహారం అందుకుంటూ ఆ తండ్రి రోధించిన తీరు అక్కడున్న గ్రామస్తులను, అధికారులను భావోద్వేగానికి గురిచేసింది. చనిపోయిన ముగ్గురు అమ్మాయిల్లో.. ఒకమ్మాయి ఉద్యోగం చేస్తూ నెలనెలా ఇంటికి జీతం పంపిస్తూ ఉండేది. మిగతా ఇద్దరు చదువుతున్నారు. ప్రతినెలా తన కూతురు జీతం పంపే సమయానికే.. ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందడంతో ఆ తండ్రి ఎల్లయ్య గౌడ్ ఆవేదనను మాటల్లో చెప్పలేం. అధికారులు ఇచ్చిన చెక్కును తీసుకుంటూ.. నా ముగ్గురు కూతుళ్లు పంపిన జీతమా ఇది.. అంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. బస్సు ప్రమాదంలో చనిపోయిన ముగ్గరికి.. ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున మొత్తం 21 లక్షల రూపాయలను బాధిత కుటుంబానికి ప్రభుత్వం అందించింది. గురువారం ఉదయం ఎల్లయ్య గౌడ్ ఇంటికి వెళ్లిన అధికారులు.. పరిహారాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా నా కూతురు ఉద్యోగం చేస్తూ నెలకు రూ.60 వేలు సంపాదించేది. ఇప్పుడు ముగ్గురు కలిసి నాకు పంపించిన జీతమా ఇది అంటూ తీవ్రంగా గుండెలు కరిగేలా రోదించాడు తండ్రి. ఎల్లయ్య గౌడ్ హృదయ విదారక పరిస్థితి చూసి అధికారులు, గ్రామస్తులు కలత చెందారు. ఈ దయనీయ పరిస్థితి ఏ ఒక్కరికీ రాకూడదని నిట్టూర్చారు. తాండూరు నియోజకవర్గం యాలాల మండలం పెర్కంపల్లికి చెందిన ఎల్లయ్య గౌడ్ చాలా ఏండ్ల కింద తాండూరు టౌన్‌కు వలస వచ్చారు. ఆయనకు నలుగురు కూతుళ్లు. ఒక కొడుకు ఉన్నారు. ఎల్లయ్య గౌడ్ ట్రావెల్ ఏజెన్సీ నడిపిస్తున్నాడు. ఇటీవల పెద్ద కూతురు అనూష పెండ్లిని ఘనంగా చేశాడు. రెండో కూతురు తనూష ఎంబీఏ చదువుతూ ఉద్యోగం చేస్తున్నది. మూడో కూతురు సాయిప్రియ హైదరాబాద్‌లోని కోఠి విమెన్స్కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్, నాలుగో కూతురు నందిని అదే కాలేజీలో డిగ్రీ ఫస్టియర్, కొడుకు తాండూరు టౌన్‌లోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. అక్టోబర్ 15న జరిగిన అక్క అనూష పెండ్లికి తనూష, సాయిప్రియ, నందిని వచ్చారు. సోమవారం పరీక్షలు ఉండడంతో ముగ్గురూ తాండూరు బస్టాండ్ నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సెక్కారు. అంతలోనే మృత్యువు కబళించి ఆ ముగ్గురినీ తీసుకెళ్లింది. చేవెళ్ల దగ్గర జరిగిన బస్సు ప్రమాదంలో చనిపోయిన 19 మందిలో ఒకే కుటుంబానికి చెందిన ఈ ముగ్గురు యవతులు చనిపోవడం రాష్ట్ర వ్యాప్తంగా ఆవేదనకు గురిచేసిన విషయం తెలిసిందే.చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ దగ్గర రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్ బస్సును ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో టిప్పర్ డ్రైవర్ తో పాటు బస్సు డ్రైవర్, డ్రైవర్ వెనక కూర్చున్న వాళ్లలో చాలా మంది చనిపోయారు. మొత్తం 19 మంది చనిపోయినట్లుగా పోలీసులు నిర్ధారించారు. నిర్మాణ పనుల కోసం పటాన్ చెరు నుంచి వికారాబాద్ కు కంకర లోడ్ తో టిప్పర్ వెళ్తున్న క్రమంలో రాంగ్ రూట్ లో వెళ్లి బస్సును ఢీ కొట్టింది టిప్పర్. తాండూర్ నుంచి హైదరాబాద్ బయలుదేరిన ఈ బస్సులో ప్రమాద సమయంలో 72 మంది ప్రయాణికులు ఉన్నారు.

# అంబేద్కర్ నేషనల్ సేవఅవార్డు గ్రహీత శనిగరపు రాజేందర్





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ కు హైదరాబాదులో ఆర్టీసీ క్రాస్ సిటీ కల్చర్ ఆడిటోరియం లోస్ఫూర్తి సేవసొసైటీఇండియావ్యవస్థాపకులుచైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి వారికి అవార్డులు ప్రధాన చేయడం జరిగింది. ఇందులో భాగంగా అంబేద్కర్ యువజన సంఘంమండల అధ్యక్షులుగా శనిగరపు రాజేందర్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డును అందించడం జరిగింది. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథులుడాక్టర్ గూడూరు చెన్నారెడ్డి,డాక్టర్ టీవీ రామకృష్ణ,ఎంఈఓ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రొడ్యూసర్ మల్ల రమేష్,శంషాబాద్ ఎంఈఓ డాక్టర్ ఇస్లావత్ కాసనాయక్ చేతుల మీద స్ఫూర్తి సేవ సమితి ఆధ్వర్యంలో అందించడం జరిగింది. తమను గుర్తించి అవార్డు అందించిన స్ఫూర్తి సేవా సమితి వారికిఅవార్డు అందుకున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# కొండపోచమ్మ సాగర్ కాలువను పరిశీలించిన ఏసిపి





**అక్షర విజేత గజ్వేల్ :** కొండపొచ్చమ్మ సాగర్ గేట్లు మూసుకోక పోవడం వల్ల కాలువలో నీరు ఉప్పొంగుతున్నది. కొండ పోచమ్మ సాగర్ రిజర్వాయర్ నుంచి కొత్తపేట లింగారెడ్డిపల్లి జగదేవపూర్ కు వచ్చే ప్రధాన కాలువలో నీరు భారీగా ప్రవహిస్తుండటంతో వరద కాలువకు గండి పడింది. గండి పడటంతో కాలువలోని నీరు పొలాల్లోకి భారీ ఎత్తున చేరుకున్నాయి. పత్తి పంట వరి సాగు పంటలోకి వరద చేరడంతో పంట నష్టపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గురువారం కాల్వ వద్దకు గజ్వేల్ ఏసిపి నర్సింలు చేరుకొని అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సిఐ మహేందర్ రెడ్డి, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి, చంద్రమోహన్,మండల వ్యవసాయ అధికారి వసంతరావు, లింగారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రం, ఏఓ ఖలీల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండపొచమ్మ కాలువ ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**అక్షర విజేత గజ్వేల్ :** కొండపొచ్చమ్మ సాగర్ గేట్లు మూసుకోక పోవడం వల్ల కాలువలో నీరు ఉప్పొంగుతున్నది. కొండ పోచమ్మ సాగర్ రిజర్వాయర్ నుంచి కొత్తపేట లింగారెడ్డిపల్లి జగదేవపూర్ కు వచ్చే ప్రధాన కాలువలో నీరు భారీగా ప్రవహిస్తుండటంతో.. వరద కాలువకు గండి పడింది. గండి పడటంతో కాలువలోని నీరు పొలాల్లోకి భారీ ఎత్తున చేరుకున్నాయి. పత్తి పంట, వరి సాగు పంటలోకి వరద చేరడంతో పంట నష్టపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్కడికి చేరుకొని కాలువను పరిశీలించారు అనంతరం రైతులతో కలిసి నష్టపోయిన పంట ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ జలాశయం నుంచి కాల్వ ద్వారా జగదేవపూర్ లింగారెడ్డిపల్లి కొత్తపేట గ్రామాల నుంచి వస్తున్న కాలువ నీటితో నిండి గండి పడింది దీంతో వరద నీరు పంట పొలాల్లోకి వెళ్లి పంట మొత్తం నష్టపోయిందని తెలిపారు. పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లింగారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రం, మాజీ వార్డు సభ్యులు మచ్చ గణేష్, అలీమ్, గ్రామ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గణేష్ గౌడ్, నాయకులు వంశీ, షరీఫ్,శ్రావణ్, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఏ ఓ ఖలీల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించండి



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం పరందోలి ముఖదంగూడ గ్రామపంచాయతీలోని గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలి జిల్లా విద్యుత్ శాఖకు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ విజ్ఞప్తి తమ గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ముఖదంగూడా పరండోలి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమ పంట పొలాలలో త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం లేక కేవలం వర్షాధారం పైనే వ్యవసాయం చేస్తూ బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమ గ్రామాలలో విద్యుత్ స్తంభాలపై తీగలు వేలాడుతున్న విషయం అధికారులకు చెప్పిన స్పందించడం లేదని తద్వారా గ్రామంలో విద్యుత్ తీగలు గాలి దుమారంతో ఒకదానికొకటి తగిలి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక మండల జిల్లా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమ గ్రామాల విద్యుత్ తీగలను సరిచేయాలని మరియు గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు ఈ సమస్యను ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా పోరాడుతామని జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కమిటీ సభ్యులు శశాంక్ సాయి కుమార్ అన్నారు

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూస్, జూట్ బ్యాగులు

## బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి పంపిణీ.







**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "సామాజిక సేవే మన లక్ష్యం" కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెలలో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన టోర్నమెంటు కబడ్డీ, కొక్కో, వాలీబాల్ క్రీడలకు గాను విజేతలకు రన్నర్ కప్ అందుకున్న వాళ్లకు షూస్ ఇస్తానని ఫౌండర్ బూడిద రామ్ రెడ్డి బహుమతి ప్రధానోత్సవం నాడు మాట ఇచ్చిన ప్రకారం గురువారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గర్ల్స్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు ఉచితంగా షూస్, జూట్ బ్యాగులు బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి పంపిణీ చేశారు. 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పై చదువుల నిమిత్తం, ఇంకా వాళ్ళని ఉత్సాహపరిచినందుకు నజరానాగా గతంలో నగదు అందించడం జరిగిందని, అదేవిధంగా విద్యార్థులకు డ్రస్సులు, షులు, బ్యాగులు పంపిణీ కార్యక్రమాలు, పేద విద్యార్థులను చదివించడం, సమాజంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అంతం చేయాలని కార్యక్రమాన్ని నిర్వహించడం వంటివి తమ ఫౌండేషన్ నిర్వహిస్తుందని, భవిష్యత్తులో పిల్లల చదువు కోసం యువత ఉపాధి కోసం తమ ఫౌండేషన్ అన్ని విధాల సహకరిస్తుందని బూడిద రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బూడిదబూడిద రెడ్డి, మడుపు గోపాల్, చిలకల యాదగిరి, ఉపాధ్యాయులు పొగాకు సురేష్, పరమేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు కోట్లతో రోడ్ల పనులు.. నర్మదా మల్లికార్జున్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** రెండు కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లను బాగు చేస్తామని కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ తెలిపారు. ఇప్పటికే వర్క్ ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపిన ఆమె వర్షాల కారణంగా రోడ్లు బాగు చేయడానికి వీలు కాలేదని వివరణ ఇచ్చారు. రోడ్ల బాగు విషయంలో స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ స్పందించినట్లు ఆమె తెలిపారు. అందులో భాగంగానే త్వరలో కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న రోడ్లన్నీ కూడా బాగు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు మల్లికార్జున్, బి ఎన్ శ్రీనివాస్, బాణాల తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో శంభీపూర్ కృష్ణ



**అక్షర విజేత, దుండిగల్ :-** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండ డివిజన్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దివంగత మాగంటి గోపినాథ్ భార్య మరియు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీతకి గెలుపు సాధించేందుకు కృషి చేయాలని పార్టీ కార్యకర్తలను, ప్రజలను ఆయన పిలుపునిచ్చారు.ఇంటింటికి వెళ్లి ప్రజలతో కలసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో మాగంటి సునీతని గెలిపించాలని శంభీపూర్ క్రిష్ణ విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కొత్వాల్ చెరువు అలుగు ప్రభావానికి మోడల్ స్కూల్ లోకి చేరిన వర్షపు నీరు








**సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్లే**

**విద్యాలయాల్లోకి వర్షపు నీరు శ్రీరాములు యాదవ్**

**మహేశ్వరం మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అగ్నిమాపక కేంద్రం**

**చెరువులు, కుంటలు, కాలువలు మాయం అవుతున్న పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులు**

**శ్రీరాములు అందెల**

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నిన్న కురిసినటువంటి భారీ వర్షాలకు రామచంద్ర గూడెం లోని చెరువుకు గండిపడడంతో గ్రామంలోకి నీరు భారీగా పోటెత్తడం ఇళ్లలోకి నీరు చేరి భయాందోళనకు గురయ్యారు అలాగే కస్తూర్బా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ మరియు అగ్నిమాపక కేంద్రం లోకి వరద ముంచెత్తింది..విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, అట్టి స్థలాలకు చేరుకొని స్థానిక బిజెపి నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కేవలం సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్లే ఈ దుస్థితి నెలకొందన్నారు.మహేశ్వరంలో అనేక చెరువులు, కుంటలు, కాలువలు మాయమవుతున్న తాను పట్టించుకోవడంలేదని తన హయాంలోనే మోడల్ స్కూల్ గాని, కస్తూర్బా పాఠశాల గాని, అగ్నిపాపక కేంద్రం గాని నిర్మించారని.కనీసం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించకుండా ఇట్టి స్థలాలలో ఈ నిర్మాణాలు పూర్తి చేశారని గుర్తు చేశారు. ప్రైవేట్ కంపెనీలకు ఎత్తు స్థలాలు కేటాయించి నిరుపేదలు చదువుకునే పాఠశాలలకు లోతట్టు ప్రాంతాలలో భూమిని కేటాయించడం, నిర్మాణం చేపట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే హైడ్రా అధికారులు కూడా గ్రామాలలో పర్యటించి అన్యాక్రాంతం అవుతున్న చెరువులను, కాలువలను గుర్తించి ఇక్కడి ప్రజలకు మునుముందు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, జిల్లా బిజెపి కార్యదర్శి యాదయ్య గౌడ్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్, ఉపాధ్యక్షులు చెన్నా రెడ్డి, నరసింహ, మండల కార్యదర్శి దేవేందర్, మాజీ ప్రజాప్రతినిధులు సురేష్, శ్రీరాములు యాదవ్, రఘువీర్, జాపాల సుధాకర్, బీజేవైఎం నాయకులు దేవేందర్, సీనియర్ నాయకులు కాకి పరమేష్, పాండు నాయక్, గణేష్ నాయక్, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన టి డబ్ల్యూ జె ఎఫ్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో కూర్చోవడానికి కుర్చీలు లేక వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ మధ్యకాలంలో ఒక వృద్ధ మహిళ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి నిలబడి నిలబడి ఓపిక నశించి స్పృహతప్పి పడిపోవడం జరిగింది కావున వెంటనే సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్ స్పందించి మున్సిపల్ కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని ముఖ్యంగా కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తరపున కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ రాజేందర్ కు గురువారం రోజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు వడ్నాల వెంకన్న కార్యదర్శి వంగరి ప్రవీణ్ జాయింట్ సెక్రెటరీ కడారి శ్రీనివాస్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఈర్ల సునీల్ కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు తాజ్ ఖాన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రదీప్ పాల్గొన్నారు

# చీమలకు భయపడి వివాహిత ఆత్మహత్య



**అక్షర విజేత అమీన్పూర్ :** అమీన్పూర్ పరిధిలోని, నవ్య హోమ్స్ వివాహిత ద్యావనపెల్లి మనిషా(25) చీమలకు భయపడి(మైర్మేకోఫోబియా) ఇంట్లో ఫ్యానుకి చీరతో ఉరివేసుకొని చనిపోయినది. 2022 సంవత్సరంలో మనీషాకి మంచిర్యాలవాసి అయిన చిందం శ్రీకాంత్ తో వివాహం జరిగినది. వారికి ఒక కూతురు అన్విక(3) కలదు. రెడున్నర సంవత్సరాల క్రితం ఉద్యోగరిత్యా భార్య భర్తలిద్దరూ అమీన్పూర్ కి వచ్చి నవ్య హోమ్స్ నందు నివాసం ఉంటున్నారు. అయితే మనిషాకి చిన్నప్పటి నుండి చీమలు అంటే భయం. మంగళవారం నాడుఉదయం డ్యూటీకి వెళ్లిపోయినాడు. సాయంత్రం 05:30 గంటల సమయంలో భర్త ఇంటికి వచ్చి చూసేసరికి మెయిన్ డోర్ లోపలి నుండి గడి పెట్టి ఉండడంతో చుట్టుప్రక్కలవారి సహాయంతో తలుపు బద్దలు కొట్టి చూడగా మనీషా ఇంట్లో ఫ్యానుకి చీరతో ఉరివేసుకొని వేలాడుతూ ఉన్నది. ప్రక్కనే ఒక పేపర్లో శ్రీ అయామ్ సారీ, ఈ చీమలతో బ్రతకడం నా వల్ల కాదు, అన్వి జాగ్రత్త, అన్నవరం, తిరుపతి 1116 రూపాయలు, ఎల్లమ్మ వడి బియ్యం మర్చిపోకు" అని రాసి ఉన్నది.

# పని హక్కును కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**హామీ కోల్పోతున్న ఉపాధి కూలీలు**

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్**



**అక్షర విజేత గజ్వేల్ :** రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో పనుల కల్పన తగ్గడం వలన పేదలు వందల కోట్ల రూపాయలు నష్టపోతున్నారని హక్కుగా పొందాల్సిన ఉపాధిని హామీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని గురువారం నాడు గజ్వేల్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మిట్ లో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అగ్రహన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షల కూలీలకు 12 కోట్ల కూలీ దినాలను ఇవ్వాల్సిన ప్రభుత్వం 6 కోట్ల పని దినాలను మాత్రమే ఇచ్చి మెట్టమెదటి సారిగా రాజ్యాంగ బద్దంగా కూలీలకు అందాల్సిన ఉపాధి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా కాలరాస్తుందన్నారు.6 కోట్ల మంది కూలీలకు పనులు కల్పించి నిధులు విడుదలచేసి 100 రోజుల పనిని హక్కుగా కల్పించాలన్నారు.ఏప్రెల్ నుండి సెప్టెంబర్ వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారమే తెలంగాణ రాష్ట్రంలో 40 శాతం పని దినాలు తగ్గాయన్నారు.ఉపాధి కూలీలకు అండగా ఉండాలని ఉపాధి హామీ చట్టాన్ని తిసుకవచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కుడా కూలీలకు ఇంత పెద్ద ఎత్తున కోత విదిస్తూ కూలీల పొట్టకొడుతున్న కేంద్ర ప్రభుత్వం మిదా కొట్లాడకుండా కూలీలకు జరిగే అన్యాయంలో కాంగ్రెస్ కుడా బాగస్వామ్యం కావడం బాధకలిగిస్తుందన్నారు.వెంటనే కూలీల తరుపున కేంద్ర ప్రభుత్వం మిదా కొట్లాడి కూలీలకు అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ,,స్వామి,దేవేందర్,మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోష్, ఫోస్కో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**పోష్ చట్టం, ఫోస్కో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్.**







**అక్షర విజేత ఖమ్మం :** పోష్ చట్టం-2013, ఫోస్కో చట్టం-2012 చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్ లకు పోష్ చట్టం 2013, ఫోస్కో చట్టం 2012 చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఉద్యోగ స్థలాల్లో మహిళలు రక్షణ కలిగి ఉండేందుకు 'పోష్ చట్టం' రూపొందించబడిందని, లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఫిర్యాదు చేసేందుకు అంతర్గత కమిటీలు, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. లైంగిక వేధింపుల సంఘటన జరిగిన 90 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని, చర్యల్లో నిర్లక్ష్యం వహిస్తే సంస్థలకు జరిమానా విధించబడుతుందని వివరించారు. పిల్లలు లైంగిక వేధింపులకు గురి కాకుండా రక్షించేందుకు 'పోస్కో చట్టం' రూపొందించా రని, దీని క్రింద పిల్లలపై లైంగిక వేధింపులు, దాడి, పోర్నోగ్రఫీ వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉండడం, బాధిత పిల్లలకు వైద్య, మానసిక, విద్యా సహాయం అందించే బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, జిసిడిఓ తులసి, ఏపీవో శ్రీనివాస్, బాలల సంరక్షణ జిల్లా కోఆర్డినేటర్ సమ్రీన్, జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు




**అక్షర విజేత ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సమర్పించిన కానుకలను దేవదాయ శాఖ ఖమ్మం జిల్లా పరిశీలకులు ఈ వెంకటేశ్వర్లు, కార్యనిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు ఆధ్వర్యంలో గురువారం స్వామివారి హుండీని లెక్కించారు.133 రోజుల కాలంనకు భక్తులు దేవాలయానికి సమర్పించిన కానుకలు మొత్తం 38,45,670 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ ప్రధాన అర్చకులు యు శ్రీనివాస్ ,ఆలయ సీనియర్ అసిస్టెంట్ డి సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ ఈ కృష్ణ ప్రసాద్,ఆలయ అర్చకులు, సిబ్బంది,అదేవిధంగా శ్రీ సత్యసాయి సేవ సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

# నవీన్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ

**నవీన్ యాదవ్ ను రౌడీ అంటే సహించం**

**వివిధ జిల్లాల యాదవ ప్రతినిధులసమావేశంలో మల్లి బాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం హెచ్చరిక.**




**అక్షర విజేత ఖమ్మం:-** జూబ్లీహిల్స్ నియోజకవర్గం చరిత్రలో రికార్డు స్థాయిలో గెలవబోయే నవీన్ యాదవ్ ను చేతగాని దద్దమ్మ లా బీసీ బిడ్డను రౌడీ అనడం సహించబోమని తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు హెచ్చరించారు. గురువారం నాడు హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధుల సమావేశం జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, ముక్తకంఠంతో ప్రకటించారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, టిపిసిసి కార్యదర్శి పుచ్చకాయల వీరభద్రం యాదవ్ లు సమావేశమును ఉద్దేశించి మాట్లాడుతూ నవీన్ యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం, వారి తండ్రిగారైన చిన్న శ్రీశైలం యాదవ్ గత 40 సంవత్సరాలు నుండి తనను నమ్ముకున్న ప్రతి ఒక్కరికి, ఎలాంటి ఆపద వచ్చినా నియోజకవర్గ స్థాయిలో నేనున్నానంటూ ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్న వ్యక్తులు రేపటి ఎన్నికలలో గెలిస్తే మాకు ఉనికి కూడా ఉండదనే భయం తో ప్రతిపక్షాల నాయకులు, ముఖ్యంగా బి ఆర్ఎస్ నేతలు అగ్రకుల అహంకారంతో నవీన్ యాదవ్ ను రౌడీగా ముద్ర వేసి దుష్ప్రచారం చేస్తున్నారని, ఈ విషయాన్ని ఖండిస్తూ ప్రతిపక్షాలు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 50 లక్షల యాదవ జనాభా ఉన్నప్పటికీ ప్రస్తుతం అసెంబ్లీలో ఒక్క యాదవ ఎమ్మెల్యే లేకపోవడం చాలా దురదృష్టమని, నవీన్ యాదవ్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సమావేశంలో దేగల రాజు యాదవ్, రేళ్ళ పద్మ, కసర బోయిన వనజ,అప్కో గజేందర్ యాదవ్, డాక్టర్ నారబో యిన నరేష్ యాదవ్, వేల్పుల చక్రధర్ యాదవ్, చింటూ, ఐలేష్ యాదవ్, గాంధీ, కడారి శివ యాదవ్ కుమార్ చౌదరి యాదవ్ నాగుల శ్రీను యాదవ్, డోకు చంద్రశేఖర్ యాదవ్ మేకల గణేష్ యాదవ్, నిర్మల్ జిల్లా నుండి గజేంద్ర యాదవ్, సిద్దిపేట జిల్లా నుండి రాజు యాదవ్, గజ్జి సూరిబాబు యాదవ్ మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో పాపన్నపేటకు ప్రోత్సాహక బహుమతి



**అక్షరవిజేత,పాపన్నపేట :** రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గురువారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ జానపద నృత్య పోటీల్లో మెదక్ జిల్లా మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి దక్కింది. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాల జట్లు పాల్గొన్నాయి. బహుమతి పొందిన పాపన్నపేట జట్టుకు హైదరాబాద్ లో గురువారం సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో ఏఎస్పీడి రాజీవ్ ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందించారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయిలో ప్రోత్సాహక బహుమతి అందడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

# మానవత్వం చాటుకున్న ఫ్లవర్ మర్చంట్ యూనియన్




**అక్షర విజేత ఖమ్మం:-** పేదింటి పూల వ్యాపారి కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం నిత్యావసర వస్తువులు అందించిన ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ కమిటీ సభ్యులు గురువారం యూనియన్ ఖమ్మం టౌన్ కార్యాలయం నందు డి.శ్రీనివాస్ నాయక్ (లేటు) డి.మంగమ్మ కూమార్తె పెళ్ళి జరగనున్న సందర్భంగా రూ.15000/-ల రూపాయలు నగదు మరియు అరక్వింటా బియ్యం నిత్యావసర వస్తువులు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్. మోయిన్, షేక్. ఖాజా మాట్లాడుతూ. గత 40 సంవత్సరాల నుండి కమాన్ బజార్ రావి చెట్టు దగ్గర పూల వ్యాపారం చేస్తున్న డి. శ్రీనివాస్ నాయక్ (లేటు) డి. మంగమ్మ నిరుపేద కుటుంబం పూల వ్యాపారంతో జీవనం కొనస్తున్నారని వారి కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించామని ఈవిధమైన సాయ సహాకారలు ఖమ్మం నగరంలో పూలవ్యారం చెస్తున్న వారికి అనేక విధాలుగా అందిస్తూ ఖమ్మం ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ కోశాధికారి షేక్ షాబాజ్ అహ్మద్, జాయింట్ సెక్రెటరీ ఆర్.వెంకన్న, కన్వీనర్ మహమ్మద్ ముజాహిద్, ఇంచార్జ్ షేక్ ఇస్మాయిల్, సిపిఐ నాయకులు దుంగ్రోతు. శేఖర్ నాయక్, షేక్. లాల్ బి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

**తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.!!**



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట్ మండల కేంద్రంలోని తూక్య తాండ గ్రామపంచాయతీ పరిధిలోని దేవమ్మగూడెం లో కోలా హీరాలల్ (మోతిలాల్ ) అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు గిరిజన తండావాసుల చే పబ్బ మహేష్ గుప్తా సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేయించారు.ఈ కార్యక్రమంలో లకావత్ రాజేందర్, కోలా పూల్ సింగ్, కోలా ప్రకాష్, కోలా నర్సింగ్, లచ్చిరాం, జగన్, లుసావత్ విట్టల్, కోలా రవీందర్, ప్రతాప్, శ్రీను, కాట్రోత్ లక్ష్మణ్, మరియు పబ్బ మహేష్ గుప్తా యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రిన్స్ సెలూన్ గ్రాండ్ లాంచ్

**అందరికీ అందుబాటులో ధరలు**

**మెన్స్, ఉమెన్స్ పార్లర్ వ్యవస్థాపకుడు ఫెరోజ్ ఖాన్**






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రిన్స్ సెలూన్ మెన్స్, ఉమెన్స్ పార్లర్ 2025 నవంబర్ 7 శుక్రవారం ప్రారంభం కానున్నదని మెన్స్, ఉమెన్స్ పార్లర్ వ్యవస్థాపకుడు ఫెరోజ్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ ప్రజలారా, సిద్ధంగా ఉండండి. మరో ప్రిన్స్ సెలూన్ బ్రాంచ్ మీకోసం తెరుచుకుంటోంది గ్రాండ్ ఓపెనింగ్ ఈ శుక్రవారం, 07 నవంబర్ 2025, మధ్యాహ్నం 3:00 గంటలకు యెన్నేపల్లి, క్యాఫే బ్రోంటో ఎదురుగా, హైదరాబాద్ రోడ్, వికారాబాద్ నందు ప్రారంభం అవుతుందన్నారు. ఇక్కడ మీకు లభించే ఫైన్, స్టైల్, స్వాగ్ ౦ ప్రతి హెయిర్ కట్‌ను రాయల్‌గా మార్చేస్తుంది. బీర్డ్ ట్రిమ్, హెయిర్‌కట్, గ్రూమింగ్ అన్నీ లగ్జరీ టచ్‌తో తయారు చేస్తారు. ఓపెనింగ్ ఆఫర్: కట్టింగ్, షేవింగ్ కేవలం రూ.99లు అని అన్నారు .మీ స్టైల్ మార్చుకొని, రాయల్ ఫీల్ పొందండని అన్నారు.ఈ కొత్త ప్రారంభానికి సాక్ష్యమై, మనతో కలిసి ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.

# నీలకంఠేశ్వర ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని గురువారం ఉదయం నిజామాబాద్ లోని శ్రీ నీలకంఠేశ్వర్వ స్వామి ఆలయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కుటుంబ సభ్యులతో కలిసి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కవిత మాట్లాడుతూ ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి, కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు.కార్తీక పౌర్ణమి మరుసటి రోజున ఎప్పటిమాదిరిగానే శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారికి అభిషేకం చేశామన్నారు.ఆ స్వామివారి దయతో జిల్లా ప్రజలు బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు.మొంథా తుపాను వల్ల రకరకాల నష్టాలు జరిగాయని ప్రజలంతా మనోధైర్యంతో ఉండాలని డెఫినెట్ గా మంచి రోజులు వస్తాయని, మనోధైర్యంతో ఉండాలని కవిత కోరారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ వాసులతో సమావేశమైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు






**అక్షర విజేత ఖమ్మం:-** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో రెహమ్మత్ నగర్, మధురనగర్ లో నివాసం ఉంటున్న ప్రజలతో ఎం యల్ ఏ జారే. ఆదినారాయణ, మహమ్మద్ హాఫిజ్, భూక్య సురేష్ నాయక్ సమావేశం ఏర్పాటు చేశారు.. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు..నవీన్ యాదవ్ స్థానికుడు, విద్యావంతుడు,నిత్యం ప్రజల మధ్యే ఉండే వ్యక్తి,ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి,మీకు అండగా ఉండే వ్యక్తి నవీన్ యాదవ్ ని ఉప ఎన్నికల్లో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ..ఈ ప్రాంత అభివృద్ధికి సహకారం చేస్తామని చెప్పారు..ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ చారి, కోర్నీ. సీతారాములు, బొల్లం వెంకన్న, బెల్లంకొండ కిరణ్, వెంపటి వెంకన్న, అంతోటి వెంకన్న, భద్రాచారి,చిలకలవెంకటేశ్వరరావు,ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మౌనదీక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బీసీలకు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు మౌనదీక్ష చేపట్టారు. రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కో చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద మౌన దీక్షలు, అష్టాంగ ఆందోళనలు చేపట్టామన్నారు. గురువారం నగరంలోని హనుమాన్ జంక్షన్ విగ్రహాల పార్కులో గల మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ బీసీలకు న్యాయంగా దక్కవలసిన వాటా దక్కే వరకు పోరాటం ఆపేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో సత్య ప్రకాష్,కరిపే రవీందర్,దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్, బగ్గలి అజయ్, చంద్రమోహన్, శ్రీలత, చంద్రకాంత్, సదానంద్, ఆర్టీసీ శ్రీనివాస్, తంగళ్ళపల్లి శ్రీనివాస్,ఓంకార్ మురళి,దయానంద్,ప్రసాద్,నరేష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిందే








**బీసీ రిజర్వేషన్లపై పోరాటాన్ని పల్లె పల్లెకు విస్తరిస్తాం**

**బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రమేష్**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని మహాత్మా జ్యోతిబా పూలె విగ్రహం నందు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని కొంరం భీమ్ ఆసిఫాబాద్ బీసీ జేఏసీ చైర్మన్ డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద బీసీ జేఏసీ నాయకులు మౌన దీక్ష చేపట్టి నిరసన తెలిపారు ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ జనాభాలో 10 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని అన్ని రంగాలను శాశిస్తూ బీసీలను అణగదొక్కుతున్నారని మండిపడ్డారు జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలు మాత్రం అగ్రవర్ణ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగాను ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలిపోతున్నారన్నారు కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని లేకుంటే బీసీ ఉద్యమాన్ని పల్లె పల్లెకు విస్తరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు తగిన గుణపాఠం చెప్తామన్నారు దేశంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వచ్చిన తర్వాత రిజర్వేషన్లు లేని వర్గం అంటూ ఏదీ లేదన్నారు దగాపడ్డ బీసీలు దండు కట్టే సమయం ఆసన్నమైందన్నారు తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళనున్నట్లు రమేష్ రూపనార్ వెల్లడించారు డిసెంబర్ మొదటి వారంలో బీసీల చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేపడతామని జనవరి 4వ వారంలో లక్ష మందితో వేల వృత్తులు కోట్ల గొంతులు అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు ఈ మౌన దీక్ష కార్యక్రమానికి ఎమ్మార్పీసి జాతీయ ఉపాధ్యక్షులు రేగుంట కేశవ్ పూర్తి మద్దతు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బీసీ జేఏసీ కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్ కుమార్ బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు పురుషోత్తం బాలేష్ గాజుల జక్కన్న కాంద్రే విశాల్ పొన్న రమేష్ మాచర్ల శ్రీనివాస్ మిరాజ్ భాయ్ ని కూడా రవీందర్ అడ్వకేట్ బీసీ జేఏసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పొన్నాల నారాయణ నాగోష్య శంకర్ వైరాగడె మారుతి పటేల్ లోబడే లవ్ కుమార్ మామిడి కిరణ్ సెండె నాందేవ్ సిరికొండ సాయి కృష్ణ డాక్టర్ రవి కాంత్ వనం మధుకర్ చేపడె సురేష్ చాటరి కారు నికోడేనాను రాపర్తి నవీన్ ఐ అంజి మరియు వివిధ కులాల సంఘ నాయకులు పాల్గొన్నారు

# జవహర్ నగర్ లో బీసీల మౌన దీక్ష

**ముఖ్యఅతిథిగా హాజరైన కుందారం గణేష్ చారి..**





**అక్షర విజేత కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర బీసీ జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన మౌనదీక్షల పిలుపు మేరకు జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయించాలని లక్ష్యంతో జవహర్ నగర్ బీసీలు మౌన దీక్షను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ కుల సంఘాల చైర్మన్ కుందారం గణేష్ చారి, జవహరి నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మేకల అయ్యప్ప , వివిధ కుల సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ వచ్చే శీతాకాల సమావేశాల్లో 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ బీసీ బిల్లును అమలు పరచడానికి తెలంగాణలో ఉండే పార్లమెంటుసభ్యులందరూ కృషి చేయాలని , మరియు బీసీలకు మద్దతుఇయ్యనియెడల వారి ఇండ్ల ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు శ్రీకాంత్ యాదవ్,రాజు గౌడ్, శ్రీరాములు ,జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక కన్వీనర్లు మారోజు సోమాచారి, వెంకటాచారి, పాక దేవేందర్ బెస్త, రేగోటి సురేష్,శనిగారంనరసింహ, కాసోజు యాకచారి, నర్ర మహేష్, కేకే చారి, కే రాజు యాదవ్, బీసీ కుల సంఘాల అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొండల ముదిరాజ్, మరియు ముదిరాజ్ నరసింహ, వడ్డెర సంఘం అధ్యక్షులు మల్లేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు భాస్కరరావు, యాదవ సంఘం అధ్యక్షులు అశోక్ యాదవ్, గౌడ సంఘం నాయకులు బండకింది ప్రసాద్ గౌడ్ ,విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ సలహాదారుడు బాషపల్లి రమేష్ చారి, మారోజు రమేష్ బాబు,పిన్నోజు సుధాకర్ చారి, శ్రీరామదాసు రమణ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాసోజు రమేష్ చారి, పుల్లయ్య చారి, రజక సంఘం జనరల్ సెక్రెటరీరాములు,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వెంకటేష్ , కురుమ సంఘ అధ్యక్షులు సిద్దేశ్వరులు, గౌడ సంఘం నాయకులు పల్లె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నగర సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**నగర పాలక సంస్థ పనితీరుపై సమీక్ష**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగర సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో నగర పాలక సంస్థ పనితీరుపై కలెక్టర్ గురువారం సమీక్ష జరిపారు. ఇదివరకటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఖాళీ స్థలాల పరిరక్షణ, వన మహోత్సవం, నాటిన మొక్కలను సమర్థవంతంగా కాపాడటం, పారిశుధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి తదితర అంశాలపై సాధించిన పురోగతిని సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఒక్కో డివిజన్ వారీగా పై అంశాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. వార్డు ఆఫీసర్లకు వారివారి డివిజన్లలో నెలకొని ఉన్న పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అప్పుడే వారు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయగలరని అన్నారు. బాధ్యతను గుర్తెరిగి వార్డు అధికారులు అంకిత పని చేయాలని అన్నారు. ఖాళీ స్థలాలను గుర్తించి, వాటి పరిరక్షణ కోసం కంచె ఏర్పాటు చేయాలని, పచ్చదనాన్ని పెంపొందించేలా విరివిరిగా మొక్కలు నాటించాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో ప్రజోపయోగ నిర్మాణాలు చేపట్టేందుకు వీలుగా అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. పట్టణ ప్రకృతి వనాలు, మీడియన్, అవెన్యూ ప్లాంటేషన్ల నిర్వహణ సమర్థవంతంగా జరగాలని, ప్రతి మొక్క సంరక్షించబడేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ప్రతి రోజు చెత్త సేకరణ ఆటో ట్రాలీలు ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. అవకాశం ఉన్న చోట డ్రైనేజీలను శుభ్రపరచేందుకు జె.సీ.బీలను వినియోగించాలని సూచించారు. చెడిపోయిన యంత్రాలు, స్వీపింగ్ వెహికల్ వంటి వాహనాలను వెంటనే మరమ్మతులు చేయించి వినియోగం లోకి తేవాలన్నారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా శానిటేషన్ పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి నివాస ప్రాంతంలో పచ్చదనం, పరిశుభ్రత ఉట్టిపడేలా చొరవ చూపాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చొరవ చూపాలని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 400 చదరపు అడుగుల కంటే తక్కువ స్థలం ఉన్న వారు కూడా జీ1 పద్దతిలో ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. ఈ విషయాన్ని లబ్దిదారులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని, మంజూరీలు పొందిన లబ్దిదారులు అందరూ వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టి సకాలంలో పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,హౌసింగ్ డీ.ఈ నివర్తి,మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, వివిధ విభాగాల అధికారులు,వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలి

**ఎన్టీఆర్ పేరును ఉపఎన్నికల కోసం వాడుకోవడం సరికాదు .**

**పార్లమెంట్‌లోనే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేశా.**

**ఎన్టీఆర్ బాటలో నడిచిన నాయకుడు కేసీఆర్ - మాజీ ఎంపీ నామ.**







**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ భవన్ లో గురువారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ అభిమాని గోపీనాథ్ అకాల మరణంతో వచ్చిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ అవకాశం ఇచ్చారని, మూడు సార్లు గోపీని ఆదరించినట్లే సునీత ను ఆదరించాలని జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరావు, కోనేరు కోనప్ప తదితరులుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామమాట్లాడుతూ చరిత్ర చూసినట్లయితే 1983 నుంచి ఎన్టీఆర్ విధేయుడిగా, నమ్మిన బంటుగా వున్న మాగంటి గోపీనాథ్ ఆయన చివరి శ్వాస వరకు వెంట వున్నారని, నాడు ఎన్టీఆర్ తర్వాత పేదలు, బడుగు బలహీన వర్గాలు కోసం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి మరల కేసీఆర్ వెంట నడిచారన్నారు. పదేళ్లల్లో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో,హైదరాబాద్ లో కనీవిని ఎరగని అభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పట్టణం లో అభివృద్ధి చూసే మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ ను గెలిపించారన్నారు. నాటి బిఆర్ఎస్ పాలనతో పోల్చి చూస్తే ఇప్పుడు వున్న ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల పాలనలో ఏమి చేయలేకపోయారన్నారు. ఎన్టీఆర్ పేరును ఉపఎన్నికల కోసం వాడుకోవడం సరికాదు.ఇప్పుడు కేవలం ఉపఎన్నికలు వచ్చాయని హైదరాబాద్ లో ఎన్టీఆర్ విగ్రహం పెడతామని మాట్లడుతున్నారు వారికి ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు? ఒక పెద్ద మనిషి అయితే సత్తుపల్లిలో మూడు సార్లు గెలిచి అక్కడ ఎన్టీఆర్ విగ్రహం కూడా పెట్టలేదని, అదే సత్తుపల్లి లో నేను మాజీ ఎమ్మెల్యే సండ్ర కలిసి మొదటి సారి ఎన్టీఆర్ విగ్రహం పెట్టామన్నారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా తాను ఎంపీ, పువ్వాడ అజయ్ మంత్రి గా వున్నా సమయం లో ఖమ్మం నడిబొడ్డు లో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని మేము పెట్టాం, ఎన్టీఆర్ చరిత్రను గ్రానైట్ పై రాయించమన్నారు. అయితే ఇప్పుడు ఎన్టీఆర్ చరిత్ర ఉన్న గ్రానైట్ రాళ్లను, లైట్లుతొలిగించారని ఇది చాలా బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఎన్టీఆర్ పేరు వాడుకుంటున్నారని వారికీ నిజంగా చిత్త శుద్ధి ఉంటే వెంటనే ఎన్టీఆర్ విగ్రహానికి తొలగించిన లైట్లు, చరిత్ర రాసిన రాళ్ళ ఏర్పాటు చేయాలని నామ డిమాండ్ చేసారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేశా -మాజీ ఎంపీ నామజాతి మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదు.నామ తాను మొదటి సారి పార్లమెంటరీ పార్టీ నేత గా వున్న పదిహేనవ లోక్ సభ లో పోరాటం చేసి పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టించడం జరిగిందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ రాజకీయ బిక్ష పెట్టినారు అని మాట్లాడిన వారు ఎన్టీఆర్ ను వీడి చంద్రబాబు నాయుడు దగ్గరకు పోయి, అక్కడ నుండి ఆయనను వదిలి కేసీఆర్ దగ్గరకు పోయి, మరల కేసీఆర్ ను వదిలి పెట్టి రేవంత్ రెడ్డిదగ్గరకుపోయారన్నారు. రాజకీయ అవకాశాల కోసం అన్ని పార్టీలు తిరిగిన వారు రేపు ఏ పార్టీలో ఉంటారో తెలియదు. ఇప్పుడు ఏమో జాతి గురించి మాట్లాడుతూ, సామాజిక వర్గం మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదన్నారు.రామోజీరావు ఒంటి పై చేయపడకుండా కేసీఆర్ చూసారు.కేసీఆర్ అందర్నీ అక్కున చేర్చుకున్నారని, తాను ఒకసారి కేసీఆర్, హరీష్ రావు దగ్గర వున్నప్పుడు రామోజీ రావును ఇబ్బంది పెట్టడానికి వేరే రాష్ట్రం నుండి కొందరు మఫ్టీలో వచ్చారని తెలిస్తే... కేసీఆర్ అంగీకరించలేదని, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎవరినీ తీసుకు వెళ్ళడానికి వీలులేదని కేసీఆర్ స్పష్టంగా చెప్పారన్నారు. ఆ రోజు మహానుభావుడు రామోజీరావు ఒంటి పై చేయి పడకుండా కేసీఆర్ చేసారని, ఇది నేను కళ్లారా చూసానని నామ తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్ సమయంలో హైదరాబాద్ పట్టణం లో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి వలన చాలా మంది ప్రజలు కరెంట్ కోతలు, నీటి కష్టాలు లేని సురక్షితమైన ప్రదేశం హైదరాబాద్ లో ఉండాలని కోరుకునేవారన్నారు. ఇప్పుడు రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఎలా సాగుతుందో అందరమూ చూస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం ప్రజల్లో ఒకడిగా అహర్నిశలు పని చేసిన మాగంటి గోపినాధ్ ను ఏ విధంగా ఆదరించి గెలిపించారో అదే విధంగా మాగంటి సునీతను మంచి మెజారిటీ తో గెలిపించాలన్నారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలో రాణించాలి

### నవ్య భారతి పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్

### రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావాలని నగరంలోని నవ్యభారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్ అన్నారు. జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక డిఎస్ఏ మైదానంలో ఉమ్మడి జిల్లాల అండర్ 17 జిల్లా స్థాయి పోటీలలో జిల్లా కేంద్రంలోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు బాలుర విభాగములో అమన్ ఖురేషి ,మనిత్,గౌతమ్,సుశాంత్,బాలికల విభాగం లో మహిత, వినిష ,నాగవైష్ణవి,సహస్ర,శ్రీనిధి లు ఎంపికైనట్లు నవ భారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్ కరస్పాండెంట్ శ్రీదేవి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో పోటీలో రాణించి ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో సైతం రానించి జాతీయస్థాయి కి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ఈ సాయికి ఎదగడానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు అజ్మత్ ఖాన్ ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఆంథోనీ, హెచ్ఆర్ డైరెక్టర్ లత వైస్ ప్రిన్సిపల్ సరిత సుధీర్ లు ఎంపికైన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

# యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహను టౌన్ ఏసీపీ






**అక్షర విజేత ఖమ్మం:-** ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మమత మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సెమినార్ కార్యక్రమానికి హజరైన ఏసీపీ మాట్లాడుతూ.. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు.ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని అన్నారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలనిసూచించారు.ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విధ్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పేర్కొన్నారు.చట్టాన్ని తెలుసుకొని భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి విద్యార్థినుల పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యనుఅభ్యసించాలని,అత్యుత్సాహానికిపోయి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

# రూరల్ ఎస్ హెచ్ వోగా బాధ్యతల స్వీకరించిన శ్రీనివాస్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ ఎస్ హెచ్ వోగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో (ఎస్సై) ఆరీఫ్ నుంచి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఐజీ కార్యాలయంలో పోస్టింగ్ కోసం వెయిటింగ్ లో ఉన్న శ్రీనివాస్ కు నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కు అటాచ్డ్ ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెల్సిందే. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని 4వ టౌన్, నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లకు ఎస్ హెచ్ వో లుగా సర్కిల్ ఇన్స్పెక్టర్లను అప్ గ్రేడేషన్ ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో ఈ రెండు పోలీస్ స్టేషన్ లకు ఇటీవల సిఐలను నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ స్టేషన్ అధికారులు స్వాగతం పలికారు. ఎస్ హెచ్ వో గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ తదుపరి ఉన్నతాధికారులను కలిసారు.

# దమ్ముంటే బండి ను ఆపండి..!


### బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాశ్ రెడ్డి సవాల్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటనను అడ్డుకునే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. శ్రీనగర్ కాలనీ ఇంద్రలోక్ కాంప్లెక్స్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బండి సంజయ్ పర్యటన అడ్డుకునే దమ్ముంటే అడ్డుకోండి! 4వ తేదీనే పంజాగుట్ట ఏసీపీ 6వ తేదీ సాయంత్రం 4 నుంచి 10 వరకు ర్యాలీకి పర్మిషన్ ఇచ్చారు. కానీ ఈ రోజు అనుమతి రద్దు చేశారని పేర్కొన్నారు. బీజేపీకి డిపాజిట్ రాదని రేవంత్ రెడ్డి చెబుతున్నారు, డిపాజిట్ రాదన్న మీరెందుకు భయపడుతున్నారు? బండి సంజయ్ ప్రచారం చేస్తే ఎందుకు ఇంత భయం? కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పోలీసుల వెనుక దాక్కుని బీజేపీ కార్యక్రమాలు అడ్డుకుంటున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మత రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మతం పేరుతో, వేషం మారుస్తూ రాజకీయాలు చేసే కాంగ్రెస్‌ను ప్రజలు తిప్పికొడతారు, మా బండి సంజయ్ ఆగడు, మా కార్యక్రమం కొనసాగుతుంది, బండి సంజయ్ ప్రజల మధ్యకు వెళ్తాడు, జూబ్లీహిల్స్ ప్రజలతో మాట్లాడతాడని సవాల్ విసిరారు.

# లైంగిక వేధింపుల అభియోగంతో చిక్కుల్లో పడిన డాన్స్ మాస్టర్ జ్ఞానేశ్వర్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** డాన్స్ మాస్టర్ జ్ఞాగేశ్వర్ వీడించే వాడు కాదు, తనకి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు అంటూ ఎవరు లేరు. అందరు తను చిన్నప్పుడే చనిపోవడంతో సొంత వాళ్ళు లేకపోయినా తనకంటూ మిగిలిన కొంతమంది బంధువులు, స్నేహితులను తన కుటుంబం చూసుకుని బతుకుతున్నాడు అని తన స్నేహితులు తెలిపారు. కష్టపడి బ్రతకాలి అనే ఉద్దేశంతో కష్టపడి తాను నేర్చుకున్న డాన్స్ ను నమ్ముకొని, తనకు ఉన్న 60 గజాల భూమిని అమ్ముకుని ఏడాది క్రితం ఈ స్టూడియోను ఏర్పాటు చేశారని తెలిపారు. తన కష్టానికి ఫలితంగా తక్కువ సమయంలో మంచి పేరు తెచ్చుకున్నడు, అదే తనను ఈ పరిస్థితికి తెచ్చింది, గత కొద్ది రోజుల క్రితం తన డాన్స్ స్టూడియోకు మరో డాన్స్ డాన్స్ స్టూడియోకు చెందిన 15 మంది విద్యార్థులు వచ్చి చేరినట్లు వారు తెలిపారు. ఈ కారణంగానే తనపై కుట్ర జగిరి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. కేవలం అతి తక్కువ సమయంలో డాన్స్ రంగంలో ఎదుగుతున్న జ్ఞానేశ్వర్ జీవితంను నాశనం చేసేలా చేసి వేధింపులు అనే నెపం తో జైలు పాల చేశారని వివరించారు. ఇక స్టూడియో లో డాన్స్ నేర్చుకుంటున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సైతం జ్ఞానేశ్వర్ కు మద్దతు తెలిపారు. ఏనాడూ పిల్లలను వేధించలేదని స్పష్టం చేశారు. ఇది మరో జానీ మాస్టర్ కేసు అవుతున్నాదన్నారు. న్యాయ, పోలీసు వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని, ఈ కేసులో జ్ఞానేశ్వర్ తప్పక విజయం సాధిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు తన స్నేహితులుగా అండగా నిలుస్తామని వివరించారు.

# లారీ ఢీకొనడంతో యువకుడి మృతి

### లారీ డ్రైవర్ నిర్లక్ష్యం డ్రైవింగ్ వల్లే ప్రమాదం.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** లారీ ఢీకొనడంతో బైక్ పై వెళుతున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆగపల్లి చౌరస్తా సాగర్ రహదారిపై లారీ డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ బైకును వేగంగా ఢీకొనడంతో బైక్ పై వెళుతున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు యాచారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ముజాహిద్ (26) నగరంలోని విద్యుత్ శాఖలో ఉద్యోగం చేసి బుధవారం రాత్రి తన ఇంటికి మేడిపల్లికి వస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. చేతికి వచ్చిన కుమారుడు చనిపోవడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. మేడిపల్లి గ్రామంలో విషాద ఛాయలు చోటుచేసుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ లో ఇంటింటా బొట్టు ప్రచారం

### గెలుపే లక్ష్యంగా మేయర్ విజయలక్ష్మి పర్యటన

**చీక్షూ విజ;త, హైదూఖాద్ బ్యూో:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపే లక్ష్యంగా ఇంటింటా బొట్టు ప్రచారం జోరుగా కొనసాగుతోంది. గురువారం వెంకటగిరి ప్రాంతంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్వయంగా డోర్ టు డోర్ పర్యటిస్తూ, ప్రజలతో కలిసిపడి అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఓటు వేయాలని కోరారు. ఆమెతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల, మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలిత, అలాగే జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్ష పాల్గొన్నారు. ప్రచారంలో పార్టీ కోఆర్డినేట్ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు కూడా పాల్గొని, జూబ్లీహిల్స్ ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం ఉంచారు, జూబ్లీహిల్స్ లో కూడా అదే నమ్మకంతో నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరుతున్నామని అన్నారు. ప్రచారం సందర్భంగా మహిళా ఓటర్లతో పెద్ద ఎత్తున మమేకమవుతూ మేయర్ మరియు నేతల బృందం ప్రజల్లో ఉత్సాహం నింపింది.





# పంట నష్టం వాటిల్లిన రైతులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలి

### రైతులు పండించిన పంటలను దృష్టిలో ఉంచుకొని భద్రత చర్యలు చేపట్టాలి

### కొండపోచమ్మ జలాశయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని కొండపోచమ్మ జలాశయాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించారు. బుధవారం రోజున ఇరిగేషన్ అధికారులు జలాశయం నుండి జగదేవపూర్ మీదుగా భువనగిరి వరకు వెళ్లే కెనాల్ లోకి నీటిని విడుదల చేశారు. నీటి ఉధృత ఎక్కువ కావడంతో ఇరిగేషన్ అధికారులు గేట్లను మూసి వేయడానికి ఎంత ప్రయత్నించినా లాభం లేకుండా పోయేసరికి వెంటనే జిల్లా కలెక్టర్ హైమావతికి సమాచారం అందజేశారు. గురువారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి సంబంధిత ఇంజనీరింగ్, ఇరిగేషన్ అధికారుల తో కొండపోచమ్మ జలాశయాన్ని సందర్శించారు. వెంటనే సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టి నీటి ప్రవాహాన్ని తగ్గించారు. జలశయం నుండి నీటిని విడుదల చేసేటప్పుడు రైతులు పండించిన పంటలను దృష్టిలో ఉంచుకొని భద్రత చర్యలు చేపట్టాలని అధికారుల కు సూచించారు. పంట నష్టం వాటిల్లిన రైతులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ చంద్రకళ, మండల తహసిల్దార్ సరిత,ఎంపీడీవో విక్రమ్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హైమదీబజార్ లో రోడ్లపై ఆక్రమణల తొలగింపు







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని హైమదీబజార్ లో వ్యాపారస్తులు రోడ్లపైకి వచ్చి వ్యాపారాలను చేయడంతో ట్రాఫిక్ పోలీసులు ఆక్రమణలను తొలగించారు. హైమదీబజార్ మటన్,చికెన్,ఫిష్ మార్కెట్ లతో పాటు కూరగాయలు విక్రయాలు జరపడంతో టాఫిక్ కు తీవ్ర ఏర్పడుతుంది. ప్రతిరోజు పెద్ద ఎత్తున మార్కెట్ నిర్వహిస్తుండడంతో వాహనాలు అటు వైపు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. గురువారం ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ ట్రాఫిక్ సిఐ పబ్బ ప్రసాద్ ఆధ్వర్యంలో దుకాణాల ఎదుట ఉన్న ఆక్రమాలను తొలగించారు. దుకాణదారులు రోడ్డుపైకి వచ్చి వ్యాపారం నిర్వహించరాదని సూచించారు. ఇరువైపుల రోడ్ల ను ఆక్రమించిన దుకాణాలను తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి విస్తృతంగా ప్రచారం






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శ్రమిస్తున్నారు. గురువారం ఆయన ఎర్రగడ్డ డివిజన్‌లోని గౌతమ్‌పూరి కాలనీలో విస్తృత పర్యటన నిర్వహించారు. బూత్‌ల పరిధిలో ప్రజలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాలనీలో ప్రజలతో మాట్లాడిన భూపతిరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండి అంటూ ప్రజలను కోరారు.ప్రతి ఒక్కరు ఈ నెల 11న తమ తమ బూత్‌లలో ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు, గౌతమ్‌పూరి కాలనీ ఇన్‌చార్జి రవి గౌడ్, సురేష్, నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ మోహన్,మాజీ ఎంపిటీసీ శంకర్,కాలనీ అధ్యక్షులు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలి

### తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు ప్రైవేట్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ వినతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల విడుదలకై డిగ్రీ కళాశాలల బంద్ ఉన్నందున పరీక్షలను వాయిదా వేయాలని ప్రైవేట్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు రాకపోవడంతో తాము చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, తమకు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వస్తేనే కళాశాల నడిపే పరిస్థితి ఉన్నందున గత నాలుగు రోజుల నుండి కళాశాలలను బంద్ చేసి నిరవధికంగా బంద్ చేసి నిరసన తెలుపుతున్నా మన్నారు. ఒకవైపు కళాశాలలు బంద్ ఉండడంతో విద్యార్థులు పరీక్షా ఫీజులు కూడా కట్టడానికి రాలేకపోయారని, ఇంకా దాదాపు 40 శాతం మంది విద్యార్థులు పరీక్షా ఫీజు చెల్లించాల్సి ఉందని వాపోయారు. ఈ కళాశాలల బంద్ పూర్తయ్యే వరకు పరీక్షల సమయ సారిణిని విడుదల చేయొద్దని కోరారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాకపోవడంతో తమ కళాశాలలు కోలుకోలేని విధంగా మారిపోయాయని, ఇప్పుడు కళాశాలలు తెరిచినా గాని సిబ్బంది పనిచేయడానికి రావడానికి సుముఖంగా లేరని జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి తమను ఆదుకోవాలని అన్నారు. అనంతరం తెలంగాణ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద కళాశాల యాజమాన్యాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాలల యాజమాన్యాలు మారయ్య గౌడ్, శంకర్,శ్రీనివాసరాజు, గురువేందర్ రెడ్డి,అరుణ్,గిరి,రమణ,సత్యం,దత్తు,విజయ్, గంగాధర్, చందన్, గంగారెడ్డి, రషీద్,షకీల్,వెంకట కిషన్ తదితరులున్నారు.

# అధికారుల కనుసన్నల్లో అక్రమ నిర్మాణాలు..నాగారం లో అక్రమ నిర్మాణలకు అంతం లేదా...

ఫిర్యాదు చేసినా,జగన్మోహనరెడ్డి, సుధాకర్ రెడ్డి..

నాగారం మున్సిపాలిటీ కి అక్రమ నిర్మాణాలే పరమ ప్రసాదాలు...

నిబంధనలు పేద మధ్య తరగతి ప్రజలపై మాత్రమే...

పన్ను వసూళ్లపై ఉన్నా పంతం అక్రమ నిర్మాణల పై ఏది...




**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాంపల్లి మెయిన్ రోడ్డు గుండా నిబంధనలకు విరుద్ధంగా కమర్షెల్ రేకుల షెడ్లు నిర్మాణాలు జరుగుతున్నా నాగారం మున్సిపాలిటీ అధికారులు నిమ్మకు నిరెత్తనట్టుగా ప్రవర్తిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొనేదెప్పుడు అని నాగారం మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. నాగారం లో సర్వే నంబర్ 360 లో ప్లాట్ నెంబర్ 44 వెంకటేశ్వర కాలనీ లో పురాతన బావి లో మున్సిపాలిటీ నిబంధనలకు సెట్ బ్యాక్ లేకుండా బిల్డర్లు ఇంటి నిర్మాణలు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తూ అలాగే నాగారం రాంపల్లి పరిధిలో బిల్డర్ ఇంటి నిర్మాణం లో బాగంగా సంపు, సెప్టిక్ ట్యాంక్ రోడ్డులో నిర్మించారు. ఇలా అనేక రకాలుగా మున్సిపాలిటీ లో నిబంధనలకు విరుద్ధంగా, అక్రమ,నిర్మాణాలు కోకొల్లలు గా వెలుస్తున్నాయి.ఇటీవలి కాలంలో మాజీ ప్రజాప్రతినిధులు అనేకమార్లు అక్రమ నిర్మాణల పై ప్రజా వాణి లో కంప్లైంట్ చేసినా చర్యలు శూన్యమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అలాగే పత్రికలలో నిత్యం అక్రమ నిర్మాణల పై మున్సిపాలిటీ టిపిఓ శ్రీదేవి,మరియు చైన్మెన్ల పై వార్తలు వస్తున్నా కమిషనర్ స్పందించక పోవడంపై లంచాలు దండిగా అందుతున్నాయా అని వాపివాల్సివస్తుంది. సరైనా రీతిలో పేద, మధ్య తరగతి ప్రజలపై మాత్రమే ఇంటి పన్ను చెల్లింపులు వడ్డీలపై వడ్డీలు వేస్తూ బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అని నాగారం మున్సిపాలిటీ ప్రజలు అడుగుతున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాల పై పైస్థాయి లో విచారణ జరగాల్సిన అవసరం ఉందని మున్సిపాలిటీ ప్రజలు,ప్రజాప్రతినిధులు,పత్రికలు విన్నపాలు చేస్తున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే ఆందోళన బాట తప్పదు

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. గురువారం శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యలు వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆథిత్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ






సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళాకు వెళ్తున్నారా మీ కోసమే ఐఆర్‌సీటీసీ స్పెషల్ ప్యాకేజీ



త్వరలోనే ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా మొదలవనున్నాయి. జనవరి 13న సంక్రాంతి సందర్భంగా మొదలై.. దాదాపు 45 రోజుల పాటు సాగనున్నది. ఈ కుంభమేళాకు దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి త్రివేణి సంగమంలో స్నానాలు చేయనున్నారు. ఈ సారి ఉత్సవానికి ఈ సారి దాదాపు 40కోట్ల మందికిపైగా వస్తారని అంచనా. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే ఈ మహా కుంభమేళాకు మీరు కూడా వెళ్లానుకుంటున్నారా..? అయితే, మీకో గుడ్‌న్యూస్. ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు హాజరవడంతో పాటు వారణాసిలో కొలువైన కాశీ విశ్వేశ్వరుడు, అయోధ్య రామయ్య దర్శనం చేసుకునే వీలు కల్పిస్తున్నది ఐఆర్‌సీటీసీ టూరిజం. కుంభమేళా సందర్భంగా 'మహా కుంభ్ పుణ్య క్షేత్ర యాత్ర' పేరుతో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. మహా కుంభ్ యాత్రలో పర్యటన ఎనిమిది రోజులు, ఏడు రాత్రులు సాగుతుంది. జనవరి 20న ప్రారంభమవుతుంది.

### యాత్ర ఇలా మొదలు..

కుంభ్ యాత్ర టూరిజం ప్రత్యేక ప్యాకేజీలో పర్యటన సికింద్రాబాద్ నుంచి మొదలవుతుంది. 20న మధ్యాహ్నం 12 గంటలకు సికింద్రాబాద్‌లో భారత్ గౌరవ్ రైలు బయలుదేరుతుంది. ప్యాకేజీలో భాగంగా కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండి, తూని, దువ్వాడ, విజయనగరం, కుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, బాలాసోర్, టాటానగర్ మీదుగా ప్రయాణం సాగుతుంది. మూడురోజు మధ్యాహ్నం ఒంటిగంట వరకు రైలు బెనారస్ చేరుకుంటుంది. రైల్వేస్టేషన్ నుంచి హోటల్‌కు చేరుకుంటారు. సాయంత్రం గంగాహారతిని వీక్షిస్తారు. రాత్రి వారణాసిలోనే బస ఉంటుంది. ఇక నాలుగో రోజు బ్రేక్‌ఫాస్ట్ చేసుకొని వారణాసి నుంచి రోడ్డు మార్గం ద్వారా ప్రయాగ్‌రాజ్ బయలుదేరి వెళ్తారు. ప్రయాగ్‌రాజ్ చేరుకున్న తర్వాత సొంత ఖర్చులు భరించి కుంభమేళా జరిగే స్థలానికి వెళ్తారు. రాత్రి ప్రయాగ్‌రాజ్‌లోనే బస ఉంటుంది. ఐదోరోజు మళ్లీ ప్రయాగ్‌రాజ్‌నుంచి రోడ్డు మార్గం ద్వారా వారణాసికి చేరుకుంటారు. ఆ తర్వాత కాశీ విశ్వేశ్వరుడు, అన్నపూర్ణ అమ్మవార్ల దర్శనం ఉంటుంది. ఆ రోజు వారణాసి నుంచి మధ్యాహ్నం వరకు అయోధ్యకు చేరుకుంటారు. రామ్ మందిర్, హనుమాన్ ఘర్హిలో దర్శనాలు చేసుకొని రాత్రి తిరిగి ప్రయాణం మొదలవుతుంది. డిన్నర్ రైలులోనే ఉంటుంది. ఏడోరోజు టాటానగర్, బాలాసోర్ మీదుగా రైలు ప్రయాణం ఉంటుంది. ఎనిమిదో రోజుఉదయం 8 గంటలకు విజయనగరం చేరుతుంది. సికింద్రాబాద్‌కు రాత్రి 11.30 గంటలకు రైలు చేరుకుంటుంది. దాంతో ప్యాకేజీలో పర్యటన ముగుస్తుంది.

### ప్యాకేజీ ధరలు ఇవీ..

ఐఆర్‌సీటీసీ మహా కుంభ్ పుణ్యక్షేత్ర యాత్రలో మూడు ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. ఎకానమీ, స్టాండర్డ్ (థర్డ్ ఏసీ), కంఫర్ట్ (2ఏసీ)లో ప్రయాణం ఉంటుంది. ఎకానమీ క్లాస్ ప్యాకేజీ ధర రూ.22635, ఐదునుంచి 11ఏళ్లలోపు పిల్లలకు రూ.21,740గా ధర నిర్ణయించారు. థర్డ్ ఏసీలో ధర రూ.31,145, పిల్లలకు రూ.30,095.. సెకండ్ ఏసీలో ధర రూ.38,195.. పిల్లలకు రూ.39,935గా నిర్ణయించింది. రైలులో మొత్తం 271 సీట్లు ఉండగా.. 105 స్లీపర్, 116 థర్డ్ ఏసీ, 50 సెకండ్ ఏసీ బెర్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపింది. ఎకానమీ క్లాస్ పర్యాటకులకు నాన్ ఏసీ గదుల్లో వసతి, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. స్టాండర్డ్ కేటగిరిలో పర్యాటకులకు ఏసీ గదుల్లో వసతి, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. కంఫర్ట్ కేటగిరిలోని పర్యాటకులకు ఏసీ గదుల్లో వసతి, ఏసీ వాహనాల్లోనూ ప్రయాణం కల్పిస్తారు. ప్యాకేజీలో మార్నింగ్ టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌తో పాటు వసతి ఉంటుంది. పర్యాటకులకు ఇన్సూరెన్స్ సైతం వర్తిస్తుంది. వివరాలకు %ఐతీష్ష్శీబతీఱంఎ.ఙశీఎ%లో సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ కోరింది.

# ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన భారత్ వారిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం



అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్‌లో నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులపై కఠిన వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. తద్వారా వలసలను తగ్గించొచ్చని అధ్యక్షుడు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది. అగ్రరాజ్యంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించింది. వాటిపై ఎలాంటి దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడుతోంది. ట్రంప్ పాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం. సరైన పత్రాలు లేకుండా దాదాపు 18,000 మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు. కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసించేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు. అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది. అయితే, దీన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదు' అని ట్రంప్ ప్రకటించారు.ఈ నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించనున్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఇక ట్రంప్ చర్యల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం భారతీయులను తిరిగి వెనక్కి రప్పించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

# వేపాకులను అంత తేలిగ్గా తీసుకోకండి వీటితో ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో తెలిస్తే షాకవుతారు



పూర్వకాలం నుంచి మన పెద్దలు కొన్ని విషయాలను చెబుతూ వస్తున్నారు. కానీ మనమే వాటిని సరిగ్గా పాటించడం లేదు. వేప చెట్టు లేని ఊర్లో ఉండకూడదు అని అంటుంటారు. అది అక్షరాలా సత్యం అని చెప్పవచ్చు. ఎందుకంటే వేప చెట్టు మనకు ఆరోగ్య ప్రదాయినిగా పనిచేస్తుంది. ఎన్నో ఆరోగ్య సమస్యలను ఇది నయం చేస్తుంది. వేప చెట్టుకు చెందిన అన్ని భాగాలు కూడా మనకు ఏదో ఒక విధంగా ఉపయోగపడతాయి. కనుకనే మన పెద్దలు అలా చెప్పారు. వేప చెట్టు ఆకులు, బెరడు, కాయలు, పుల్లలు, వేర్లు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని ఉపయోగించి పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఆయుర్వేద ప్రకారం వేప చెట్టులో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. వేప చెట్టును పలు రకాలుగా ఉపయోగించుకుంటే మనకు వ్యాధులు అన్న మాటే ఉండదు. వేప చెట్టు మనకు ఎలాంటి లాభాలను అందిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### మొటిమల సమస్యకు..

ప్రస్తుత తరుణంలో చాలా మంది మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. స్త్రీలే కాదు, పురుషులు కూడా ఈ సమస్యతో సతమతం అవుతున్నారు. అయితే వేప ఆకులు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దురద నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. వేపాకులను కొన్ని తీసుకుని నీటిలో మరిగించి ఆ నీటితో ముఖాన్ని మసాజ్ చేసినట్లు కడగాలి. ఒక గంట సేపు అయ్యాక సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖంపై ఉండే దురద, వాపులు తగ్గుతాయి. ఎరుపు దనం తగ్గుతుంది. ముఖం కాంతి వంతంగా మారి మెరుస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది.

### గాయాలు, పుండ్లకు..

వేపాకుల నీళ్లను ఉపయోగించడం వల్ల బ్లాక్ హెడ్స్ సమస్య నుంచి కూడా బయట పడవచ్చు. బ్లాక్ హెడ్స్‌ను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే ముఖంపై ఉండే పిగ్మెంటేషన్ కూడా తగ్గుతుంది. శరీరంలో ఏ చోట అయినా సరే చర్మంపై వేడి కురుపులు వచ్చినా, గాయాలు అయినా వాటిని మానేలా చేయడంలో వేపాకుల పేస్ట్ ఎంతగానో పనిచేస్తుంది. రోజూ దీన్ని రాస్తుంటే ఆయా సమస్యలు త్వరగా తగ్గుతాయి. అలాగే పుండ్లను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. వేపాకుల పేస్ట్‌ను రాసి కట్టు కడుతుంటే పుండ్లకు ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటుంది. అలాగే పుండ్లు త్వరగా మానుతాయి. చర్మంపై ఉండే దద్దుర్లను కూడా వేపాకులు తగ్గిస్తాయి. చర్మం కందిపోయినా, దురదలు వచ్చి దద్దుర్లు ఏర్పడినా వేపాకుల పేస్ట్‌ను రాస్తుంటే ఉపశమనం లభిస్తుంది. ఇలా చర్మ సమస్యలకు వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### శిరోజాల ఆరోగ్యానికి..

శరీరంలో ఎక్కడైనా ఇన్‌ఫెక్షన్‌లు ఉన్నా కూడా వేపాకుల పేస్ట్‌ను ఉపయోగించవచ్చు. వేపాకుల పేస్ట్‌ను తరచూ రాస్తుంటే ఎలాంటి ఇన్‌ఫెక్షన్ అయినా తగ్గుతుంది. తలలో ఉండే ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గుముఖం పడుతుంది. దీంతో చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టులో ఉండే దురద తగ్గుతుంది. శిరోజాలు కాంతివంతంగా మారుతాయి. ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. తరచూ వేపాకుల పేస్ట్‌ను హెయిర్ ప్యాక్‌లా కూడా వాడుకోవచ్చు. ఇందులో నిమ్మరసం లేదా పెరుగు కలిపితే ఇంకా ప్రభావవంతంగా పనిచేస్తుంది. శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే జుట్టు రాలడాన్ని కూడా వేపాకులు తగ్గిస్తాయి. వేపాకుల పేస్ట్‌లో నిమ్మరసం లేదా కొబ్బరినూనె కలిపి జుట్టుకు పట్టించాలి. కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టు రాలకుండా ఆపవచ్చు. శిరోజాలు పలుచబడడం తగ్గుతుంది. జుట్టు బలహీనంగా ఉంటే ఆ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతుంది.

### దంతాలు, చిగుళ్లకు..

వేపాకులతో ఇంట్లో పొగ వేస్తే దోమలు పారిపోతాయి. వేపాకుల మిశ్రమాన్ని ఇంట్లో స్ప్రే చేస్తున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే వేప పుల్లలతో వారంలో కనీసం 2 సార్లు దంతాలను తోముకుంటే దంతాలు, చిగుళ్లు, నోరు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే రోజూ ఉదయం పరగడుపునే వేపాకు చిగుళ్లను తింటుంటే గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా వేపాకులతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# జహీరాబాద్ నిమ్జ్‌లో ప్యూర్ ఈవీ ప్లాంట్

రూ.400 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంస్థ




రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ప్యూర్ ఈవీ..తెలంగాణలో మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే సంగారెడ్డి వద్ద ప్లాంట్ ఉండగా, కొత్తగా జహీరాబాద్ నిమ్జ్‌లో రూ.400 కోట్ల పెట్టుబడితో మరో ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పబోతున్నట్లు కంపెనీ ఫౌండర్, ఎండీ నిశాంత్ డొంగ్రి తెలిపారు. 40 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయబోతున్న ఈ యూనిట్ వచ్చే రెండేండ్లలో అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. నెలకు 12 వేల నుంచి 15 వేల యూనిట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో కొత్తగా వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న సంగారెడ్డి ప్లాంట్‌తో 500 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. కంపెనీకి చెందిన వాహనాలకు దేశవ్యాప్తంగా డిమాండ్ అధికంగా ఉండటంతో ఈ నూతన ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశీయంగా 70 రిటైల్ అవుట్‌లెట్లు ఉన్నాయని, వచ్చే రెండున్నరేండ్లలో మరో 250 డీలర్‌షిప్‌లను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మరోవైపు, స్కూటర్, మోటార్‌సైకిళ్లలోనూ కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.

# కొనసాగుతున్న రుపీ పతనం




దేశీయ కరెన్సీకి మరిన్ని చిల్లులు పడ్డాయి. అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో రూపాయి చారిత్రక కని ష్ఠ స్థాయికా జారుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు కోల్పోయి 84.75 వద్దకు పడిపోయింది. గ్లోబల్ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం వల్లనే కరెన్సీలు పతనం చెందాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 84.66 వద్ద ప్రారంభమైన రుపీ-డాలర్ రేటు 64.65-84.76 స్థాయిలో కదలాడింది.

### యూపీఐ లైట్ పరిమితి 5 వేలకు పెంపు

ముంబై, డిసెంబర్ 4: యూపీఐ లైట్‌కు సంబంధించి ఆర్థిక లావాదేవీలు జరిపేవారికి రిజర్వుబ్యాంక్ శుభవార్తను అందించింది. యూపీఐ లైట్ వ్యాలెట్ పరిమితిని రూ.2 వేల నుంచి రూ.5 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే ఉద్దేశంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. అలాగే ఒక్కో లావాదేవీ పరిమితిని రూ.500 నుంచి రూ.1,000కి సవరించింది. ఎలాంటి పిన్ నంబర్ లేకుండానే ఆఫ్‌లైన్‌లో మొబైల్ ద్వారా లావాదేవీలు జరిపేందుకుగాను ఆర్బీఐ గతంలోనే లైట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సేవల కోసం యూపీఐ లైట్ వ్యాలెట్‌ను నగదు ఉంచాల్సి ఉంటుంది.

# యూపీఐ యూజర్లకు గుడ్‌న్యూస్

## లైట్ వాలెట్ పరిమితి రూ.5వేలకు పెంచిన ఆర్‌బీఐ




యూపీఐ ద్వారా చెల్లింపులు చేసే యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.5వేలకు పెంచడంతో పాటు ప్రతి రూ.1000 వరకు గరిష్ఠంగా చెల్లింపు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. యూపీఐ ఆధారిత చెల్లింపుల వ్యవస్థను మరింత ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. యూపీఐ లైట్ ద్వారా.. మొబైల్‌లో ఇంటర్‌నెట్ అందుబాటులో లేకపోయినా చెల్లింపులు చేసుకునేందుకు వీలుంటుంది. అంటే ఆఫ్‌లైన్‌లోనూ చెల్లింపులు చేయొచ్చున్నమాట. ఈ మేరకు 2022 జనవరిలో జారీ చేసిన ఆఫ్‌లైన్ ఫ్రేమ్‌వర్క్ నిబంధనలను ఆర్‌బీఐ బుధవారం సవరించింది. అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ అవసరం లేనంత వరకు ఆఫ్‌లైన్ విధానంలో చెల్లింపులు జరుగుతాయి. పరిమితి తర్వాత తిరిగి వ్యాలెట్‌లో నగదు జమ చేసుకునేందుకు ఏఎఫ్ఏ ద్వారా ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆర్‌బీఐ పేర్కొంది. యూపీఐ లైట్ అనేది యూపీఐ పిన్ అవసరం లేకుండా తక్కువ మొత్తంలో జరిపే లావాదేవీలకు అనుమతించే వ్యాలెట్. ఫోన్‌పే, గూగుల్‌పే, యూపీఐ పే కారణంగా డిజిటల్ చెల్లింపుల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ప్రస్తుతం చెల్లింపులను మరింత విస్తరించేందుకు ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నది.

# వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, రియల్టీ స్టాక్స్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,036.22 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒక్కసారిగా పడిపోయింది. తిరిగి కోలుకొని చివరకు లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 80,630.53 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 81,245.39 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 110.58 పాయింట్ల లాభంతో 80,956.33 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 10.30 పాయింట్లు పెరిగి 24,467.45 వద్ద ముగిసింది. ట్రేండింగ్‌లో దాదాపు 2,307 షేర్లు పురోగమించగా, 1,507 షేర్లు పతనమయ్యాయి. మరో 95 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. సెక్టోరల్ ఫ్రంట్‌లో ఆటో, ఎఫ్‌ఎంసీసీ ఒక్కొక్కటి 0.7శాతం క్షీణించగా.. ఐటీ, మీడియా ఒక్కొక్కటి 0.5 శాతం, రియాల్టీ, పీయూఎస్ బ్యాంక్ రంగాల షేర్లు 2శాతానికి పైగా లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం లాభపడగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది.


# అమెరికా-చైనా టెక్ వార్

**ఇరు దేశాల మధ్య మళ్లీ వాణిజ్య యుద్ధం**
**సెమీకండక్టర్ ఇండస్ట్రీలో ఆధిపత్య పోరు**
**చిప్ తయారీ రంగం కేంద్రంగా పరస్పర ఆంక్షలు**
**ట్రంప్ రాకముందే రాజుకున్న మంటలు**

అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలైంది. అయితే ఈసారిది టెక్నాలజీ వార్‌ను సంతరించుకున్నది. చిప్ తయారీపై తీవ్ర ప్రభావం చూపేలా ఇరు దేశాలు పరస్పర ఆంక్షల్ని, నిషేధాల్ని తెచ్చిపెట్టుకున్నాయి మరి. ఈ మేరకు సోమవారం బైడెన్ సర్కారు నిర్ణయాలుంటే.. వాటికి ప్రతిగా మంగళవారం జిన్‌పింగ్ ప్రభుత్వం నిర్ణయాలు వచ్చాయి. నిజానికి గ్లోబల్ సెమీకండక్టర్ ఇండస్ట్రీలో అమెరికా, చైనాలు ఆధిపత్యం కోసం గత కొంతకాలం నుంచి కొట్టుకుంటున్నాయి. దాన్ని తీవ్రతరం చేస్తూ అమెరికా కొన్ని కొత్త నిబంధనల్ని తీసుకొచ్చింది. ఇవి 140 చైనా సంస్థల్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇందులో ప్రధాన సెమీకండక్టర్ తయారీ సంస్థలైన పయోటెక్, సైక్యారియర్, నౌరా టెక్నాలజీ గ్రూప్‌లున్నాయి. కాగా, అడ్వాన్స్‌డ్ సెమీకండక్టర్ (చిప్) తయారీ టెక్నాలజీ చైనాకు అందకూడదనే లక్ష్యంగా ఆయా ఎగుమతులపై అమెరికా ఆంక్షల్ని విధించినట్టు తెలుస్తున్నది. కటింగ్-ఎడ్జ్ అడ్వాన్స్‌మెంట్స్ సాంకేతికతలో చైనా దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో దానికి బ్రేకులు వేసేందుకే ఆ టెక్నాలజీలో బలంగా ఉన్న అగ్రరాజ్యం ఈ చర్యలకు దిగిందన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి.

### చైనా ప్రతీకార చర్యలు

అమెరికా తీరుకు చైనా గట్టిగానే స్పందించింది. సెమీకండక్టర్ల తయారీలో కీలక పాత్ర పోషించే విడిభాగాల ఎగుమతులకు బ్రేక్ వేసింది. అమెరికాకు గాలియం, జర్మేనియం, ఆంటిమోని తదితర ప్రధాన హై టెక్నాలజీ సరకు రవాణాకు కళ్లెం వేసింది. జాతీయ భద్రతపై ఆందోళనల దృష్ట్యా మిలిటరీ కోసమైనా, పౌర అవసరాల కోసమైనా జరిగే వీటి ఎగుమతుల్ని నిషేధిస్తున్నట్టు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇంతకుముందు వీటి ఎగుమతులపై ఆంక్షలుండగా, ఇప్పుడు పూర్తిగా నిషేధాన్ని తెచ్చింది.



ప్రపంచవ్యాప్తంగా గాలియం, జర్మేనియం లభ్యత చాలాచాలా తక్కువగా ఉన్నది. దొరికే ఆ కొద్ది నిల్వలు సైతం చైనాలోనే ఎక్కువగా ఉన్నాయి. కాగా, సెల్‌ఫోన్లు, కార్లు, సోలార్ ప్యానెల్స్, మిలిటరీ టెక్నాలజీల్లో వాడే కంప్యూటర్ చిప్స్ తయారీకి ఈ ముడి పదార్థాలన్నీ కూడా చాలాచాలా కీలకం. ఇంకా చెప్పాలంటే మిలిటరీ అప్లికేషన్ల దగ్గర్నుంచి కృత్రిమ మేధస్సు వరకు ఈ సెమీకండక్టర్లే ప్రధానం. దీంతో అమెరికా-చైనా వాణిజ్య సంబంధాలు ఒక్కసారిగా చెడినైట్టైంది. అంతకుముందు అమెరికా.. కొత్త తరం సాంకేతికతతోకూడిన చిప్‌ల తయారీలో వినియోగించే పరికరాలు, అత్యున్నత శ్రేణి మెమరీ చిప్స్, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల ఎగుమతుల్ని కఠినతరం చేసింది. గతంలోనూ వీటిపై నిషేధం విధించినా ఆ తర్వాత సడలించింది. మానవ సాయంతో నిమిత్తం లేకుండా స్వయంప్రతిపత్తితో పనిచేయగలిగిన ఆయుధాల తయారీలో ఈ చిప్‌లే కీలకం. వాటి విడిభాగాలు ప్రస్తుతం అమెరికా నుంచే చైనాకు పెద్ద ఎత్తున వెళ్తున్నాయి.

### ట్రంప్ రాకముందే..

అమెరికా నూతన అధ్యక్షుడిగా మరోసారి డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది జనవరిలో గద్దెనెక్కబోతున్నారు. ఈ క్రమంలో ట్రంప్ వచ్చిన తర్వాత అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలవుతుందన్న అంచనాలు నెలకొన్నాయి. కానీ ఇప్పుడే ఆ వాతావరణం ఏర్పడటం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. నిజానికి ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కంటే ఆ స్థానంలో ముందున్నది ట్రంపే. అప్పుడు ట్రంప్ దూకుడు.. చైనాతో పరస్పర సుంకాలకు దారితీసింది. కానీ బైడెన్ రాకతో పరిస్థితులు కొంత శాంతించాయి. అయినప్పటికీ గత మూడేండ్లలో అమెరికా-చైనా మధ్య ఈ రకమైన పోరు వస్తూపోతూనే ఉన్నది. ఇప్పుడది తీవ్రరూపం దాల్చగా.. ట్రంప్ రాకతో ఇంకెంత తీవ్రతను సంతరించుకుంటుందోనన్న ఆందోళనలు అంతటా వ్యాపిస్తున్నాయిప్పుడు. ఇక ట్రంప్ హయాంలో చైనా నుంచి అమెరికాకు పెద్ద ఎత్తున జరిగే ఎగుమతుల కట్టడే లక్ష్యంగా సుంకాల పెంపు జరిగింది. కానీ ఇప్పుడు చిప్ తయారీలో ఆధిపత్యం కేంద్రంగా నిర్ణయాలుంటున్నాయి. మొత్తానికి వచ్చే ఏడాది నుంచి సెమీకండక్టర్ ఇండస్ట్రీల్లో అలజడులు ఖాయమనే చెప్పవచ్చు.

### భారత్‌కు లాభమేనా?

అమెరికా-చైనా మధ్య చోటుచేసుకున్న ఈ ట్రేడ్ అండ్ టెక్ వార్.. భారత్‌కు లాభమేనా? అంటే అవుననే సమాధానాలే వస్తున్నాయి. ఇందుకు ట్రంప్ హయాంలో వచ్చిన అవకాశాల్నే గుర్తుచేస్తున్నారు. నాడు చైనాతో అమెరికా వాణిజ్యం పడిపోగా.. భారత్‌సహా మరికొన్ని దేశాలకు పెరిగింది. అమెరికాకు భారత్, వియత్నాం, మెక్సికో నుంచి ఆయా ఉత్పత్తుల ఎగుమతి పుంజుకున్నది. ఇప్పుడు కూడా అమెరికా సాయంతో సెమీకండక్టర్ ఇండస్ట్రీలో భారత్ నిలదొక్కుకోవచ్చన్న అంచనాలున్నాయి. నిజానికి అంతర్జాతీయంగా భారత్ ఎదుగుదలను చైనా అడ్డుకుంటున్నది. కానీ ఇదే సమయంలో భారత్‌పట్ల అమెరికా సానుకూల వైఖరిని ప్రదర్శిస్తున్నది. పైగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, డొనాల్డ్ ట్రంప్‌కు నడుమ మంచి స్నేహభావం ఉండటం కూడా ఇక్కడ కలిసొస్తుందని అంటున్నారు. భారత్ వంటి పెద్ద మార్కెట్‌ను వదులుకోవడం అమెరికాకు నష్టమేనని, కాబట్టి సాంకేతికంగా అగ్రరాజ్యం నుంచి సహకారం ఉంటుందనే ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే అమెరికా తాజా నిర్ణయం జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్ తదితర దేశాలనూ కొంత ఇబ్బంది పెడుతున్నది. దీంతో ఆసియా మార్కెట్‌లో అమెరికా-చైనా ట్రేడ్ వార్ గట్టిగానే ప్రకంపనల్ని సృష్టించేలా ఉన్నది.

# ఉమ్మడి ఖాతాలతో బోలెడు లాభాలు

# జాయింట్ అక్కౌంట్లతో ప్రయోజనాలు ఇవే



ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా తప్పనిసరి అయ్యింది. చదువు, ఉద్యోగం, వ్యాపారం.. ఇలా అన్ని అవసరాలకు కీలకంగా మారింది. ఆర్థిక లావాదేవీలు సక్రమంగా జరగడానికి బ్యాంకు ఖ్లాతా చాలా అవసరం. సాధారణంగా ఒకరికి ఒక ఖ్లాతా ఉంటుంది. అయితే ఇద్దరు, అంతకంటే ఎక్కువ మందికి కలిపి బ్యాంకులు జాయింట్ ఖాతాను కూడా అందజేస్తాయి. దీన్నే ఉమ్మడి ఖాతా అని కూడా పిలుస్తారు. ఉమ్మడి ఖాతాలను ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది దీన్ని ఉపయోగించుకోవచ్చు. ఇలాంటి ఉమ్మడి ఖాతాల వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బ్యాంకులలో జాయింట్ ఖాతాలను జీవిత భాగస్వామితో కలిసి లేదా పిల్లలతో కలిసి తెరవొచ్చు. స్నేహితులు, వ్యాపార భాగస్వాములతో ప్రారంభించవచ్చు. భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం జాయింట్ ఖాతాలో సభ్యుల సంఖ్యపై నిబంధనలు లేవు. అయితే కొన్ని బ్యాంకులు నలుగురికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. వీటిలో పొదుపు, కరెంట్, ఫిక్స్‌డ్ లేదా రికరింగ్ డిపాజిట్ ఖ్లాతాలు ఉంటాయి. ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) కూడా దేశంలోని పౌరులతో కలిసి ఉమ్మడి ఖాతాను తీసుకునే అవకాశం కూడా ఉంది. జాయింట్ ఖాతాను దానిలోని సభ్యులలో ఎవ్వరైనా నిర్వహించవచ్చు. ఒకరు మరణించిన తర్వాత మరొకరు దాన్ని కొనసాగించే అవకాశం ఉంటుంది. ఖాతాలోని ఏ లావాదేవీకైనా సభ్యులందరి సంతకం తప్పనిసరిగా కావాలి. అలాగే ఖాతాలోని సభ్యులందరూ తమ ఆధార్, పాన్, పాస్ పోర్టు లేదా ఓటరు గుర్తింపు కార్డులను అందజేయాలి. అదనపు భద్రత కోసం ఉమ్మడి ఖాతాకు నామినీకి కూడా నియమించుకోవచ్చు. ఉమ్మడి ఖాతాకు సంబంధించి అందరు సభ్యులకు సమానంగా బాధ్యతలు ఉంటాయి. ఖాతాలోని ఓవర్ డ్రాఫ్టులు, రుణాలు ఇతర వాటికి బాధ్యులుగా ఉంటారు. ఖాతాలోని డిపాజిట్ల ద్వారా వచ్చిన వడ్డీ ఆదాయాన్ని పన్ను విధించడం కోసం ప్రాథమిక ఖాతాదారుకు ఆపాదిస్తారు. సభ్యుల మధ్య ఏమైనా వివాదాలు ఏర్పడితే ఆ సమస్య పరిష్కారమయ్యే వరకూ ఖాతాను స్తంభించవచ్చు. అలాగే మూసివేయడానికి అందరి సమ్మతి అవసరం. ఉమ్మడి ఖ్లాతాను ప్రారంభించడం చాలా సులభం. ముందుగా బ్యాంకుకు వెళ్లి, జాయింట్ ఖాతా దరఖాస్తును పూర్తి చేయాలి. ఖాతాదారులందరి గుర్తింపు, చిరునామా రుజువు, లేటెస్ట్ పాస్ పోర్టు ఫోటోలను అందజేయాలి. ఖాతాను ఎవరు నిర్వహించాలో తెలిపే ఆపరేషన్ మోడ్ ను ఎంచుకోవాలి. ఆ బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా ఖాతాలో కనీస డిపాజిట్ చేయాలి. అనంతరం మీ ఉమ్మడి ఖాతా అమల్లోకి వస్తుంది. ఉమ్మడి ఖాతాలో సభ్యులందరూ సమష్టిగా నిర్ణయం తీసుకోవచ్చు. ఇవి వ్యక్తిగత ఖాతాల కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తాయి. డబ్బు ఆదా చేయడానికి ఉపయోగంగా ఉంటాయి. ఇద్దరి వ్యక్తుల మధ్య నిధులను బదిలీ చేయడానికి అనుకూలంగా ఉంటాయి. ఉమ్మడి పెట్టుబడులు, ఇతర ఆర్థిక కార్యకలాపాలను చాలా సులభంగా నిర్వర్తించగలం. కుటుంబంలోని సభ్యులందరూ కలిసి తీసుకుంటే కుటుంబ ఆర్థిక వ్యవహారాలను చాలా సలువుగా ట్రాక్ చేయగలిగే అవకాశం కలుగుతుంది.

# మరో సంచలనానికి సిద్ధమవుతున్న ముఖేష్


# అంబానీ కేవలం రూ.14,999 జియో ఎలక్ట్రిక్ స్కూటర్

భారతీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు తమదైన ముద్ర వేయడం ప్రారంభించాయి. పర్యావరణ హితం పట్ల అవగాహన పెగుతుండటంతో ల రికార్డు అమ్మకాలు పెరుగుతున్నాయి. ఎలక్ట్రిక్ స్కూటర్ లేదా మోటార్ సైకిల్, లేదా ఎలక్ట్రిక్ కార్ లేదా త్రీవీలర్ లేదా ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలు, ప్రజలు బ్యాటరీతో నడిచే వాహనాలను విస్తృతంగా కొనుగోలు చేస్తున్నారు. భారతీయ ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్ 2027 నాటికి 35-40 శాతం వద్ద వృద్ధి చెందుతుందని అంచనా. 2025 నాటికి భారతదేశంలో విక్రయాల వాల్యూమ్‌లు 3-4 మిలియన్ యూనిట్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు నిపుణులు. ప్రస్తుతం, భారతీయ మార్కెట్ ద్విచక్ర వాహనం, త్రీ-వీలర్ సెగ్మెంట్‌పై దృష్టి సారించింది. ఇది వాహన మార్కెట్లో 80 శాతం వాటాను కలిగి ఉంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల విక్రయంలో కంపెనీల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రముఖ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీకి చెందిన జియో కంపెనీ అత్యాధునిక చౌక ఎలక్ట్రిక్ టూ వీలర్‌ను తీసుకువచ్చేందుకు సన్నాహాలు పూర్తి చేస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అదీ కూడా రూ.14,999 ధరకు ఎలక్ట్రిక్ స్కూటర్‌ను అవిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్లు సోషల్ మీడియా కోడై కూస్తోంది. జియో తన కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను భారత్ మార్కెట్‌లో విడుదల చేస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఇది భారత మార్కెట్లో విప్లవాత్మక మార్పులకు సిద్ధమవుతోంది. ఈ స్కూటర్ ధర తోపాటు వాహన ఫీచర్లు, ఆన్‌లైన్ బుకింగ్ ప్రాసెస్‌తో సహా ఇతర సమాచారం మొత్తం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. జియో ప్రారంభంలో అందించిన చౌకైన ఫోన్ మాదిరి, స్కూటర్‌ను సైతం సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ స్కూటర్ ఆర్థికంగా మాత్రమే కాకుండా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి రూపొందించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై పూర్తిస్థాయి అధికారిక ప్రకటన రావల్సి ఉంది. జియో ఎలక్ట్రిక్ స్కూటర్‌లో అనేక ఆకర్షణీయమైన ఫీచర్స్ ఉంటాయంటున్నారు. దీనికి శక్తివంతమైన ఎలక్ట్రిక్ మోటారును అమర్చారని, ఇది అధిక వేగంతో దూసుకుపోవడానికి సహాయపడుతుందంటున్నారు. అంతే కాకుండా, జియో స్కూటర్‌లో లిథియం-అయాన్ బ్యాటరీ ఉంటుంది. ఇది ఒక్కసారి ఛార్జ్‌పై సుమారు 75 నుంచి 100 కి.మీల పరిధి వరకు ప్రయాణిస్తుంది. ఈ స్కూటర్ నగరాల్లో రోజువారీ




ప్రయాణానికి అనువుగా ఉంటుందని భావిస్తున్నారట. జియో ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ. 14,999 మొదలుకుని రూ. 17,000 మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో లభించే ఇతర ఎలక్ట్రిక్ స్కూటర్‌లతో పోలిస్తే జియో స్కూటర్ ధర చాలా తక్కువగా ఉండనుందని సోషల్ మీడియా వార్తలు గుప్పుమన్నాయి. ఈ సరసమైన ధర కారణంగా, ఈ స్కూటర్ ఆర్థికంగా మాత్రమే కాకుండా అత్యాధునిక సాంకేతికతనుఈ స్కూటర్ యువ కస్టమర్లకు, మొదటిసారి స్కూటర్ కొనుగోలు చేయాలనుకునేవారికి సదవకాశంగా భావిస్తున్నారు. ఈ స్కూటర్ గనక మార్కెట్‌లోకి వస్తే, మిగతా కంపెనీలకు గట్టి పోటీ ఇస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జియో స్కూటర్‌ను బుక్ చేసుకోవడానికి ఆసక్తి ఉన్న వినియోగదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందంటూ వార్తలు వచ్చాయి. నమోదు ప్రక్రియ పూర్తిగా ఉచితమని, దీనికి ఎటువంటి అదనపు ఛార్జీలు వసూలు చేయడం లేదని వైరల్ అవుతున్న ప్రకటనలో పేర్కొన్నారు. విజయవంతమైన రిజిస్ట్రేషన్ తర్వాత, కస్టమర్‌లు తమ స్కూటర్‌ను డెలివరీ చేయడానికి సమీపంలోని జియో స్టోర్‌లో చూపించగలిగే రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వడం జరుగుతుంది. ఈ జియో ఎలక్ట్రిక్ స్కూటర్ 2025 లో మార్కెట్‌లో విడుదల చేయవచ్చని భావిస్తున్నారు. అయితే, ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌కు సంబంధించి జియో కంపెనీ ఎలాంటి అధికారిక తేదీని ప్రకటించలేదు. అధికారిక సమాచారం అందుబాటులోకి వచ్చిన వెంటనే కస్టమర్‌లకు దీనిపై అప్‌డేట్ రావచ్చు..!!

# బీజేపీకే 'మహా' పీఠం




మహారాష్ట్ర ఎన్నికల్లో భారీ విజయం సాధించిన మహాయుతి కూటమి సీఎం అభ్యర్థిని ఖరారు చేసేందుకు చాలా రోజులే తీసుకున్నది. ఎట్టకేలకు ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ గద్దెనెక్కారు. చివరి నిమిషం దాకా సీఎం పదవి కోసం పట్టుబట్టిన ఏక్‌నాథ్ షిండే తన బెట్టు వీడి ఓ మెట్టు దిగి ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు సిద్ధపడ్డారు. రెండో ఉప ముఖ్యమంత్రి పదవిలో అజిత్ పవార్ యథావిధిగా ఒదిగిపోయారు. కూటమిలో అత్యధిక స్థానాలకు పోటీ చేసి సొంతంగా మెజారిటీ సాధించాలనుకొని రంగంలోకి దిగిన బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌కు కొద్ది దూరంలోనే ఆగిపోయింది. కేంద్రంలో మోదీ సర్కార్ లాగే ఇక్కడా బీజేపీకి మిత్రుల అవసరం తప్పనిసరైంది. అందుకే అత్యున్నత పదవిపై అంతగా మల్లగుల్లాలు పడాల్సి వచ్చింది. ఏదేమైనప్పటికీ కూటమి పక్షాల మెడలు వంచి ఫడ్నవీస్‌కు పట్టం కట్టించి తన పంతం నెగ్గించుకున్నది. దీంతో మహారాష్ట్ర మరోసారి పూర్తిగా బీజేపీ వశమైపోయిందని భావించవచ్చు. బీజేపీ అధినాయకత్వం తరఫున సీఎం ఎంపిక తతంగంలో పాల్గొన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 'డబుల్ ఇంజిన్ సర్కారు' ఏర్పడినట్టు వ్యాఖ్యానించడమే అందుకు ఓ సూచనగా భావించాలి. ఫలితాలు వెలువడిన తర్వాత పక్షం రోజుల పాటు సుదీర్ఘంగా సాగిన బేరసారాల ఫలితంగా ఏక్‌నాథ్ షిండే తన సీఎం అవతారాన్ని చాలించాల్సి వచ్చింది. శివసేనను చీల్చి బీజేపీని అధికారానికి చేరువగా తెచ్చినందుకు, రెండున్నరేండ్లు అధికారంలో కొనసాగడమే కాకుండా మరోసారి కూటమిని గెలుపుబాట పట్టించినందుకు తనకే మరోసారి సీఎం పదవి ఇవ్వాలనే వాదనపై బీజేపీని ఆయన ఒప్పించలేకపోయారు. అయితే, చివరి నిమిషం దాకా ఉత్కంఠ మాత్రం కలిగించారు. బీజేపీ నాయకత్వం ఆయనకు ఏయే హామీలిచ్చి దారికి తెచ్చుకుందో తెలియదు. రెండో స్థానంలో సర్దుకునేందుకు షిండే అంగీకరించక తప్పలేదు. దీనిని కేవలం ఒకటో స్థానం నుంచి రెండో స్థానంలోకి మారడంగా మాత్రమే చూడలేం. తాజా పరిణామాలను నిశితంగా గమనిస్తే షిండే రాజకీయ భవితవ్యం డోలాయమానంలో పడినట్టేనని చెప్పవచ్చు. ఆయన మరోసారి సీఎం అయ్యే అవకాశాలు ఇక లేనట్టేనని భావించాలి. పైగా షిండే వర్గం సంఖ్యాబలం కూడా బీజేపీని లొంగదీసుకునే స్థాయిలో లేకపోవడం గమనార్హం. ఒకవేళ షిండే వర్గం మద్దతు లేకపోయినా అజిత్ పవార్ వర్గం అండతో సర్కారు ఏర్పాటుచేసే అవకాశం బీజేపీకి ఉండనే ఉన్నది. నిన్న షిండే శివసేనను చీల్చినట్టుగానే రేపు బీజేపీ షిండే వర్గాన్నీ చీల్చి తన అధికారాన్ని పదిలం చేసుకున్నా ఎవరూ చేయగలిగింది ఏమీ లేదు. ఎందుకంటే సొంత ఎజెండాను అమలు చేసేందుకు పూర్తి అధికారం తనకే ఉండాలని ఆ పార్టీ కోరుకుంటుందనేది జగమెరిగిన సత్యం. దేశంలో అప్రతిహత ఆధిపత్యాన్ని కోరుకునే బీజేపీ షిండే వంటి ప్రాంతీయ పార్టీల నేతలను వాడుకొని ఆపై వదిలించుకుంటుంది. ఇది జగమెరిగిన సత్యం. థాక్రే కుటుంబానికి నమ్మకద్రోహం చేసిన షిండేను బీజేపీ ఎన్నటికీ విశ్వసించదు గాక విశ్వసించదు. పైకి కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటుండవచ్చు. కానీ, అంతిమంగా ప్రాంతీయ పార్టీలను లేకుండా చేయడం ఆ పార్టీ లక్ష్యమనేది గుర్తుంచుకోవాలి. మహారాష్ట్ర పరిణామాలు బీహార్ సీఎం నితీశ్ కుమార్ వంటివారికి కనువిప్పు కావాలి.

# గ్యాస్ట్రిక్ బెలూన్‌తో ఊబకాయానికి చెక్

**సిలికాన్ బెలూన్ తయారుచేసిన అమెరికా పరిశోధకులు**

**కడుపును నిండుగా ఉంచి.. తక్కువ తినేలా చేస్తుంది!**




న్యూయార్క్: ఊబకాయాన్ని తగ్గించేందుకు ఉపయోగపడే కొత్త గ్యాస్ట్రిక్ బెలూన్‌ను అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటీ)కి చెందిన పరిశోధకులు రూపొందించారు. సిలికాన్‌తో తయారుచేసిన ఈ బుడగను కడుపులోకి పంపించి, ఆహారం తక్కువ తినేలా చేయవచ్చు. తద్వారా శరీర బరువును అదుపులో ఉంచుకోవచ్చు. ఈ గ్యాస్ట్రిక్ బెలూన్‌కు సంబంధించిన వివరాలు 'డివైజ్' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఇప్పటివరకు ఉన్న గ్యాస్ట్రిక్ బెలూన్‌లను ఊబకాయుల కడుపులోకి పంపించి సెలైన్ నింపుతారు. దీంతో వారి కడుపు నిండుగా అనిపించి ఆహారం తక్కువ తీసుకుంటారు. అయితే, ఒకసారి ఈ బుడగ ఉన్నట్టు శరీరం అలవాటు చేసుకుంటే దీని సమర్థత తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో ఎంఐటీకి చెందిన ఇంజినీర్లు కొత్త డిజైన్‌తో గ్యాస్ట్రిక్ బెలూన్‌ను అభివృద్ధి చేశారు.

**కడుపు లోపల బెలూన్.. బయట పంప్**

సిలికాన్‌తో చేసిన ఈ బెలూన్‌ను కడుపులోకి పంపించిన తర్వాత ఆహారం తీసుకునే ముందు గాలి ఊదాలి. దీంతో తినే ఆహార పరిమాణం తగ్గుతుంది. తిన్న తర్వాత బెలూన్ నుంచి గాలి తీసేయాలి. ఇలా చేయడం వల్ల మిగతా గ్యాస్ట్రిక్ బెలూన్ల కంటే ఎక్కువగా కాలం ఈ బెలూన్ సమర్థంగా పని చేస్తుందని ఎంఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ జియోవన్ని ట్రావెర్సో తెలిపారు. నోటితో ఆహారం తీసుకోలేని వారికి ఫీడింగ్ ట్యూబ్‌ను కడుపులోకి పంపించినట్టుగానే ఈ గ్యాస్ట్రిక్ బెలూన్‌ను కూడా పంపిస్తారు. దీనికి అనుసంధానంగా బయట చర్మానికి ఒక చిన్న పంప్‌ను ఏర్పాటుచేస్తారు. దీని ద్వారా కడుపు లోపలి బెలూన్‌లోకి అవసరమైనప్పుడు గాలి పంపించొచ్చు లేదా తీసేయొచ్చు. ఈ బుడగను జంతువులపై ప్రయోగాలు జరపగా, అవి తినే ఆహారం 60 శాతం మేర తగ్గిపోయిందని తేలింది. ప్రస్తుత ఊబకాయ చికిత్సలు ఫలించని వారికి ప్రత్యామ్నాయంగా ఈ గ్యాస్ట్రిక్ బెలూన్‌ను వినియోగించవచ్చని పరిశోధకులు చెప్తున్నారు.

# దడపుట్టిస్తున్న బ్లీడింగ్ ఐ వైరస్ 15 రోజుల్లో 150 మంది మృతి



కాంగో, డిసెంబర్ 6: ప్రపంచ దేశాలు 'బ్లీడింగ్ ఐ వైరస్' మహమ్మారికి గజగజ వణకుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాను వేధిస్తున్న ఈ వైరస్ అక్కడి నైరుతి కాంగోలో తొలిసారి బయటపడింది. ఈ అంతుచిక్కని వ్యాధి కాంగోలోని క్వాంగో ప్రావిన్సులో మారణహోమాన్ని సృష్టిస్తుంది. కేవలం 15 రోజుల్లో దాదాపు 150 మందిని పొట్టనబెట్టుకుంది. దీంతో ఆ దేశ ఆరోగ్య అధికారులు హెల్త్ ఎమర్జెన్సీ జారీ చేశారు. నవంబర్ 10 నుంచి నవంబర్ 25 మధ్య కాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో ఈ మరణాలు సంభవించాయి. అంతుచిక్కని మరణాలను గల కారణాలను అన్వేషించడానికి రోగుల నుంచి నమూనాలు సేకరించేందుకు ఒక వైద్య బృందం పాంజీ హెల్త్ జోన్ చేరుకుంది. అక్కడి ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా ప్రకారం. దీని అనారోగ్య లక్షణాలు ఫ్లూని పోలి ఉన్నట్లు తెలిపారు. రోగుల్లో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, దగ్గు, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. దీనికి చికిత్స అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులు తమ ఇళ్లలోనే మృత్యువాత పడుతున్నారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఆరోగ్య అధికారులు సమస్యాత్మక ప్రదేశాల్లో జనాల అనారోగ్యంపై నిఘా ఉంచారు. ఇది అంటువ్యాధని, మృతదేహాల దరిదాపుల్లోకి కూడా ఎవ్వరూ రావొద్దంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడి ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి, వైద్య సామాగ్రిని సరఫరా చేయాలని ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా దేశీయ, విదేశీ భాగస్వాముల సహాయం కోరారు. రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. స్థానిక ఎపిడెమియాలజీ ప్రకారం, ఈ వ్యాధి మహిళలు, పిల్లలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొంది. మరణాల సంఖ్య వేగంగా పెరుగుతోందని, ఒక్క నవంబర్ 25వ తేదీన దాదాపు 67 మరణాలు నమోదైనట్లు అక్కడి ఆరోగ్య అధికారులు వెల్లడించారు. చైనా నుంచి శరవేగంగా ప్రపంచ దేశాలకు ప్రయాణించిన కోవిడ్ -19 వ్యాప్తితో కోట్లాది మంది ప్రాణాలు వదిలారు. కాంగోలో విజృంభిస్తున్న ఈ కొత్త వైరస్‌ను కట్టడి చేయకుంటే మరోమారు ప్రమదం ముంచుకొచ్చే అవకాశం ఉందని ప్రపంచదేశాలు ఆందోళన చెందుతున్నాయి.

# నట్స్, సీడ్స్‌లోనే కాదు విటమిన్ ఇ ఈ పండ్లు, కూరగాయల్లోనూ ఉంటుంది



మన శరీరానికి కావల్సిన అనేక రకాల విటమిన్లలో విటమిన్ ఇ కూడా ఒకటి. ఇది ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. కణాలను రక్షిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మన చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక విటమిన్ ఇ ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. అయితే విటమిన్ ఇ అనగానే మనకు పలు రకాల నట్స్, విత్తనాలు గుర్తుకు వస్తాయి. కానీ వాస్తవానికి విటమిన్ ఇ పలు రకాల పండ్లు, ఇతర కూరగాయల్లోనూ ఉంటుంది. అందువల్ల ధర పెట్టి మరీ నట్స్, సీడ్స్‌ను తింటేనే విటమిన్ ఇ లభిస్తుందని అనుకుంటే పొరపాటే. పలు రకాల పండ్లు, కూరగాయలను తినడం వల్ల కూడా మనం విటమిన్ ఇ ని పొందవచ్చు. దీంతో ధర కూడా తక్కువ అవుతుంది. ఇక విటమిన్ ఇ లభించే ఆ ఆహారాలను తినడం వల్ల మనకు పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

**పాలకూర..**

పాలకూరలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. అయితే దీంతోపాటు విటమిన్ ఇ కూడా ఇందులో ఎక్కువగానే ఉంటుంది. ఉడికించిన ఒక కప్పు పాలకూరను తింటే మనకు సుమారుగా 4 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. ఇది మనకు రోజుకు కావల్సిన విటమిన్ ఇ లో 25 శాతం. కనుక పాలకూరను తింటుంటే విటమిన్ ఇ ని పొందవచ్చు. ఒక మీడియం సైజ్ అవకాడోను తినడం వల్ల 4.2 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. అవకాడోను మీరు రోజూ తినే ఆహారంలో చేర్చుకుని తినవచ్చు. లేదా పలు ఇతర ఆహారాలపై ఈ ముక్కలను చల్లి కూడా తినవచ్చు. అవకాడోను తినడం వల్ల మనకు అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు సైతం లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి క్యాన్సర్ రాకుండా చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

**ఎరుపు క్యాప్సికమ్..**

ఎరుపు రంగు క్యాప్సికమ్‌ను మీరు చూసే ఉంటారు. అయితే ఈ క్యాప్సికం విటమిన్ ఇ కి పెట్టింది పేరు. ఒక కప్పు ఎరుపు రంగు క్యాప్సికమ్‌ను తినడం వల్ల సుమారుగా 1.9 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. అలాగే విటమిన్ సి కూడా ఈ వీటిలో ఉంటుంది. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తాయి. క్యాప్సికమ్‌ను మీరు రోజూ కూర లేదా సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. కివి పండ్లలో కేవలం విటమిన్ సి ఉంటుందని అనుకుంటారు. కానీ ఈ పండ్లలో విటమిన్ ఇ కూడా ఉంటుంది. ఒక కివి పండును తినడం వల్ల సుమారుగా 1.1 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. కివి పండ్లను స్నాక్స్ రూపంలో తినవచ్చు. లేదా పెరుగులో కలిపి తినవచ్చు. మరీ పుల్లగా ఉన్నాయని అనుకుంటే కాస్త చక్కెర లేదా తేనె చల్లి తినవచ్చు. కివి పండ్లను తినడం వల్ల కేవలం విటమిన్ ఇ మాత్రమే కాకుండా పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

**టమాటాలు..**

బ్రొకలిలోనూ విటమిన్ ఇ సమృద్ధిగా ఉంటుంది. ఒక కప్పు ఉడకబెట్టిన బ్రోకలిని తింటే సుమారుగా 2.3 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. బ్రోకలిని కాస్త పెనంపై వేయించి తినవచ్చు. లేదా నేరుగా కూడా తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటుంది. పైగా అనేక పోషకాలను అందిస్తుంది. టమాటాల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ ఇ కూడా ఎక్కువగానే ఉంటుంది. ముఖ్యంగా టమాటాలను ఎండలో ఎండబెట్టి అనంతరం తినాలి. ఇలాంటి టమాటాల్లో విటమిన్ ఇ శాతం పెరుగుతుంది. టమాటాలను ఇలా ఎండబెట్టి ఒక కప్పు మోతాదులో తింటే సుమారుగా 2.8 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. టమాటాలను రోజూ ఇలా ఏ రకంగా అయినా తీసుకోవచ్చు. దీంతో పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఇలా పలు రకాల పండ్లు, కూరగాయలను తినడం వల్ల కూడా మనకు విటమిన్ ఇ లభిస్తుంది.

# రాయబారమంటే అదొక్కటే కాదు



మహాభారతం అనగానే తెలుగువారికి ముందుగా శ్రీకృష్ణపరమాత్మ, కౌరవ పాండవులు, భగవద్గీత ఎలా యాదికి వస్తాయో.. శ్రీకృష్ణ రాయబారం కూడా అలాగే యాదికొస్తుంది. తెలుగు భాష మీద, తెలుగు పద్యాల మీద, తెలుగు పౌరాణిక సినిమాల మీద కాస్త పట్టు ఉన్నవారికి తిరుపతి వేంకట కవులు రాసిన 'పాండవోద్యోగ విజయములు'లోని పద్యాలు, అదిగో ద్వారక..శ్రీకృష్ణుని పడకసీను పద్యాలు వంటివి కూడా యాదికి వస్తాయి. ఇక శ్రీకృష్ణ రాయబారంలోని 'మామా సాత్యవతేయి పౌత్ర తమ్ముని కొడుకులు సగ పాలిమ్మనిరి అటుల యిష్టపడరేనియు అయిదూళ్లిమ్మనిరి అయిదుగురకు.. చెల్లియో చెల్లకో తమరు సేసిన యెగ్గులు సైచిరందరున్..' వంటి పద్యాలు గుర్తుకొస్తాయి. వేదవ్యాస భగవానుడు సంస్కృత భాష లో జయసంహిత పేరుతో మహాభారతాన్ని మొదట రాశారు. పంచమ వేదం అనదగిన మహాభారతం వేదవ్యాస మహర్షి రచన అన్నది ఎంత నిజమో.. మహాభారతంలోని సత్యవతీ సుతుడు సాత్యవతేయుడు కృష్ణద్వైపాయన వేద వ్యాసుడు అన్నది అంతే నిజం. కాబట్టి, వేద వ్యాసుని మహాభారతం రచన వాస్తవానికి అతి దగ్గరగా ఉంటుందని చెప్పవచ్చు. వ్యాస మహాభారతాన్ని చాలామంది కవులు వివిధ భాషల్లోకి అనువదించారు. మనం కవిత్రయంగా పిలుచుకు నే నన్నయ్య, తిక్కన, ఎర్రనలు తెలుగులో అనువదించారు. అంతేకాదు, దీని ఆధారంగా అనేక నాటకాలు, సినిమాలు వచ్చాయి. తెలుగులో మహాభారత వృత్తాంతం ఆధారంగా వచ్చిన అనేక సినిమాలు కథాపరంగా గాడి తప్పాయి. ముఖ్యంగా రాయబారాల విషయానికొస్తే శ్రీకృష్ణ రాయబారం ఒక్కటే మన సినిమాల్లో ఉంటుంది. నిజానికి వ్యాస మహాభారతంలో నాలుగు రాయబారాలు ఉంటా యి. కవిత్రయం రాసిన మహాభారతంలోనూ నాలుగు రాయబారాలుంటాయి. కానీ, శ్రీకృష్ణ రాయబారం మాత్రమే తెలుగునాట బాగా ప్రాచుర్యం పొందింది. అది తెలుగు నాటకాలు, సినిమాల ప్రభావమేనని చెప్పవచ్చు. ఇక మహాభారతంలోని రాయబారాల విష యానికొస్తే.. పాండవుల అరణ్యవాసం, అజ్ఞాత వాసం పూర్తయ్యాక విరాటరాజు ఉత్తర గోసంర క్షణ విషయంలో కౌరవులకు, అర్జునునికి నడుమ యుద్ధం జరుగుతుంది. ఆ యుద్ధంలో అర్జునుడి దే పైచెయ్యి అవుతుంది. కర్ణుడు కూడా ఓడిపోతా డు. ఆ తర్వాత విరాట మహారాజు, శ్రీకృష్ణుడు, ద్రుపదుడు, బలరాముడు, సాత్యకి, పాండవు లు, వారి హితులు ఒకచోట సమావేశమవుతారు. అప్పుడు పాండవుల రాజ్యం గురించి శ్రీకృష్ణుడు ప్రస్తావిస్తాడు. సమావేశంలోని అందరి ఆలోచనలను మన్నించి ద్రుపదుడు తన అగ్ర పురోహితుడిని కౌరవుల వద్దకు రాయబారిగా పంపుతాడు. ఇదే మొదటి రాయబారం. దీన్నే బ్రాహ్మ ణ రాయబారం అంటారు. హస్తినలో బ్రాహ్మణ రాయబారం జరుగుతుంది. పాండవుల అరణ్య, అజ్ఞాతవాసాలు పూర్తయ్యాయని, వారి రాజ్యం వారికివ్వాలనే అంశమే బ్రాహ్మణ రాయబారంలో ఉంటుంది. ఆ తర్వాత హస్తినలోనూ రాయబారం అంశం చర్చకు వస్తుంది. సంజయుడిని కౌరవులు తమ రాయబారిగా పంపుతారు. 'ఏదేమైనా యుద్ధం వద్దు. సుయోధనుడు ఎవరి మాట వినడు. మీరు రాజ్యాన్ని కోరవద్దు..' అన్నట్లు ఈ రాయబారం సాగుతుంది. అప్పుడు తానే కౌరవసభకు వస్తానని సంజయునితో శ్రీకృష్ణుడు చెబుతాడు. పాండవుల వద్ద నుంచి వచ్చిన సంజయుని మాటలు విని మొదట ధృతరాష్ట్రుడు భయపడతాడు. ఇక్కడే విదుర నీతులు ఉంటాయి. ఆ తర్వాత శ్రీకృష్ణ రాయబారం ఉంటుంది. ఇది మూడో రాయబారం. హస్తినకు వచ్చిన శ్రీకృష్ణుడిని ధృతరాష్ట్రుడు సాదరంగా స్వాగతం పలుకుతాడు. శ్రీకృష్ణుడు మరుసటి రోజు తను వచ్చిన విషయం చెప్పడానికి కౌరవసభకు వెళతాడు. అక్కడ జరిగిన చర్చే శ్రీకృష్ణుడిని బంధించే వరకు వెళ్తుంది. ఆ తర్వాత శకుని కుమారుడైన ఉలూకుని రాయబారం ఉంటుంది. ఇది నాలుగవ రాయబారం. ఇది తొడగొట్టు, మెడకొట్టు, పడగొట్టు అన్నట్లు ఉంటుంది. ఇలా మహాభారతంలో నాలుగు రాయబారాలు ఉంటాయి. ఈ నాలుగు రాయబారాలను నిశితంగా పరిశీలిస్తే, ఇవి సామదానభేదదండోపాయ ధర్మాలను కలిగి ఉంటా యి. ఓవైపు యుద్ధ సన్నాహాలు చేసుకుంటూనే కౌరవ, పాండవులు రాయబారాలను నడిపిస్తారు. ఒకసారి తెలుగు సాహిత్య చరిత్రను పరిశీలిస్తే కవిత్రయం అనువదించిన మహాభారతం, రకరకాల ప్రక్రియల్లో మహాభారతాలు రాసిన కవులు స్వేచ్ఛ పేరుతో అందులోని పాత్రల గుణగణాలను ఇష్టం వచ్చినట్లు మార్చేశారని చెప్పక తప్పదు. అలాగే వ్యాస భారతంలో లేని అనేక కట్టుకథలను కల్పించి రాశారు. ఇదెంత వరకు సమంజసం. ఉదాహరణకు నన్నయ్య, తిక్కన, ఎర్రనలు అంటే ఇష్టం ఉన్నవారు వారి భారతమే వాస్తవం అంటారు. అంతేతప్ప, వ్యాస భారతాన్ని పరిశీలించరు. అభిమానం హద్దులు దాటితే అవాస్తవమే వాస్తవం అవుతుంది. నేటి సినిమాల్లో జరుగుతున్నది అదే. కాబట్టి, ఇప్పటికైనా మన వేద పురాణేతిహాసాల మీద అభిమానం ఉన్న పండితులు వాస్తవాలను గ్రహించాలి. లేకుంటే రాముడుకు సీత ఏమవుతుంది? పంచ పాండవుల్లో అర్జునుడు ఉంటే బాగుంటుందా? కర్ణుడు ఉంటే బాగుంటుందా? అనే అర్థ రహిత చర్చలే అగ్రపీఠాన నిలుస్తాయి.

# ప్రపంచదేశాలు భాగ్యనగరం వైపు చూసేలా చేస్తామన్న సీఎం రేవంత్ ఇంతకు సర్కార్ యాక్షన్ ప్లాన్ ఏంటి



హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగానూ మారుస్తానంటున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందులో భాగంగానే రూ. 5,942 కోట్లు నిధులకు పరిపాలన అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. నార్త్ టు సౌత్.. సిటీలన్నీ సమస్యలకు కేరాఫ్ అడ్రస్. ఆర్థిక రాజధాని నుంచి మొదలుకుని దేశ రాజధాని వరకు నగరాలన్నీ నరకప్రాయమే. ఏ సిటీ చూసినా ఏమున్నది గర్వకారణమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కానీ హైదరాబాద్ నగరాన్ని మాత్రం అందరూ గర్వపడేలా తీర్చిదిద్దుతానన్నారు. ప్రపంచదేశాలు భాగ్యనగరం వైపు చూసేలా అంతర్జాతీయ నగరంగా మారుస్తానన్నారు. ఇంతకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ ఏంటి గ్రేటర్ హైదరాబాద్‌ను గ్రేటెస్ట్‌గా ఎలా మారుస్తారు ఏ దేశమైనా హైదరాబాద్‌ను ఓ రోల్ మోడల్‌గా తీసుకోవాలంటోంది అధికార కాంగ్రెస్ ప్రభుత్వం. హైదరాబాద్‌ని అంతర్జాతీయ నగరంగా మార్చడమే ధ్యేయంగా ముందుకెళ్తోంది. అందులోభాగంగానే.. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ ప్రాజెక్టులో భాగంగా పలు ఫ్లై ఓవర్ల నిర్మాణాలు, రోడ్ల విస్తరణకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. 5,942 కోట్ల రూపాయల నిధులకు పరిపాలన అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే టెండర్లు పిలిచి ఈ నిధులతో పనులను చేపట్టనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరు జోన్లలో 5 ప్యాకేజీల కింద పనులను చేపట్టనున్నారు. అందులో భాగంగా సికింద్రాబాద్ జోన్‌లోని ఏవోసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం కోసం అత్యధికంగా 940 కోట్ల రూపాయలు విడుదలకు అనుమతులు ఇచ్చింది ప్రభుత్వం. శేరిలింగంపల్లి జోన్‌లో ఖాజాగూడ, ఐఐటీ జంక్షన్, విప్రో జంక్షన్ల అభివృద్ధికి రూ. 837 కోట్లు, మియాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్డు వరకు ఆరు వరుసల ఫ్లైఓవర్, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగానూ మారుస్తానంటున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందులో భాగంగానే రూ. 5,942 కోట్లు నిధులకు పరిపాలన అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. నార్త్ టు సౌత్.. సిటీలన్నీ సమస్యలకు కేరాఫ్ అడ్రస్. ఆర్థిక రాజధాని నుంచి మొదలుకుని దేశ రాజధాని వరకు నగరాలన్నీ నరకప్రాయమే. ఏ సిటీ చూసినా ఏమున్నది గర్వకారణమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కానీ హైదరాబాద్ నగరాన్ని మాత్రం అందరూ గర్వపడేలా తీర్చిదిద్దుతానన్నారు. ప్రపంచదేశాలు భాగ్యనగరం వైపు చూసేలా అంతర్జాతీయ నగరంగా మారుస్తానన్నారు. ఇంతకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ ఏంటి గ్రేటర్ హైదరాబాద్‌ను గ్రేటెస్ట్‌గా ఎలా మారుస్తారు ఏ దేశమైనా హైదరాబాద్‌ను ఓ రోల్ మోడల్‌గా లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వైపు మూడు వరుసలతో అండర్ పాస్ నిర్మాణానికి రూ.530 కోట్లు విడుదల చేసింది. ఇటు ఖైరతాబాద్ జోన్ పరిధిలో రేతిబౌలి నుంచి నానల్ నగర్ జంక్షన్ వరకు మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.398 కోట్లు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగానూ మారుస్తానంటున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందులో భాగంగానే ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకొస్తామన్నారు. ప్రస్తుతం నగరంలో తిరుగుతున్న డీజిల్ బస్సులు, ఆటోలను ఔటర్ రింగు రోడ్డు అవతలికి పరిమితం చేస్తామని తెలిపారు. రానున్న రెండేళ్లలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మొత్తంగా మరికొన్ని సంవత్సరాల్లో నయా హైదరాబాద్‌ను చూస్తారంటున్నారు సీఎం రేవంత్. అన్నివిధాలా అభివృద్ధి చేస్తూ ప్రపంచదేశాలు హైదరాబాద్‌వైపు చూసేలా చేస్తామంటున్నారు.

# అదిరే ఫీచర్లతో గ్రాండ్ విటారా నయా వెర్షన్.. ధర ఎంతో తెలిస్తే షాక్










భారతదేశంలో చాలా ఏళ్లుగా మారుతీ సుజుకీ కార్ల కొనుగోలుకు ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతూ ఉన్నారు. ముఖ్యంగా బడ్జెట్ ధరల్లో ఫ్యామిలీ కార్లు అందించే మారుతీ కంపెనీను మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఆదరిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఇటీవల మారుతీ సుజుకీ తన గ్రాండ్ విటారీ 2025ను మార్కెట్‌లోకి రిలీజ్ చేసింది. సూపర్ ఫీచర్స్‌తో పాటు మధ్యతరగతి ప్రజలకు అనువుగా ఉండే ధరతో ఈ కారును లాంచ్ చేశారు. ఈ నేపథ్యంలో మారుతీ సుజుకీ నయా కారు గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. 2025 గ్రాండ్ విటారా భారతదేశంలో ఇటీవల లాంచ్ చేశారు. ఈ కారు ప్రారంభ ధర రూ. 11.42 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ కొత్త మోడల్ మెరుగైన ప్రామాణిక భద్రతా ఫీచర్లతో పాటు అధునాతన ఫీచర్లతో ఆకట్టుకుంటుంది.

2025 గ్రాండ్ విటారా భారతదేశంలో ఇటీవల లాంచ్ చేశారు. ఈ కారు ప్రారంభ ధర రూ. 11.42 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ కొత్త మోడల్ మెరుగైన ప్రామాణిక భద్రతా ఫీచర్లతో పాటు అధునాతన ఫీచర్లతో ఆకట్టుకుంటుంది.

1 / 5

గ్రాండ్ విటారా తాజా అప్‌డేట్ ఇటీవల టయోటా చేసిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌కు చేసిన అప్‌డేట్‌లకు అనుగుణంగా చేశారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

గ్రాండ్ విటారా తాజా అప్‌డేట్ ఇటీవల టయోటా చేసిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌కు చేసిన అప్‌డేట్‌లకు అనుగుణంగా చేశారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

2 / 5

ముఖ్యంగా మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా 2025 అప్‌డేట్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో భద్రతకు ప్రయాణికుల తగిన ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కాంపాక్ట్ ఎస్‌యూవీలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భద్రతా కిట్ల జాబితాకు యాడ్ చేశారు. వీటిలో ఈఎస్‌పీ, హిల్-అసిస్ట్, డిస్క్ బ్రేక్లు, ఈబీడీ, ఐఎస్ఓ ఫిక్స్ ఉన్నాయి.

ముఖ్యంగా మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా 2025 అప్‌డేట్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో భద్రతకు ప్రయాణికుల తగిన ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కాంపాక్ట్ ఎస్‌యూవీలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భద్రతా కిట్ల జాబితాకు యాడ్ చేశారు. వీటిలో ఈఎస్‌పీ, హిల్-అసిస్ట్, డిస్క్ బ్రేక్లు, ఈబీడీ, ఐఎస్ఓ ఫిక్స్ ఉన్నాయి.

3 / 5

2025 మారుతి సుజుకి గ్రాండ్ విటారా కారను కొత్త డెల్టా ప్లస్ స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. ఈ వేరియంట్ ధర రూ. 16.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఇవి ఎస్‌యూవీకు సంబంధించిన జీటాం, ఆల్ఫాం, జీటాం (ఓ), ఆల్ఫాం (ఓ) స్టాంగ్ హైబ్రిడ్ లైనప్‌లో చేరాయి.



2025 మారుతి సుజుకి గ్రాండ్ విటారా కారను కొత్త డెల్టా ప్లస్ స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. ఈ వేరియంట్ ధర రూ. 16.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఇవి ఎస్‌యూవీకు సంబంధించిన జీటాం, ఆల్ఫాం, జీటాం (ఓ), ఆల్ఫాం (ఓ) స్టాంగ్ హైబ్రిడ్ లైనప్‌లో చేరాయి.

4 / 5

మారుతి సుజుకి గ్రాండ్ విటారా నయా వేరియంట్లలో సన్రూఫ్ ఇప్పుడు అందుబాటులో ఉంది. ఈ అప్‌డేట్‌తో వచ్చిన ఇతర లక్షణాలను పరిగణలోకి తీసుకుంటే 8 వే పవర్ అడ్జస్టబుల్ డ్రైవర్ సీటు, ఏటీ వేరియంట్లలో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, క్యాబిన్ ఎయిర్ ప్యూరిఫైయర్, ఎల్ఈడీ క్యాబిన్ ల్యాంప్‌లతో పాటు బ్యాక్ డోర్ సన్ షేడ్లు ఉన్నాయి.

మారుతి సుజుకి గ్రాండ్ విటారా నయా వేరియంట్లలో సన్రూఫ్ ఇప్పుడు అందుబాటులో ఉంది. ఈ అప్‌డేట్‌తో వచ్చిన ఇతర లక్షణాలను పరిగణలోకి తీసుకుంటే 8 వే పవర్ అడ్జస్టబుల్ డ్రైవర్ సీటు, ఏటీ వేరియంట్లలో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, క్యాబిన్ ఎయిర్ ప్యూరిఫైయర్, ఎల్ఈడీ క్యాబిన్ ల్యాంప్‌లతో పాటు బ్యాక్ డోర్ సన్ షేడ్లు ఉన్నాయి.

# అపార్టుమెంటులో ఉంటే జీఎస్టీ కట్టాలా.. నిబంధనలు ఏమి చెబుతున్నాయంటే..?

దేశంలోని ప్రతి ఒక్కరికీ సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జీఎస్టీ) గురించి తెలిసిందే. వినియోగదారులందరూ కేంద్రం విధించిన ఈ పరోక్ష పన్నును చెల్లిస్తూ ఉంటారు. దీని ద్వారా విడివిడిగా ఉన్న పన్నులను ఒకే రూపంలోకి తీసుకువచ్చారు. వస్తువులు కొనుగోలు చేసినప్పుడు, వివిధ సేవలు పొందినప్పుడు వాటికి ధరకు అదనంగా జీఎస్టీ చెల్లించాలి. అయితే అపార్టుమెంట్ నిర్వహణ మొత్తం పరిమితి దాటితే కూడా జీఎస్టీ కట్టాల్సి ఉంది. ఆ నిబంధనలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఒక హౌసింగ్ సొసైటీ వార్షిక టర్నోవర్ రూ.20 లక్షలు దాటితే, వ్యక్తిగతంగా ఫ్లాట్ యజమాని నెలకు రూ.7500 కంటే ఎక్కువ నిర్వహణ వెచ్చిస్తుంటే జీఎస్టీ నిబంధనలు వర్తిస్తాయి. దాని ప్రకారం సుమారు 18 శాతం జీఎస్టీ కట్టాలి. దీని వల్ల ఫ్లాట్ యజమానుల ఖర్చులు మరింత పెరుగుతాయని, ఆర్థిక భారంగా మారతాయని చెబుతున్నారు. జనవరి 2018లో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 25వ సమావేశంలో హౌసింగ్ సొసైటీలకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకున్నారు. ఫ్లాట్ నిర్వహణ చార్జీల మినహాయింపు పరిమితిని నెలకు రూ.5 వేల నుంచి రూ.7500కు పెంచారు. ఉదాహరణకు ఫ్లాట్ నిర్వహణ కోసం నెలకు రూ.9 వేలు చెల్లిస్తుంటే, మీ సొసైటీ వార్షిక టర్నోవర్ రూ.20 లక్షల కంటే ఎక్కువ ఉంటే మీకు జీఎస్టీ వర్తిస్తుంది. అదనంగా రూ.1,620 జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. దాని వల్ల మీ నెలవారీ ఫ్లాట్ ఖర్చు సుమారు రూ.10, 620 అవుతుంది. జీఎస్టీ విధింపుపై అపార్టుమెంటు నివాసితుల్లో కొంత అయోమయం నెలకొంది. దీంతో ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ప్రెస్ రిలేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ కార్యాలయం స్పష్టత నిచ్చింది. దాని ప్రకారం.. ఒక ఆర్థిక సంవత్సరంలో ఆర్ డబ్ల్యూఏ మొత్తం



టర్నోవర్ రూ.20 లక్షలు దాటకుండా, అదే సమయంలో ఒక్కో సభ్యుడి మెయింటినెన్స్ చార్జీలు నెలకు రూ.7500 కన్నా తక్కువగా ఉంటే జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం. ఆ మొత్తం దాటితే మాత్రం తప్పకుండా కట్టాల్సి ఉంటుంది. అపార్టుమెంట్లు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు (ఆర్ డబ్ల్యూఏ)లో రెండు కంటే ఎక్కువ ఫ్లాట్లు కలిగిన వారికి కూడా కొన్ని నిబంధనలు అమలవుతాయి. వీరికి పన్నును ఎలా లెక్కించాలనే దానిపై కూడా క్లారిటీ లభించింది. ఈ సందర్భాల్లో ప్రతి సభ్యుడికి నెలకు రూ.7500 గరిష్ట పరిమితిని అతడి యాజమాన్యంలోని ప్రతి రెసిడెన్షియల్ అపార్టుమెంట్ కు విడిగా వర్తింపజేస్తారు. క్షాగా.. నివాసితులు ముందుగా అపార్టుమెంటు లేదా ఆర్ డబ్ల్యూఏని జీఎస్టీ కింద నమోదు చేశారో, లేదో తెలుసుకోవాలి. వారి హౌసింగ్ సొసైటీ వార్షిక టర్నోవర్ లెక్కలను గమనించాలి. ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ ప్రయోజనాలను నివాసితులను అందించవచ్చో లేదో చర్చించాలి.

# ఆ బ్యాంకుల్లో ఎఫ్‌డీతో అధిక ఆదాయం.. నమ్మలేని వడ్డీ రేటు ఇదే..!



ప్రజలకు నమ్మకమైన పెట్టుబడి మార్గాలలో ఫిక్స్ డ్ డిపాజిట్లదే (ఎఫ్ డీలు) ఎప్పుడూ అగ్రస్థానం. వివిధ బ్యాంకులు అందించే ఎఫ్ డీలపై ఎప్పుడూ ఆసక్తి చూపిస్తారు. వివాహం, చదువు, భవిష్యత్తు అవసరాల కోసం ఈ పథకాలతో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఆధునిక కాలంలో స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్ తదితర ఎన్నో పెట్టుబడి పథకాలు అందుబాటులోకి వచ్చాయి. అయినా ఎఫ్ డీలపైనే ప్రజలకు నమ్మకం ఎక్కువ. అయితే ఇటీవల రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపోరేటును తగ్గించడంతో అన్ని బ్యాంకులు తమ వడ్డీరేట్లను కిందకు దించాయి. దీంతో ఎఫ్ డీలపై కూడా వడ్డీరేటు తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో రూ.3 కోట్ల డిపాజిట్లపై హెచ్ డీఎఫ్ సీ, ఐసీఐసీఐ, ఎస్ బీఐ అందిస్తున్నవడ్డీరేటు వివరాలు ఇలా ఉన్నాయి. నిర్ణీత కాలానికి వడ్డీతో సహా అసలు తీసుకునే అవకాశమున్న ఫిక్స్ డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లు ఎక్కువ ఆధారపడతారు. వాటి నుంచి వచ్చే వడ్డీరేటు లెక్కించుకుని, ఎక్కువ ఇచ్చే బ్యాంకులో డబ్బులను ఇన్వెస్ట్ చేస్తారు. కాగా.. రూ.3 కోట్ల డిపాజిట్లపై కాలపరిమితి ఆధారంగా హెచ్ డీఎఫ్ సీ బ్యాంకులో 7.75 శాతం, ఐసీఐసీఐలో 7.85 శాతం, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 7.50 శాతం వడ్డీని అందిస్తున్నారు. ఆ వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

హెచ్ డీఎఫ్ సీ

ఏడు రోజుల నుంచి 14 రోజుల వరకూ సాధారణ ప్రజలకు 3 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం వడ్డీ అందిస్తున్నారు.

ఏడాది నుంచి 15 నెలల కంటే తక్కు కాలపరిమితి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 6.60 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.10 శాతం.

రెండేళ్ల నుంచి 2 ఏళ్ల 11 నెలల కన్నా తక్కువ సమయంలో సాధారణ ప్రజలకు 7 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం.

మూడేళ్ల నుంచి నాలుగేళ్ల ఏడు నెలల కంటే తక్కువ కాలపరిమితికి సాధారణ ప్రజలకు 7 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం.

ఐదేళ్ల ఒక్క రోజు నుంచి పదేళ్ల వరకూ సాధారణ ప్రజలకు 7 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం.

స్టేట్ బ్యాంకు

ఏడు రోజుల నుంచి 45 రోజుల వరకూ సాధారణ ప్రజలకు 3.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 4 శాతం వడ్డీ అందిస్తారు.

ఏడాది నుంచి రెండేళ్ల కంటే తక్కువ కాలపరిమితికి సాధారణ ప్రజలకు 6.70 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.20 శాతం.

రెండేళ్ల నుంచి మూడేళ్ల కంటే తక్కువ సమయం డిపాజిట్లపై 6.90 శాతం, 7.40 శాతం

మూడేళ్ల నుంచి ఐదేళ్ల డిపాజిట్లపై 6.75 శాతం, 7.25 శాతం.

ఐదేళ్ల నుంచి పదేళ్ల వరకూ సాధారణ ప్రజలకు 6.50 శాతం, సినియర్ సిటిజన్లకు7.50 శాతం వడ్డీ ఇస్తారు.

ఐసీఐసీఐ

ఏడు నుంచి 29 రోజుల వరకూ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం.

ఏడాది నుంచి 15 నెలల కంటే తక్కువ సమయానికి 6.70 శాతం, 7.20 శాతం.

18 నెలల నుంచి రెండేళ్ల వరకూ 7.25 శాతం, 7.75 శాతం.

రెండేళ్ల ఒక్క రోజు నుంచి ఐదు సంవత్సరాల వరకూ 7 శాతం, 7.50 శాతం.

ఐదేళ్ల నుంచి పదేళ్ల వరకూ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 6.90 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.40 శాతం వడ్డీ అందిస్తారు.

# డీజిల్‌కు తగ్గిన డిమాండ్.. మందగించిన దేశ ఆర్థికం?

## నాలుగేండ్ల కనిష్ఠానికి వినియోగపు వృద్ధి



ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో దేశీయంగా డీజిల్‌కు డిమాండ్ పెద్ద గా పెరిగిన దాఖలాలు లేవు. దేశ ఆర్థిక కార్యకలాపాల అంచనా సూచికల్లో ఒకటిగా ఉన్న డీజిల్ వినియోగం వృద్ధి.. ఏకంగా నాలుగేండ్ల కనిష్ఠానికి క్షీణించడం గమనార్హం. 2020-21 తర్వాత గడిచిన ఏడాది కాలమే డీజిల్ వినియోగం కేవలం 2 శాతం పెరిగి 91.4 మిలియన్ టన్నులకు పరిమితమైనట్టు కేంద్ర చమురు మంత్రిత్వ శాఖకు చెందిన పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ (పీపీఏసీ) తాజాగా తెలియజేసింది. ఇది 2023-24తో పోల్చితే 4.3 శాతం, 2022-23తో చూస్తే 12.1 శాతం తక్కువ కావడం మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు.


**ఇదీ సంగతి..**

దేశీయంగా చమురు వినియోగంలో డీజిల్ వాటా దాదాపు 40 శాతం. భారీ ట్రక్కులు, లారీలు.. పెద్ద పెద్ద యంత్రాలు నడిచేది ఇప్పటికీ డీజిల్‌తోనే. దీంతో డీజిల్ వినియోగంలో స్వల్ప పెరుగుదల.. దేశంలో దిగజారుతున్న తయారీ, పడిపోతున్న రవాణా కార్యకలాపాలకు నిదర్శనంగా నిలుస్తున్నదని మెజారిటీ మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నిజానికి విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ) వినియోగం భారత్‌లో ఏటేటా పెరుగుతూపోతున్నది. కానీ ఈవీలు ఎక్కువగా ద్విచక్ర వాహనాలు, కార్ల విభాగానికే పరిమితమవుతున్నాయి. దీనికి తగ్గట్టు ఇప్పటికీ దేశంలో వస్తూత్పత్తులు, ఇతరత్రా రవాణాకు చిన్నవైనా.. పెద్దవైనా నాలుగింటా మూడొంతులు ఇంకా డీజిల్ ఆధారిత వాహనాలనే వాడుతున్నామని పరిశ్రమ వర్గాలు సైతం చెప్తున్నాయి. సాధారణంగా పెరుగుతున్న జనాభా, దానికి అనుగుణంగా విస్తరిస్తున్న మార్కెట్ అవసరాల దృష్ట్యా డీజిల్ వాడకం కూడా పెరగాలి. అయితే ఇందుకు భిన్నంగా వాస్తవ గణాంకాలుండటం.. దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనానికి సంకేతాలేనన్న అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.

**తగ్గిన నాఫ్తా డిమాండ్**

పరిశ్రమల్లో వాడే నాఫ్తా వినియోగం కూడా గత ఆర్థిక సంవత్సరం అంతకుముందుతో పోల్చితే 4.8 దిగజారి 13.15 మిలియన్ టన్నులుగానే ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది. ఫ్యూయెల్ ఆయిల్ వాడకం సైతం దాదాపు 1 శాతం క్షీణించి 6.45 మిలియన్ టన్నులుగానే ఉన్నది. అలాగే రోడ్ల నిర్మాణంలో వాడే బిటుమెన్ వినియోగం 5.4 శాతం తగ్గి 8.33 మిలియన్ టన్నులుగా ఉన్నది. అయితే గత ఆర్థిక సంవత్సరం దేశీయంగా పెట్రోల్ వాడకం 7.5 శాతం పెరిగి 40 మిలియన్ టన్నులను తాకింది. ఎల్‌పీజీ డిమాండ్ కూడా 5.6 శాతం ఎగిసి 31.32 మిలియన్ టన్నులకు చేరింది. విమానాల్లో జెట్ ఇంధన వాడకం 9 శాతం ఎగబాకి 9 మిలియన్ టన్నులుగా నమోదైంది. పెట్రోలియం కోక్ డిమాండ్ 8.6 శాతం పెరిగితే, లూబ్రికెంట్స్, గ్రీజులు 12.3 శాతం ఆదరణను చూశాయి. మొత్తంగా డీజిల్ దెబ్బకు గత ఆర్థిక సంవత్సరం చమురు వినియోగ వృద్ధి కరోనా విజృంభించిన 2019-20, 2020-21ని మినహాయిస్తే దశాబ్దం కనిష్ఠానికే పతనమైనట్టు చెప్పుకోవచ్చు..

## కొత్త టోల్ పాలసీ విధానంపై కీలక ప్రకటన చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ..!




కొత్త టోల్ పాలసీ విధానంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ ప్రభుత్వం తీసుకురాబోతున్న కొత్త టోల్‌తో ఇబ్బందులన్నీ తొలగిపోతాయన్నారు. కొత్తగా ప్రవేశపెట్టబోతున్న టోల్ విధానంలో శాటిలైట్ ట్రాకింగ్, వెహికిల్ నంబర్ ప్లేట్ గుర్తింపు తదితర సాంకేతికను సైతం ఉపయోగించనున్నట్లు ప్రకటించారు. దాంతో నేరుగా బ్యాంకు ఖాతా నుంచి టోల్ మొత్తం డెబిట్ అవుతుందని.. ఇక మాన్యువల్‌గా టోల్ వసూలు చేయాల్సిన అవసరం ఉండదన్నారు. ముంబయి దాదర్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలోనే దేశవ్యాప్తంగా టోల్ బూత్‌లను తొలగిస్తామని పునరుద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం కొత్త టోల్ విధానంపై పనిచేస్తోందని, ఇది త్వరలో అమలు చేయబడుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం వివరాలన్నీ ఇప్పుడే చెప్పలేనని.. మరో 15 రోజుల్లో కొత్త టోల్ పాలసీని ప్రకటించనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత టోల్ సిస్టమ్‌పై ఫిర్యాదులు ఉండవచ్చన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంబయి-గోవా హైవే నిర్మాణ పనులు జూన్ వరకు పూర్తవుతాయన్నారు. ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్న హైవే ఇదని.. పనులు పూర్తయితే ప్రజలకు, కొంకణ్ వైపు వెళ్లేవారికి ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. దేశ మౌలిక సదుపాయాల మాట్లాడుతూ రాబోయే రెండేళ్లలో భారత రోడ్లు మెరుగ్గా మారుతాయని గడ్కరీ పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో హైవేలు, రోడ్‌నెట్‌వర్క్ మెరుగవడం చాలా కీలకమని.. ఈ దిశగా ప్రభుత్వం వేగంగా పని చేస్తుందన్నారు. ముంబయి-గోవా మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారి ఈ రెండు ప్రదేశాల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. కొంకణ్ ప్రాంతంలో అభివృద్ధి వేగానికి కొత్త ఊపునిస్తుందని.. చాలా కాలంగా అసంపూర్తిగా ఉన్న ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంలో అనేక అడ్డంకులు ఎదురయ్యాయన్నారు. జూన్ నాటికి రోడ్డు నిర్మాణ పనులు వందశాతం పూర్తి చేస్తామన్నారు. భూసేకరణ, కోర్టు కేసులు, పరిహారం సంబంధిత సమస్యలపై వివాదాల కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయన్నారు. ప్రస్తుతం, వివాదాలన్నీ పరిష్కారమయ్యాయని.. పనులు ఊపందుకున్నాయన్నారు. దేశ మౌలిక సదుపాయాలలో ఉన్న సవాళ్లపై స్పందిస్తూ.. ఢిల్లీ-జైపూర్, ముంబయి-గోవా వంటి హైవేలు ఇప్పటికీ రోడ్లు రహదారులశాఖకు 'బ్లాక్ స్పాట్స్'గా పేర్కొన్నారు. నిజాలు చెబితే ప్రజలు నమ్మకపోవచ్చునని వ్యాఖ్యానించారు.

## స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు.. 76వేలు దాటిన సెన్సెక్స్..



భారత స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు కొనసాగింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాలు.. చైనా-అమెరికా వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. తాజాగా ట్రంప్ సుంకాల అమలను మూడునెలలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో మార్కెట్లలో సందడి కనిపించింది. దాదాపు మూడురోజుల తర్వాత మంగళవారం మార్కెట్లు మొదటి నుంచి చివరకు వరకు లాభాల్లో ట్రేడయ్యాయి. చాలారోజుల తర్వాత సెన్సెక్స్ మళ్లీ 76వేల మార్క్‌ని దాటింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 75,157.26 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. మార్కెట్ మొదలైన ప్రారంభమైన కొద్దిసేపట్లోనే సెన్సెక్స్ దాదాపు 1600 వరకు పెరిగింది. ఇంట్రాడేలో 76,435.07 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,907.63 పాయింట్ల వరకు చేరింది. చివరకు 1,577.63 పాయింట్ల లాభంతో 76,734.89 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 500 పాయింట్లు పెరిగి 23,328.55 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి మూడు శాతం పెరిగాయి. రియల్టీ ఇండెక్స్ ఐదుశాతానికిపైగా పెరగడంతో అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ నిఫ్టీలో భారీగా లాభాలను ఆర్జించగా.. హెచ్‌యూఎల్, ఐటీసీ నష్టపోయాయి.

## రోజురోజుకు పెరుగుతున వేడి..!

## ఏసీ, కూలర్లకు భారీగా డిమాండ్..!



వేసవిలో కన్స్యూమర్ డ్యూరబుల్ కంపెనీల అమ్మకాలు పెరుగుతున్నాయి. గతేడాది భారీగా ఉష్ణోగ్రతలు నమోదైన నేపథ్యంలో అమ్మకాలు పెరిగాయి. ఈ సంవత్సరం సైతం వేడి పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేశారు. దాంతో ఈ ఏడాది ఏసీలు 30 నుంచి35 శాతం, కూలర్లు 10శాతం, రిఫ్రిజిరేటర్ల అమ్మకాలు పది నుంచి 15శాతం వృద్ధి నమోదవుతుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల వడ్డీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. దాంతో కూడా అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. గత సంవత్సరం లాగే.. ఈ ఏడాది వేసవికాలంలో వేడిగా ఉంటుందని గోద్రేజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్ బిజినెస్ హెడ్, ఈవీపీ కమల్ నంది తెలిపారు. ఈ క్రమంలో ఏసీలు, రిఫ్రిజిరేటర్లకు డిమాండ్ పెరుగుతోన్నది. వేసవిలో ముఖ్యంగా ఏసీలకు డిమాండ్ ఉన్నత వర్గాలకే పరిమితం కాకుండా.. అన్ని తరగతుల్లోనూ పెరుగుతున్నది. ఏసీ పరిశ్రమ 30 నుంచి 35శాతం, రిఫ్రిజిరేటర్లలో 10 నుంచి 15 శాతం వృద్ధిని నమోదు చేసింది. రాబోయే వేసవి కాలంలో ఏసీ అమ్మకాలలో 50 నుంచి 70 శాతం వాల్యూమ్ వృద్ధిని, రిఫ్రిజిరేటర్లలో 25 నుంచి 30 శాతం వాల్యూమ్ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హైయర్ అప్లయెన్స్ ఇండియా అధ్యక్షుడు ఎన్ఎస్ సతీశ్ పేర్కొన్నారు. వేసవిలో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయిలో ఉండడంతో శతలీకరణ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందన్నారు. వినియోగదారులు సమర్థవంతమైన, స్మార్ట్, అనుకూలమైన, అధిక నాణ్యత గల ఉత్పత్తులను డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 6 శాతం తగ్గిందని కమల్ నంది తెలిపారు. దిగుమతి చేసుకుంటున్న ముడి సరుకు, దేశీయ మార్కెట్ నుంచి సేకరించిన వస్తువుల ధర పెరుగుదల కారణంగా ఇన్‌పుట్ ఖర్చు పెరిగిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో అన్ని కంపెనీల ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు ఒకటి నుంచి రెండుశాతం వరకు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా ఈ సారి పరిశ్రమ ఏసీ భాగాలు, కంప్రెసర్ల రవాణాలో జాప్యం జరిగే అవకాశం ఉందని.. దాని కారణంగా ఏసీ ఉత్పత్తులపై ప్రభావం పడే అవకాశం ఉందని మార్కెట్ పండితులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు పన్నుల నుంచి మినహాయింపు ఇవ్వడం, ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో డిమాండ్ పెరిగే అవకాశం ఉందని సతీశ్ పేర్కొన్నారు. ముఖ్యంగా మన్నికైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుందన్నారు. ఆర్‌బీఐ రెండోసారి వడ్డీ రేట్లను తగ్గించడం, ద్రవ్యోల్బణం ఒత్తిడిని తగ్గించడం డిమాండ్ పెంచేందుకు సహాయపడుతుందని కేర్ ఏజ్ రేటింగ్ చీఫ్ ఎకనామిస్ట్ రజనీ సిన్హా పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణ డిమాండ్‌లో మందగమనం ఉందని.. వ్యవసాయ ఉత్పత్తులు ఎక్కువగా ఉండడం, రాబోయే సీజన్‌లో రుతుపవనాల సీజన్‌లో వర్షాపాతం సాధారణంగా ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.

# తెలంగాణకు దారిదీపం.. కేసీఆర్ దీక్ష



ఎక్కడి నుంచి వస్తున్నామో తెలియకపోతే, ఎటుపోవాలో కూడా అర్థం కాదు. చరిత్ర చదవకుండా, భవిష్యత్తును నిర్మించలేం. గతం తెలుసుకోకుండా, గమ్యాన్ని నిర్ణయించుకోలేం. అందుకే, ప్రతి జాతి తన ఘనమైన గత వైభవాన్ని, పోరాటాలను, త్యాగాలను, విజయాలను, కథగానో, పాటగానో ఏదో ఒక కళారూపంలో నిత్యం గానం చేస్తూనే తర్వాతి తరాలకు అందిస్తూ ఉంటుంది. వీరులను, వీరగాథలను, వీరోచిత యుద్ధాలను నిత్యం స్మరించుకుంటూ ప్రతి దేశం, ప్రతి జాతి తన ఉనికిని, అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఉడుకు నెత్తురుతో ఉన్న నూతన యువతకు పోరుపాఠాన్ని నూరిపోస్తూనే ఉంటుంది. పురాణేతిహాసాలు, ఒగ్గు కథలు, బుర్రకథలు, యక్షగానాలు, బతుకమ్మ పాటలు, నృత్యరూపాలు, చిత్రకళలు, చరిత్ర పాఠాలు, శిలాశాసనాలు ఎన్నెన్నో రకాలుగా ఘనమైన గతాన్ని, సంస్కృతిని, మహనీయులను, వైతాళికులను యాది చేసుకుంటూ ఉంటాం. ఏ జాతి అయితే తన చరిత్రను విస్మరిస్తుందో, ఆ జాతి పరాయి పెత్తనంలో బానిసగా మగ్గిపోతుంది. ఒక ప్రాంతాన్నో, ఒక దేశాన్నో ఓడించి వశం చేసుకున్న విజేతలు పరాజితుల చరిత్రను చెరిపేస్తారు. 'మీకు చరిత్ర లేదు, సంస్కృతి లేదు, మేం అధికులం, మీరు అల్పులు' అని మానసికంగా లొంగదీసుకునే ప్రయత్నం చేస్తారు. బ్రిటిష్ వాళ్ల నుంచి, సమైక్యాంధ్ర శక్తుల దాకా అదే పనిచేశాయి. స్పార్టకస్, గాంధీజీ, మార్టిన్ లూథర్, మండేలానో.. ఎవరో ఒక యోధుడు మళ్లీ ఆ జాతిని మేల్కొల్పి విముక్తి చేయాల్సి వస్తుంది. ప్రతి జాతికి, ప్రతి దేశానికి, ప్రతి ప్రాంతానికి ఒక కథ ఉంటుంది. ఆ కథలో కథా నాయకులు, ప్రతినాయకులు, త్యాగాలు, విద్రోహాలు, విజయాలు, గుణపాఠాలు ఉంటాయి. రేపటి తరానికి ఆ కథను, గాథను నరనరాన ఎక్కించాలి. లేకపోతే, ఆ జాతి మళ్లా పరాయి దండయాత్రలకు ఓడిపోయే ప్రమాదం ఉంటుంది. తెలంగాణ తెలుసుకోవాల్సిన వీరోచిత ఘట్టం ఇది. మన జాతికి మహత్తరమైన పోరాటాల చరిత్ర ఉన్నది. ప్రపంచానికే పాఠాలు నేర్పిన ఉజ్వల ఉద్యమ గాథ ఉన్నది. స్వరాష్ట్ర సమరాన్ని మించిన సముజ్వల సన్నివేశాలను సృష్టించి సంకెళ్లను తెంచుకున్న విజయం ఉంది. కుట్రలను, కుతంత్రాలను ఛేదించి, యావత్ జాతిని ఏకతాటిపై నడిపించి శాంతియుత పంథాలో వ్యూహాలు, ఎత్తుగడలు రచించి, ఒక్క సంకల్పంతో, చెక్కు చెదరని నిబద్ధతతో గమ్యాన్ని ముద్దాడిన నాయకుడు ఉన్నాడు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో దండియాత్ర, సహాయ నిరాకరణ.. ఇంకెన్నో పోరాట ఘట్టాలు ఉన్నట్టే.. మలిదశ తెలంగాణ పోరాటంలోనూ మహోజ్వల సందర్భాలు చాలా ఉన్నాయి. అట్లాంటి అద్భుత ఘట్టాల్లో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఒక పతాక సన్నివేశం. పరమాద్భుత దృశ్యం. ఒకసారి ఆదమరిచి అప్రమత్త లేకుండా ఒక పొరపాటు చేస్తే అరువై ఏండ్లు తెలంగాణ అరిగోస పడ్డది. మూడు తరాలు పీడనకు బలికావాల్సి వచ్చింది. అందుకే.. తెలంగాణ వచ్చింది కదా ఇంకెందుకు ఉద్యమ యాది? మళ్లా ఎందుకు పోరాట చరిత్ర? అనుకుంటే పెద్ద పొరపాటవుతుంది. స్వాతంత్ర్యం సాధించడం ఎంత ముఖ్యమో, దాన్ని నిలబెట్టుకోవడమూ అంతే ముఖ్యం. ఒక తరానికి ఆత్మగౌరవ పోరాటం నేర్పి కేసీఆర్ విముక్తి ఎట్లా సాధించాడో రేపటి తరానికి తెలియాలి. నిన్నటి పోరాటంలో హీరోలు ఎవరో, విలన్లు ఎవరో, శిఖండులు ఎవరో, ఎవరి పాత్ర ఏందో తెలిస్తేనే కదా ఈ జనరేషన్ జాగ్రత్తలు నేర్చుకుంటది. శత్రువు ఎప్పుడూ కుట్రలు చేస్తూనే ఉంటాడు. తెలంగాణ ఏర్పాటుతో సమసిపోయిన శక్తులు మళ్లా ఏదో రూపంలో పెత్తనం కోసం ఆరాట పడుతూనే ఉంటాయి. జాగ్రత్తగా గమనించండి. కేసీఆర్ ముఖ్యమంత్రిగా దిగిపోగానే నిన్నటిదాకా అణగిమణగి ఉన్న కొన్ని శక్తులు ఎట్లా రెచ్చిపోతున్నాయో చూడండి. సమైక్యాంధ్ర నాయకుల సంచులు మోసిన తెలంగాణ ద్రోహులు మన అస్తిత్వంపై ఎట్లా ఎటాక్ చేస్తున్నారో గ్రహించండి.

### తెలంగాణ అస్తిత్వంపై దాడి మొదలైంది..

సోనియమ్మ లేకపోతే తెలంగాణ అడుక్కుతినేదని అహంకారంతో వాగుతున్నడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి. సోనియాగాంధీ దయా దాక్షిణ్యాలు, భిక్ష వల్లే తెలంగాణ వచ్చిందని తెలంగాణ ప్రజా పోరాటాన్ని కించపరుస్తున్నారు. ఒక గుజరాతీ వచ్చి విడిపించాడు. ఇంకో గుజరాతీ వచ్చి అభివృద్ధి నేర్పిస్తున్నాడంటూ బీజేపీ నేతలు అంటున్నారు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి.. మలిదశ ఉద్యమాన్ని మొత్తం అవమానించేలా నోరు పారేసుకుంటున్నారు. గుజరాత్ గులాంలు ఒక పక్క, ఢిల్లీ కీలుబొమ్మలు ఇంకో పక్క. తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి వీళ్లతో ప్రమాదం పొంచి ఉన్నది. తెలంగాణ ఆనవాళ్లు చెరిపేస్తున్నారు. ఉద్యమంపై గన్ను ఎక్కుపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తానని రెచ్చిపోతున్నడు. ఆయన చెరిపేయాలని చూస్తున్నది కేసీఆర్ ఆనవాళ్లను కాదు, తెలంగాణ ఆనవాళ్లను. అందుకే, తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళాతోరణం, చార్మినార్‌లను తొలగించాలనే దుర్మార్గమైన ఆలోచన చేశాడు. ఉద్యమం ఉద్భవించి.. తెలంగాణ జాతి ప్రణమిల్లే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేశాడు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి స్థానాన్ని కబ్జాపెట్టి రాహుల్‌గాంధీ తండ్రి విగ్రహాన్ని పెట్టుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు.. ఉద్యమ నినాదమే కాదని నీల్గుతున్నాడు. ఇవేవీ.. మామూలుగా తీసుకోవాల్సిన విషయాలు కానేకావు. ఆత్మగౌరవం, అస్తిత్వం అస్మిత ప్రమాదంలో పడుతున్నప్పుడు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేయకపోతే తప్పు చేసినవాళ్లమవుతాం. స్వీయ రాజకీయ అస్తిత్వం లేకపోతే.. ప్రస్తుత పార్లమెంట్‌లో మన గళం వినిపించేవాడే లేడు. తెలంగాణ ప్రయోజనాల కోసం పట్టుబట్టే వాడే లేడు. అందుకే, ఈ దీక్షా దివస్ జరుపుకొని పద్నాలుగేండ్ల పోరాట చరిత్రను మననం చేసుకుంటున్నాం. ఈ తరంలోనూ ఆత్మగౌరవ స్ఫూర్తిని రగిలించేందుకు ఇలాంటి దీక్షాదివస్ జరపడం అనివార్యం.

### ద్రోహుల కాంగ్రెస్

కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్‌కు జీవగంజి పోసింది కేసీఆర్. 2004లో పొత్తు లేకపోతే కాంగ్రెస్ బతికే పరిస్థితే లేదు. తెలంగాణ ఇస్తామని మాట తప్పి పదేండ్ల గోస పుచ్చు కుంది కాంగ్రెస్. వందల మంది తెలంగాణ బిడ్డలను బలితీసుకుంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వెన్నెముక లేని సన్నాసులు. సమైక్యాంధ్ర లీడర్లకు సంచులు మోసిన థర్డ్ గ్రేడ్ బాపతు. పదవుల కోసం పెదవులు మూసుకున్నారు. రాజశేఖర్‌రెడ్డి వికటాట్టహాసం చేస్తున్నప్పుడు తెలంగాణ సోయి లేకుండా, కిమ్మనకుండా, అక్కడే పడి ఉన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వనని కిరణ్‌కుమార్‌రెడ్డి నిండుసభలో అన్నప్పుడు నోరెత్తలేదు. రాజీనామాలు చేయాల్సి వచ్చిన ప్రతి సందర్భంలో పారిపోయారు. 1956లో ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్. 1969లో 369 మందిని కాల్చి చంపింది. 2001 మలిదశ ఉద్యమంలో కాలయాపన చేసి తెలంగాణ ముద్దుబిడ్డలను బలి తీసుకున్నది కాంగ్రెస్.

### రెండు కండ్ల సిద్ధాంతి చంద్రబాబు

తెలుగుదేశం మొదటినుంచీ తెలంగాణ వ్యతిరేకి. ఆఖరి ఘట్టంలో ఢిల్లీలో తెలంగాణకు వ్యతిరేకంగా లాబీయింగ్ చేసి బిల్లును ఓడించడానికి విఫల యత్నాలు చేసింది టీడీపీ. తెలంగాణ తెలుగుదేశం నాయకులంతా బాబు బంట్లే. ఉద్యమ ద్రోహులతో కలిసి ఊరేగినవాళ్లే. ఇప్పటి కాంగ్రెస్ సీఎం, అప్పటి తెలుగుదేశం నాయకుడు రేవంత్‌రెడ్డి ఉద్యమకారులపై గన్ను ఎక్కుపెట్టిన ద్రోహి.

### బీజేపీ దొంగాట

ఒక ఓటు, రెండు రాష్ట్రాలన్న బీజేపీ కాకినాడ తీర్మానం కాకి ఎత్తుకుపోయింది. చంద్రబాబుతో పొత్తులో ఉన్నన్నాళ్లు ఆయన ఒత్తిడికి తలొగ్గి తెలంగాణ బీజేపీ నేతలు తెలంగాణ వాదం వినిపించాడానికే భయపడ్డారు. 'చంద్రబాబు వైఖరే, మా వైఖరి' అని నాడు జాతీయ బీజేపీ చెప్పుకున్నది. ఉద్యమంలో రాజీనామా చేయమంటే కిషన్‌రెడ్డి పారిపోయాడు. పోరాటాల్లో బీజేపీ చురుగ్గా ఏ రోజూ పాల్గొనలేదు. మోదీ ప్రతిసారి తల్లిని చంపి, బిడ్డను బతికించారని పార్లమెంట్‌లో అవమానిస్తూనే ఉన్నాడు. స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష. తెలంగాణ గళం, దళం, బలం బీఆర్ఎస్. తెలంగాణ ప్రయోజనాలకు ఏకైక ప్రతినిధి బీఆర్ఎస్. తెలంగాణ ఇంటిపార్టీ, తెలంగాణ సొంత పార్టీ బీఆర్ఎస్. తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి రక్షకుడు కేసీఆర్.

### చరిత్రను మలుపు తిప్పిన దీక్ష

2009, నవంబర్ 29. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో ఒక కొండగుర్తు. ఆత్మగౌరవ పోరాటంలో మూల మలుపు. చరిత్రను ముందు, తర్వాతలుగా విభజించిన రేఖ. ఢిల్లీ మెడలు వంచిన దీక్షాస్త్రం. మహాత్ముడి బాటలో మహోన్నత సత్యాగ్రహం. చావు నోట్లో తలబెట్టిన సాహసం. కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ శవయాత్రో, తెలంగాణ జైత్రయాత్రో.. ప్రాణాలను పణమొడ్డిన త్యాగధనుడి ఆమరణం. ఉత్తరం లేదు, దక్షిణం లేదు.. నలు దిక్కులదీ ఒక్కటే నాదం. కులం లేదు, మతం లేదు. ప్రతి మనిషిదీ అదే వాదం. అగ్నిపర్వతం బద్దలైనట్టు, భూకంపం పుట్టినట్టు, కడలి ఉప్పొంగినట్టు, తుఫాన్ తీరం దాటినట్టు.. ఆ పదకొండు రోజులు తెలంగాణ ఎవరెస్టు శిఖరమెక్కి శివతాండవమాడింది. పది జిల్లాల ప్రజలను ఏకశిలా సదృశ్యంగా నిలిపిన రోజు అది. విద్యార్థి లోకాన్ని ఉద్యమదారుల్లో ఉరికించిన దీక్ష. యూనివర్సిటీలను పోరాట కెరటాలు చేసిన దీక్ష. ఆ ఆమరణమే పట్టణాలను ప్రవహించే ఉత్తేజాలను చేసింది. పల్లె పల్లెనూ స్వాభిమాన సంద్రంగా మలిచింది. మన మస్తిష్కాల్లో అస్తిత్వ సోయిని నింపింది. చెక్కు చెదరని మనో నిబ్బరం. ఉక్కు సంకల్పంతో బక్క పలుచని మనిషి ఆమరణ దీక్ష కఠోరంగా సాగింది. చేసిన శపథం నెరవేరే వరకు, దీక్షాపథం వదిలేదే లేదని భీష్మించిన తమ ప్రియతమ నేతను రక్షించుకునేందుకు అశ్రు నయనాలతో దీక్షా విరమణ చేయమంటూ ఎన్నో విన్నపాలు. కానీ, 'పట్టు పట్టనేల పట్టి వదలనేల.. పట్టి విడుచుకంటే పడిచచ్చుట మేలు' అన్న నీతిపద్య సారాంశాన్ని జీర్ణించుకున్న మనిషిలా.. రుషిలా.. తపస్విలా.. మహాయోగిలా సాగించిన ఆ దీక్షా దక్షతను చూసి, ఉద్రేక శిఖరమెక్కి వీర తెలంగాణ, ధీర తెలంగాణ శివతాండవమాడింది. తెలంగాణ భగ్గుమంది. కొన్నెత్తుటి వాగైంది. స్వరాష్ట్ర సమరం.. ఉత్తుంగ తరంగమై ఎగిసింది. ప్రతి ఇంటి మీదా తెలంగాణ జెండా ఎగిరింది. పల్లె పల్లె బొట్టుపెట్టి బోనమెత్తింది. ఊరూరు బంతి పూలతోటై బతుకమ్మలాడింది. ఆట.. పాట.. మాట.. అంతా తెలంగాణమే. పండగ, పబ్బం, ప్రతి సామూహిక సంబురం తెలంగాణ ఆకాంక్షల రూపమే. ధర్నాలు, రాస్తారోకోలు, ముట్టడులు, ర్యాలీలు, దీక్షలు, సభలు, సదస్సులు, ఆటలు, పాటలు, సకల నిరసన రూపాలు తెలంగాణ కోసం, తెలంగాణ నాయకుడి కోసం జరిగినై. రాష్ట్రం నిట్టనిలువునా చీలింది. మానసికంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. సచివాలయంలో, హైకోర్టులో, ప్రభుత్వ కార్యాలయాల్లో.. ప్రైవేట్ ఆఫీసుల్లో, ఐటీ కంపెనీల్లో, సినిమా ఫీల్డ్‌లో, బడిలో, గుడిలో, దవాఖానలో‰% ప్రతిచోటా తెలంగాణ అస్తిత్వం, ఆరాటం ఎగిసింది. ఆందోళనకరంగా మారిన తెలంగాణ అధినాయకుడి ఆరోగ్యస్థితిని చూసి ఆవేశం కట్టలు తెంచుకున్నది. పోరాటాల పుట్టిల్లు అట్టుడికింది. పార్లమెంట్ ప్రకంపించింది.






ఆత్మగౌరవ సాగర హోరు కెరటాలు ఆకాశాన్ని తాకినయ్. తెలంగాణ విశ్వరూపాన్ని చూసి ఢిల్లీ దిగొచ్చింది. 'సిపాయిల తిరుగుబాటు విఫలమైందని అనుకుంటే వచ్చేనా దేశానికి స్వాతంత్ర్యం. రాజీలేని పోరాటమే జయిస్తుంది. ముమ్మాటికీ తెలంగాణ వచ్చితీరుతుంది'.. ఈ స్ఫూర్తిదాయక చరణం కేసీఆర్ కలం నుంచే జాలువారింది. తెలంగాణ ఉద్యమంలో గళంతో పాటు కలం కూడా కదిలింది. అందరితో 'జై తెలంగాణ' అనిపించిన ధీరుడు కేసీఆర్.

### తెలంగాణ 'స్వప్నం' కాదు 'సత్యం'

డిసెంబర్ 9, రాత్రి పదకొండున్నర గంటలు.. హస్తినలో కేంద్ర ప్రభుత్వం తరఫున హోంమంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటనను చదువుతుంటే.. మాటలకందని మహా ఉద్వేగమేదో మనసును కమ్మేసింది. యాభై నాలుగేండ్ల కల.. నిజమైన వేళ.. నట్టనడి రాతిరిలో నవ్వుమొగ్గ విచ్చుకుంది. కేసీఆర్ దీక్ష సబ్బండ వర్ణాలకు స్ఫూర్తి. ఆ దీక్షా దక్షత నల్లకోటు మిలిటెంట్ పోరాటాలకు ప్రోత్సాహం. తెల్లకోటు సృజనాత్మక ఆందోళనలకు ఉత్సాహం. చరిత్రను తవ్వి, ధోఖాల చిట్టా విప్పిన విద్యుత్ ఉద్యోగులకు ప్రేరణ. అసెంబ్లీ ఎంప్లాయిస్‌కు సంఘం పెట్టుకునే స్ఫూర్తి. ఐటీ కంపెనీల్లోనూ స్వరాష్ట్ర కాంక్ష రగిలించిన జ్యోతి. విదేశీ గడ్డమీద ఉన్న తెలంగాణ బిడ్డల్లో కన్నభూమిపై ప్రేమను రెట్టింపు చేసిన క్రాంతి. రెండు లక్షల కొలువులను మింగిన అనకొండ, ఏకంగా తెలంగాణ గుండెను ఫ్రీగా భోంచేద్దామని ఎత్తు వేసింది. సర్కారు లోపాయికారి సహకారంతో ఆంధ్రా లాబీ సుప్రీంకోర్టులో హైదరాబాద్‌ను ఫ్రీజోన్ చేయించుకుంది. పుండు మీద కారం చల్లినట్టయింది. ఉద్యోగలోకం ఉరిమింది. సిద్దిపేట మహా వేదిక మీద సింహగర్జన. తెలంగాణ విజయయాత్రో.. కేసీయార్ శవయాత్రో.. ఏదో ఒకటి తేల్చుకునేందుకు ఆమరణ దీక్ష చేపడతానని ప్రకటన. అట్లా మొదలైన ఆమరణ దీక్ష, తెలంగాణ చరితనే గొప్ప మలుపు తిప్పింది. చరిత్రలో మరపురాని ఘట్టంగా నిలిచింది. ఈ సునామీ ఒక్క రోజులో వచ్చింది కాదు. వేయి గొడ్లను తిన్న రాబందును నేలకూల్చే గాలివానను సృష్టించడానికి పదేండ్ల కృషి జరిగింది. దశాబ్దకాలం చేసిన భగీరథ యజ్ఞం, ఒక చైతన్య సంద్రాన్ని పుట్టించింది. ఆగ్రహోదగ్రమైన ఆఖరి తపస్సుతో అది జన ప్రళయమై వలస వంచనను ముంచెత్తింది. పరిమాణాత్మక మార్పులు గుణాత్మక మార్పునకు దారితీస్తయి. క్వాంటిటేటివ్ చేంజెస్ లీడ్ టూ క్వాలిటేటీవ్ చేంజ్! ఇది గతితార్కిక సూత్రం. ఏండ్ల తరబడి కోట్ల గుండెల్లోకి దట్టించిన ఆత్మగౌరవ మందుగుండు.. ఆమరణ దీక్ష వేళ మహా విస్ఫోటనమైంది. చిమ్మ చీకటిలో ఒక్కడే. అనుమానాలు, భయాలు, అంతటా అపనమ్మకం. చిమ్మచీకట్లు కమ్ముకున్న కల్లోల కాలం. బక్క పల్చనివాడు ఒక్కడే. ఉక్కు సంకల్పంతో వేశాడు ముం దడుగు. దండి గుండె దళపతి, మొండి ధైర్యంతో జలదృశ్యంలో గులాబీ జెండా ఎగిరేశాడు. ఉష్ణరక్త కాసారంలా మసిలే తెలంగాణ నేల, ఉత్తర కుమారుల వల్లే వలస దోపిడీలో వసివాడిపోయింది. బానిసకొక బానిసై, వెన్నెముకలు లేని సన్నాసులై, మన్ను తిన్న గున్నపాముల్లా పడి ఉన్న ఈ చేవ లేని, చేత గాని రాజకీయ నేతలు, తరతరాల శాపమై మిగిలారు. నరనరాన పోరాట లావాలున్న ఈ గడ్డ శౌర్య పరాక్రమాలున్న బిడ్డ కోసం తపించింది. విముక్తి కోరుకునే జాతికి ఒక వీరుడు కావాలి. పుణ్యకాలం అప్పుడప్పుడూ అట్లాంటి పురుషులకు పురుడు పోస్తుంది. 2001, ఏప్రిల్ 27న అన్వేషణ ఫలించింది. ఎన్ని తిట్లు, ఎన్ని శాపాలు. ఎన్నెన్ని దాడులు, ఎన్నెన్ని గాయాలు. మఖలో పుట్టి, పుబ్బలో గిట్టుతుందనే హేళనలు. 'లెక్కకు రానీయడు కార్యసాధకుడు/ దుఖంబున్ సుఖంబున్ మదిన్..!' అన్నట్టుగా అన్నింటినీ తిప్పికొట్టి అప్రతిహత ప్రస్థానం సాగించిన సాహసికుడు. దాటివచ్చిన దారంతా ముళ్లూ, రాళ్లూ, లెక్కలేనన్ని చిక్కుముళ్లు. వెయ్యి దాడులు, లక్ష కుట్రలు, విచ్ఛిన్న పన్నాగాలు, విష ప్రయోగాలు. నిరంతర దాడుల పరంపర. ఒడిదుడుకులు, ఆటుపోట్లు, ఎదురుదెబ్బలు ఎదుర్కొని నిలిచింది.. ఎక్కని మెట్లు లేవ్, తొక్కని గడప లేదు. జాతీయస్థాయిలో సమ్మతి సాధించడానికి హస్తినలో కేసీఆర్ ప్రదర్శించిన ప్రావీణ్యం, రాజకీయ నైపుణ్యం అమోఘం, అనితర సాధ్యం. ఏకాభిప్రాయ సాధనలో ఏకంగా 32 పార్టీల మద్దతు లేఖలు. దేశాన్ని ఒప్పించి మెప్పించిన ఆ లేఖాపర్వమే లేకపోతే తెలంగాణ లేదు. నినాదం, సమరనాదం.. 'ఉద్యమబాట వీడితే రాళ్లతో కొట్టి చంపండి'. 'తెలంగాణ కోసం బొంత పురుగునైనా ముద్దుపెట్టుకుంటా'. 'కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో'. 'ఆంధ్రప్రదేశ్ నుంచి ఢిల్లీకి పోతున్నం.. తెలంగాణ రాష్ట్రంలోనే అడుగుపెడతా'. ఒక్కో నినాదం.. ఒక్కో నిప్పురవ్వ. దమ్ము, ధైర్యం, సాహసం, విశ్వాసాలకు ప్రతిరూపం. ఆ స్వరం భాస్వరం. ఆ మాట, ఆత్మగౌరవ తూటా. వెక్కిరించిన భాషను, ధిక్కారంగా మలచింది ఆ పలుకుబడి. యాసకు కొత్త శ్వాస, భాషకు బ్రహ్మోత్సవం. మంత్రముగ్ధం చేసే ఆ మాటపై తెలంగాణకు గురి. కేసీఆర్ చెప్తే తెలంగాణ విన్నది. వింటున్నది. వింటూనే ఉంటది. ఉడుకు నెత్తురు ఉరకలేసే విద్యార్థులు, ఆత్మగౌరవ పోరులో అగ్గిపిడుగులు. ఆలోచన.. ఆవేశం దట్టించి వదిలిన కేసీఆర్ మాటల తూటాలే వారికి తొలి పాఠాలు. బడిలో కేసీఆర్ మాటలు వింటూ పెరిగిన తరమే యూనివర్సిటీ ప్రాంగణాల్లో పరవళ్లు తొక్కింది. 2007, 2008 సంవత్సరాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహించి వేలాది విద్యార్థులను సైనికులుగా తీర్చిదిద్దింది టీఆర్ఎస్. వివక్షలో మగ్గిన ఆటాపాటలకు పండుగలకు పునర్వైభవ పులకరింత.. సాంస్కృతిక పునరుజ్జీవ వైతాళికుడు.. ఆత్మవిశ్వాసానికి అసలు నిర్వచనం.. పాజిటివ్ థింకింగ్‌కు పరమరూపం కేసీఆర్. ఆయ నతో ఒకసారి మాట్లాడితే ఎవ్వరికైనా టన్నుల కొద్దీ విశ్వాసం వస్తుంది. భవిష్యత్తుపై భరోసా కలుగుతుంది. ఆశలు అడుగంటి, నమ్మకాలు నశించి, నిరాశా నిస్పృహలతో నీరసించి పోయినవాళ్లు ఆయనతో మాట్లాడాక కొండంత విశ్వాసంతో వెలిగిపోతుంటారు. ఈ పదకొండేండ్లలో ఎందరో పార్టీ నేతలు, ప్రజా సంఘాల లీడర్లు, కవి గాయకులు అట్లా రీచార్జ్ అయ్యారంటే అతిశయోక్తి లేదు. ఉద్యమం ఏ స్థాయిలో ఉన్నదన్నది ముఖ్యమే కాదు. కేసీఆర్ ఉన్నాడన్న ఏకైక విశ్వాసమే తెలంగాణ కలను సజీవంగా ఉంచింది. వాదమే వేదం, పదవులు గడ్డిపోచలు. ఉద్యమానికి ఊపిరిలూదడానికి రాజీలేని రాజీనామాలు. తరుణం వచ్చిన ప్రతీసారి తలలు తెగ్గోసుకోవడానికి వెనకాడలేదు. ప్రపంచ చరిత్రలోనే ఏ నాయకుడూ.. ఏ పార్టీ ఇన్ని రాజీనామాలు చేయలేదు. పదవులను త్యజించడం, ప్రజల్లోకి వెళ్లి పదునెక్కడం. టీఆర్ఎస్ అనుసరించిన అపూర్వ వ్యూహం కరీంనగర్ ఉప ఎన్నిక. ఊహకందని వ్యూహరచనా దురంధరుడు కేసీఆర్. ఇంకేముంది, పనైపోయిందని అనుకునేలోపే ఇంతింతై వటుడింతై విస్మయపర్చడం ఈ చాణక్యు డి హాబీ. పడిపోయిందని ప్రచారం జరుగుతుండగానే.. ఉవ్వెత్తున ఎగసి ఉప్పెన సృష్టిస్తుంది గులా బీ. 2006 కరీంనగర్ ఉప ఎన్నిక సదా స్మరించుకునే ఎత్తుగడ. ఇంకెక్కడి తెలంగాణ అంటూ హేళనగా విసిరిన సవాలును స్వీకరించి రాజీనామాస్త్రం సంధించాడు రాజకీయ రణధీరుడు. ఆకస్మిక దాడితో.. ప్రత్యర్థి శిబిరానికి దిక్కు తోచలే దు. శత్రువులందర్నీ ఒక్కచోట ఓడించిన ఆ గెలుపు చిరస్మరణీయం. వాదానికి వెయ్యేనుగుల బలం. భావజాలం.. ఉద్యమం.. రాజకీయం. 'ఇందుగలడందు లేడను సందేహం వలదు' కేసీఆర్ సర్వాంతర్యామి. ఎన్ని సమున్నత సన్నివేశాలు, మరెన్ని మహోజ్వల ఘట్టాలు ఆధునిక ప్రపంచం చూడని అపురూప పోరాట రూపాలు. ప్రతి పిలుపులో మలుపులో కార్యశూరుడి గళం. 'సిపాయిల తిరుగుబాటు విఫలమైందని అనుకుంటే వచ్చేనా దేశానికి స్వాతంత్ర్యం. రాజీలేని పోరాటమే జయిస్తుంది. ముమ్మాటికీ తెలంగాణ వచ్చితీరుతుంది' ఈ స్ఫూర్తిదాయక చరణం కేసీఆర్ కలం నుంచే జాలువారింది. తెలంగాణ ఉద్యమంలో గళంతో పాటు కలం కూడా కదిలింది. అందరితో 'జై తెలంగాణ' అనిపించిన ధీరుడు కేసీఆర్. కాంగ్రెస్, టీడీపీ, కమ్యూనిస్టులు, కాషాయధారులు.. జెండాలు ఏవైనా, తెలంగాణే అందరి ఎజెండాగా మార్చింది అతడే. ఆర్ఎస్‌యూ నుంచి ఆర్ఎస్ఎస్ దాకా వైరుధ్య భావజాలాలను వైవిధ్యంగా అల్లిన నేర్పు! నాయకుడే దిక్సూచి. పోరాటాల్లో ప్రజలూ ఉంటారు, నాయకులూ ఉంటారు. జనం లేని ఉద్యమం ఉండదు. అట్లాగే నాయకుడు లేని ఉద్యమమూ ఉండదు. ప్రజలే చరిత్ర నిర్మాతలు, అందులో సందేహం లేదు. అయితే.. చరిత్ర నిర్మాణంలో వ్యక్తుల పాత్ర గణనీయంగా ఉంటుంది! ప్రపంచ విప్లవ పోరాటాల్లో అద్భుత పాత్ర పోషించి మహా పురుషులై నిలిచిన వ్యక్తులున్నారు! ప్రజాశక్తిని ఒక లక్ష్యం వైపు మళ్లించి, విజయతీరాలకు చేర్చాలంటే మిన్ను విరిగి మీదపడినా చలించని నాయకత్వ పటిమ కావాలి. ఎత్తుగడలు, వ్యూహాలు, ఎదురుదాడులు, వెనకడుగులు‰% ఏ సమయంలో ఏది ఏ స్థాయిలో ప్రయోగించాలో అంచనా వేయగల రాజకీయ నైపుణ్యం ఉండాలి. తెలంగాణ రాష్ట్ర సాధనా మహా పోరాటానికి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తిరుగులేని నేత. ఏ పారామీటర్స్‌తో కొలిచినా నిలిచే నిజమది. ఏ ఉద్యమంలోనైనా ఒక మెయిన్ స్ట్రీమ్ ప్రవాహం ఉంటుంది. అనేక ఇతర పాయలూ ఉంటయ్. అందరి కృషి అపురూపమే. క్రెడిట్ గోల ఎప్పుడూ ఉండేదే. రాజకీయ ప్రయోజన వాదం ఎటూ తప్పదు! కానీ.. చెరిగిపోని చరిత్ర ఒకటుంటుంది. ఎవరి స్థానమేంటో శిలాక్షరాలతో రాసిపెడుతుంది.

---

## థైరాయిడ్ సమస్యలు పోయి రోగ నిరోధక శక్తి పెరగాలంటే వీటిని తినాలి




మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారాలను తినాలనే విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే మనం రోజూ అన్ని పోషకాలు ఉన్న ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అలాగే అనేక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. పోషకాహార లోపం తలెత్తకుండా ఉంటుంది. మనం ఆరోగ్యంగా ఉండాలంటే పలు మినరల్స్ అవసరం అవుతాయి. వాటిల్లో సెలీనియం కూడా ఒకటి. ఇది అనేక జీవక్రియలను నిర్వర్తిస్తుంది. సెలీనియం ఉన్న ఆహారాలను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. సెలీనియం వల్ల మన శరీరానికి ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### పప్పు దినుసులు..

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే రోగాలు రాకుండా రక్షణ వ్యవస్థ నిరంతరాయంగా పనిచేయాలి. అయితే ఇలా రోగ నిరోధక వ్యవస్థ పనిచేసేందుకు గాను సెలీనియం ఎంతగానో దోహదపడుతుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మార్చి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతోపాటు థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా కూడా సెలీనియం పనిచేస్తుంది. అందువల్ల సెలీనియం అధికంగా ఉండే ఆహారాలను తరచూ తీసుకోవాలి. సెలీనియం మనకు ఎక్కువగా పప్పు దినుసుల్లో, చిక్కుడు జాతి గింజల్లో లభిస్తుంది. ముఖ్యంగా పప్పు దినుసులతోపాటు శనగలు, రాజ్మాను తినాలి. వీటిల్లో కేవలం సెలీనియం మాత్రమే కాదు ఫైబర్ కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

### చేపలు..

చేపల్లో సెలీనియం సమృద్ధిగా ఉంటుంది. కనుక వారంలో కనీసం 2 సార్లు అయినా సరే చేపలను తినాలి. ముఖ్యంగా సముద్రపు చేపలు, రొయ్యలు, పీతలు, ఆల్చిప్పలలో సెలీనియం సమృద్ధిగా ఉంటుంది. అలాగే వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. గుండె పనితీరును మెరుగు పరుస్తాయి. అనేక రోగాల బారి నుంచి మనల్ని రక్షిస్తాయి. కోడిగుడ్డులోని పచ్చ సొనలోనూ సెలీనియం సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల సెలీనియం కోసం కోడిగుడ్లను కూడా తినవచ్చు.

### పొద్దు తిరుగుడు విత్తనాలు..

పొద్దు తిరుగుడు విత్తనాలను అధికంగా తీసుకోవడం వల్ల కూడా మనకు సెలీనియం లభిస్తుంది. వీటిల్లో విటమిన్ ఇ కూడా ఉంటుంది. అలాగే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిని సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో తింటే ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. బ్రౌన్ రైస్, ఓట్ మీల్, హోల్ వీట్ బ్రెడ్ వంటి వాటిల్లో సెలీనియం ఉంటుంది. అందువల్ల వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే సెలీనియం పొందవచ్చు. ఇవి మనకు చక్కని పోషణను అందిస్తాయి. చికెన్, మటన్ వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల కూడా సెలీనియం లభిస్తుంది. వీటితో మనకు ప్రోటీన్లు కూడా లభిస్తాయి. కనుక ఆరోగ్యంగా ఉంటాము. శక్తి లభిస్తుంది. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తింటే సెలీనియం పొందవచ్చు. దీంతో అనేక వ్యాధుల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

---

## ఓవర్ షేరింగ్ స్టాకింగ్ వార్నింగ్

పరిచయం లేనివాళ్లు ఇంటికొస్తే.. గడప బయటే నిలబెట్టి మాట్లాడి పంపించేస్తాం. మాట కలపడానికి ప్రయత్నిస్తే.. సున్నితంగా తిరస్కరిస్తాం. కానీ, నెట్టింట్లో మాత్రం దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నాం. హద్దూ, అదుపూ లేకుండా ఇంటి గుట్టంతా రట్టు చేస్తున్నాం. గుర్తు తెలియని వ్యక్తులను గడప దగ్గరే నిలబెట్టి శల్యపరీక్ష చేసే మనం.. సామాజిక మాధ్యమాల్లో మాత్రం అపరిచితులతో అపరిమిత స్నేహాన్ని కొనసాగిస్తున్నాం. అనవసరమైన విషయాలను పంచుకుంటున్నాం. దీన్నే ఓవర్ షేరింగ్ అంటారు. మీరు కూడా ఈ తరహా వ్యకులు సైబర్ స్టాకింగ్ బారినపడే ప్రమాదం ఉంది! వ్యక్తిగత సమాచారాన్ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో పంచుకోవడమే ఓవర్ షేరింగ్. గతంలో కేవలం ఒకటి రెండు ఫొటోలు, నాలుగు లైన్ల సమాచారం మాత్రమే సోషల్ మీడియాలో పోస్టు చేసేవారు. ఎప్పుడైతే వీడియోలు, చానల్స్ రూపంలో కంటెంట్‌ని షేర్ చేసుకునే వెసులుబాటు వచ్చిందో.. అప్పటి నుంచి ఇక్కట్లు మొదలయ్యాయి. నెటిజన్లు కూడా అత్యుత్సాహంతో కుటుంబ సభ్యులతో గడిపే ప్రైవేట్ మూమెంట్స్ కూడా షేర్ చేస్తున్నారు. ఏదైనా టూర్‌కు వెళ్తే.. ప్రయాణ విశేషాలను పూసగుచ్చినట్టు ఆన్‌లైన్‌లో పంచుకుంటున్నారు. ఫలానా ఊరికి బయల్దేరాం, ఈ హోటల్‌లో దిగాం.. ఇలా అన్నీ షేర్ చేస్తున్నారు. ఎక్కడికి వెళ్లినా, సందర్భశుద్ధి లేకుండా లైవ్ స్ట్రీమింగ్ పెట్టేస్తున్నారు. లైకులు, షేర్ల మోజులో ఇల్లంతా చక్కర్లు కొడుతూ వీడియోలు చేస్తున్నారు. లైక్స్, కామెంట్స్ చూసుకొని మురిసిపోతున్నారు. ఇదంతా 'ఓవర్ షేరింగ్' కిందికే వస్తుంది. దాని వెనకే 'సైబర్ స్టాకింగ్' ప్రమాదాన్ని విస్మరిస్తున్నారు.

### ట్రాకర్స్ ఉన్నారు జాగ్రత్త...

సోషల్ ఇన్‌ఫ్లూయెన్సర్ అవ్వాలనో.. ఇమేజ్‌ని పెంచుకోవాలని కొందరు వీడియోలు, ఫోటోలు షేర్ చేస్తూ ఉంటారు. వాళ్ల వీడియోలకు ఫ్యాన్స్ ఎలా ఉంటారో.. అలాగే నిత్యం ట్రాక్ చేస్తూ.. సైబర్ స్టాకింగ్ కోసం మరికొందరు సిద్ధంగా ఉంటారు. అంటే.. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో పోస్టులను జల్లెడ పడుతూ.. ఎవరు ఎక్కడ తమ చేతికి చిక్కుతారా?' అని వెదుకుతుంటారు. ఈ స్టాకర్లు ఫేక్ ప్రొఫైల్‌తో సోషల్ మీడియా నెట్‌వర్క్‌లలోకి చొరబడతారు. లైక్ కొడతారు.. కామెంట్స్ పెడతారు. డిజిటల్ ఫ్రెండ్ అయ్యాక మీతో చాటింగ్ చేస్తారు. మీ పోస్టుల ఆధారంగానే మీ సమగ్ర సమాచారం పొందుతారు. కావాల్సిన విషయాలన్నీ రాబట్టిన తర్వాత సైబర్ స్టాకింగ్ మొదలు పెడతారు. ఉదాహరణకు ఒక అమ్మాయి ఏ టూర్‌కో వెళ్లిందని పోస్టు చేసిందనుకుందాం! ఈ స్టాకర్లు కూడా ఆమెను ఫాలో అవుతారు. రహస్యంగా ఆమె వ్యక్తిగత విషయాల్ని రికార్డు చేస్తారు. ఒకవేళ అది ప్రైవేట్ టూర్ అయితే వాళ్లు తీసిన వీడియోలు చూపించి ఆమెను బెదిరిస్తారు. చెప్పినట్టు వినకపోతే ఆ వీడియోలను ఆన్‌లైన్‌లో వైరల్ చేస్తామని బెదిరిస్తారు. వారికి కావాల్సింది తీసుకుంటారు. ఈ మోసాలకు తట్టుకోలేక కొందరు ఆత్మహత్య చేసుకున్న సందర్భాలూ ఉన్నాయి.



# ఎన్టీపీసీ లాభం 5,169 కోట్లు



విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్టీపీసీ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.5,169.69 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతిక్రతం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.5,208.87 కోట్ల లాభంతో పోలిస్తే స్వల్పంగా తగ్గినట్లు పేర్కొంది. పన్నులకు అధికంగా నిధులు వెచ్చించడంవల్లనే లాభాలపై ప్రభావం చూపాయని పేర్కొంది. కంపెనీ ఆదాయం ఈసారి రూ.45,597.95 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది.

**ఐసీఐసీఐ ఆకర్షణీయం**

ఐసీఐసీఐ బ్యాంక్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.11,792 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.10,272 కోట్లతో పోలిస్తే 15 శాతం వృద్ధిని కనబరిచింది. బ్యాంక్ ఆదాయం కూడా రూ.42,792 కోట్ల నుంచి రూ.48,368 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.3 శాతం నుంచి 1.96 శాతానికి తగ్గగా, అలాగే నికర ఎన్పీఏలు కూడా 0.44 శాతం నుంచి 0.42 శాతానికి దిగొచ్చాయి.

# ఐసీఐసీఐ బ్యాంకు నికర లాభంలో 15 శాతం వృద్ధి.. ఎన్పీఏల్లో పురోగతి ఇలా




ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికంలో నికర లాభం 15 శాతం పెంచుకుంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంతో పోలిస్తే 2024-25 తృతీయ త్రైమాసికంలో ఐసీఐసీఐ బ్యాంక్ నికర లాభం రూ.11,792 కోట్లు (15శాతం) గడించింది. గత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.10,272 కోట్ల నికర లాభం గడించింది. వివిధ రూపాల్లో బ్యాంకు ఆదాయం రూ.42,792 కోట్ల నుంచి రూ.48,368 కోట్లకు పెరిగింది. 2023-24 తృతీయ త్రైమాసికంలో బ్యాంకు వడ్డీ ఆదాయం రూ.36,695 కోట్లు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.41,300 కోట్లకు పెరిగింది. బ్యాంకు స్థూల మొండి బకాయిలు (ఎన్పీఏ) 2.3 నుంచి 1.96 శాతానికి తగ్గాయి. నికర మొండి బకాయిలు (ఎన్పీఏ) 0.44 నుంచి 0.42 శాతానికి దిగి వచ్చాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో క్యాపిటల్ అడిక్వసీ రేషియో 14.61 నుంచి 14.71 శాతానికి పెరిగింది.

# యూజ్డ్ కార్లలో మారుతి స్విఫ్ట్‌దే హవా..!



కరోనా మహమ్మారి తర్వాత అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీ వైపు మొగ్గు చూపుతున్నారు. వెసులుబాటు ఉన్నవారు కొత్త కార్లు కొనుగోలు చేస్తే, ఆ అవకాశం లేని వారు యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నారు. 2024 యూజ్డ్ కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి స్విఫ్ట్ మొదటి స్థానంలో నిలిచింది. దేశంలోని మెట్రో పాలిటన్ నగరాలు, నాన్ మెట్రో నగరాల పరిధిలో అత్యధికంగా 'స్విఫ్ట్' కారుకు డిమాండ్ ఎక్కువగా ఉందని కార్స్24ఎస్ 'గేర్ ఆఫ్ గ్రోత్: 2024 ఇండియన్ యూజ్డ్ కార్ల మార్కెట్ నివేదిక'పేర్కొంది. మారుతి సుజుకి స్విఫ్ట్ తర్వాత హ్యుండాయ్ శాంట్రో, టాటా టియాగో ఎన్ఆర్జీ, మారుతి సుజుకి వ్యాగన్-ఆర్ తదితర యూజ్డ్ కార్లకు గిరాకీ బాగానే ఉంది. 2023లో 46 లక్షల యూనిట్లు అమ్ముడైన యూజ్డ్ కార్ల మార్కెట్ 2030కల్లా 10.8 మిలియన్ యూనిట్లకు చేరుతుంది. యూజ్డ్ కార్ల మార్కెట్‌లో 2024లో మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ టాప్‌లో నిలిచాయి. 2023తో పోలిస్తే గతేడాది కార్ల సేల్స్ ఐదు రెట్లు పెరిగాయి. 2023లో మాదిరిగానే 2024లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు గణనీయంగానే అమ్ముడయ్యాయి. గతేడాది మొత్తం యూజ్డ్ కార్ల విక్రయంలో ఎస్‌యూవీల వాటా 16.7 శాతంగా ఉంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు ఫేవరెట్లుగానే ఉన్నాయి. యూజ్డ్ కార్ల విక్రయాల్లో మహారాష్ట్ర 16.4శాతం, ఉత్తరప్రదేశ్ 11.7శాతం, ఢిల్లీ 13.8 శాతం వాటా కలిగి ఉన్నాయి. కొత్త కార్ల విక్రయాలు, యూజ్డ్ కార్ల విక్రయాలకు మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. సగటున కొత్త కార్ల విక్రయాలు 32శాతం వృద్ధి చెందితే, యూజ్డ్ కార్ల సేల్స్ 24 శాతంగా ఉన్నాయి. ధరలు పెరుగుతున్నా, కొనుగోలుదారులు తమ బడ్జెట్‌లోనే యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నా క్వాలిటీతో రాజీ పడటం లేదని ఆ నివేదిక తెలిపింది. కరోనా మహమ్మారి తర్వాత షేర్డ్ ట్రాన్స్‌పోర్ట్‌తో పోలిస్తే సేఫ్టీ, సౌకర్యం కోసం పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్న వారు 12 శాతం మంది ఉంటారని ఆ నివేదిక సారాంశం.

# బంగారం 83,000

**రికార్డు స్థాయికి చేరుకున్న పదిగ్రాముల ధర**



బంగారం భగభగమండుతున్నది. ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న పుత్తడి ధర మరో శిఖరానికి చేరుకున్నది. వరుసగా ఎనిమిది రోజులుగా పెరుగుతూ వచ్చిన గోల్డ్ ఏకంగా రూ.83 వేల మైలురాయిని అధిగమించింది. ఈ చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులతో దేశీయంగా డిమాండ్ ఊపందుకున్నదని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పద్రిగాముల బంగారం ధర రూ.200 ఎగబాకి రూ.83,100 పలికింది. అంతకుముందు ఈ ధర రూ.82,900గా ఉన్నది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర రూ.200 అధికమై రూ.82,700 పలికింది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ పదిగ్రాముల బంగారం ధర రూ.330 ఎగబాకి రూ.82,420కి చేరుకోగా, 22 క్యారెట్ ధర మరో రూ.300 అధికమై రూ.75,500గా నమోదైంది. బంగారంతోపాటు వెండి కూడా పరుగులు పెట్టింది. కిలో వెండి ఏకంగా రూ.500 అధికమైంది. బులియన్ మార్కెట్లో వెండి రూ.94 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో కూడా వెండి రూ.1,000 అధికమై రూ.1,05,000 పలికింది.

# బ్యాంకులకు నిధులు కటకట!



**3 లక్షల కోట్లకు చేరిన లోటు**

ఏ పని ముట్టుకోవాలన్న డబ్బే ప్రధానం. కానీ ఈ డబ్బును రుణాలుగా ఇచ్చే బ్యాంకుల వద్ద నగదు కొరత తారా స్థాయికి చేరుకున్నది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు నిధుల లేమితో సతమతమవుతున్నాయి. నిధులు లభించకపోవడంతో భారీ ప్రాజెక్టులకు రుణాలు ఇవ్వడానికి జంకుతున్నాయి. దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థ లిక్విడిటీ లోటు పదేండ్ల గరిష్ఠ స్థాయికి చేరుకున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ లోటు రూ.3.3 లక్షల కోట్లు(38.2 బిలియన్ డాలర్లు)గా ఉన్నట్లు బ్లూంబర్గ్ ఎకానమి ఇండెక్స్‌లో వెల్లడించింది. 2010 తర్వాత నగదు కొరత ఇంతటి స్థాయిలో ఉండటం ఇదే ప్రథమం.

**బ్యాంకింగ్ మార్జిన్లపై ప్రభావం**

నిధులు లేక సతమతమవుతున్న బ్యాంకు లు తమ మార్జిన్లపై ప్రతికూల ప్రభావం చూపనున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు విశ్లేషకులు. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ గణనీయంగా పడిపోతుండటం, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు భగ్గుమంటుండటంతోపాటు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు లిక్విడిటీ తగ్గడానికి ప్రధాన కారణాలని నిపుణులు అంచనావేస్తున్నారు. రూపాయి పతనాన్ని అడ్డుకట్ట వేయడానికి రిజర్వు బ్యాంక్ తనవద్దనున్న డాలర్లను విక్రయిస్తున్నది. అలాగే వేరియబుల్ రేపోరేటు వేలాన్ని నిర్వహిస్తున్నది. బ్యాం కింగ్ వ్యవస్థలోకి నిధుల ప్రవాహాన్ని పెంచేందుకు రోజువారిగా వేలం నిర్వహిస్తున్నది. గడిచిన పదిహేను రోజుల్లోనే రెండుసార్లు నిర్వహించిన వేలం ద్వారా రూ.1.45 లక్షల కోట్ల నిధులను మార్కెట్లోకి చొప్పించింది.

**ఆర్థిక రంగానికి చేటు**

నిధులు లేక బ్యాంకులు సతమతమవుతుండటం దేశ ఆర్థిక వ్యవస్థకు చేటు చేయనున్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసుకుంటున్న భారత ఆర్థిక వ్యవస్థకు బీటలు పడే ప్రమాదం ఉన్నదని వారు హెచ్చరిస్తున్నారు. అతిపెద్ద బ్యాంకులు తమ రుణాలు ఇవ్వడానికి వెనుకంజ వేసే అవకాశాలుండటంతో అతిపెద్ద ప్రాజెక్టులు నత్తనడకన సాగే ప్రమాదం ఉన్నదంటున్నారు. మరోవైపు డిపాజిట్లు అంతంత మాత్రంగానే ఉండటంతో బ్యాంకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థలు నగదు కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో ఎన్బీఎఫ్‌సీలు అత్యధిక వడ్డీకి రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నిధుల కొరత రాకుండా పలు చర్యలు తీసుకోవాలి.

# ఆర్థిక మంత్రి జాన్ మథాయి రాజీనామాకు దారి తీసిన కేంద్ర బడ్జెట్ లీక్ నార్త్ బ్లాక్‌లో బడ్జెట్ ముద్రణ ఎప్పటినుంచంటే



వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌కు సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సిద్ధం అయ్యారు. శుక్రవారం సంప్రదాయం ప్రకారం హల్వా వేడుకలో పాల్గొని ఆర్థికశాఖ అధికారులకు హల్వా పేరుపేరున పంపిణీ చేశారు. హల్వా వేడుకతో నార్త్‌బ్లాక్‌లో గల బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌లో బడ్జెట్ ముద్రిస్తారు. బడ్జెట్‌ను పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే వరకూ బడ్జెట్ తయారీలో నిమగ్నమైన అధికారులు, సిబ్బంది నార్త్‌బ్లాక్‌లోనే ఉంటారు. నార్త్ బ్లాక్‌లో గల ప్రభుత్వ ప్రెస్.. ఆర్థిక, హోంశాఖ కార్యాలయాల మధ్య ఉంటుంది. నార్త్‌బ్లాక్‌లోని ప్రభుత్వ ప్రెస్‌లోనే అన్ని వేళ్లలో బడ్జెట్ ముద్రణ జరుగలేదు. ఎందుకిలా జరిగిందో తెలుసుకుందామా..?! భారత్ రిపబ్లిక్‌గా మారిన తర్వాత 1950లో మింట్‌రోడ్‌లోని రాష్ట్రపతి భవన్‌లో ప్రెస్ ఉండేది. అదే ఏడాది రాష్ట్రపతి భవన్ ప్రెస్ నుంచి కేంద్ర బడ్జెట్ లీక్ అయ్యింది. అప్పటి వరకూ కొన్నేండ్లుగా రాష్ట్రపతి భవన్ ప్రెస్‌లోనే బడ్జెట్ ప్రింటయినా రహస్య గోప్యత ఉల్లంఘన జరుగలేదు. 1950లో బడ్జెట్ లీక్ అయిన తర్వాత దేశానికి అత్యంత ముఖ్యమైన బడ్జెట్ పత్రాలు మరింత సురక్షిత ప్రదేశంలో ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ పత్రాలు లీక్ కావడంతో అప్పటి ఆర్థిక మంత్రి జాన్ మథాయి శక్తిమంతుల ప్రయోజనాలు కాపాడుతున్నారని విమర్శలు ఎదుర్కొన్నారు. దీంతో పార్లమెంట్‌కు బడ్జెట్ సమర్పించిన వెంటనే తన పదవికి రాజీనామా చేశారు. ప్రణాళికా సంఘానికి నిరసనగా జాన్ మథాయి తన పదవికి రాజీనామా చేశారు. 1980లో బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌ను నార్త్ బ్లాక్‌లోని ఆర్థిక, హోంశాఖ కార్యాలయాల మధ్యకు మార్చారు. కేంద్ర బడ్జెట్ తయారీ అత్యంత సురక్షితం, గోప్యంగా సాగేది. ఈ సెక్యూరిటీని మరింత పెంచారు. బడ్జెట్ ప్రింటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి 'లాక్-ఇన్- పీరియడ్' అమల్లోకి వస్తుంది. అంటే ఆర్థికశాఖ అధికారులు, సిబ్బంది నార్త్ బ్లాక్‌లోని ప్రింటింగ్ ప్రెస్‌లోనే ఉండిపోతారు. వారికి బయటి ప్రపంచంతో సంబంధాలు ఉండవు. ఫోన్లను కూడా లోపలికి అనుమతించరు. పార్లమెంట్‌కు కేంద్ర బడ్జెట్ సమర్పించిన తర్వాతే వారు బయటకు వస్తారు.

# రిపబ్లిక్ డే డిస్కౌంట్.. రిలయన్స్ డిజిటల్‌లో రూ.67,499లకే మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా



గతేడాది మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్‌ను గతేడాది భారత్ మార్కెట్‌లో ఆవిష్కరించింది. రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ నేపథ్యంలో విక్రయాలను ప్రోత్సహించడానికి వీలుగా ఈ మోటరోలా ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్ ధరపై భారీ డిస్కౌంట్ అందిస్తోంది. 12జీబీ ర్యామ్‌తోపాటు క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్3 ప్రాసెసర్‌తో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా లాంచింగ్ ధర రూ.99,999. కాగా, ఇప్పుడు రూ.79,999లకే సొంతం చేసుకోవచ్చు. 50-మెగా పిక్సెల్ డ్యుయల్ ఔటర్ కెమెరా, 32- మెగా పిక్సెల్ ఇన్నర్ కెమెరా సెటప్‌తో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్‌ను రిలయన్స్ డిజిటల్ స్టోర్లలో కొనుగోలు చేస్తే రూ.10 వేల డిస్కౌంట్ అందిస్తోంది. రిలయన్స్ డిజిటల్ ఇండియా సేల్ ఈ నెల 26తో ముగుస్తుంది. దీంతోపాటు రూ.6,999 విలువ గల మోటో బడ్స్ ం కూడా అందిస్తోంది. ఈ ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఐసీఐసీఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంక్, బీవోబీ కార్డ్, ఫెడరల్ బ్యాంకు కార్డులపై రూ.2,500 వరకూ డిస్కౌంట్‌తో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ రూ.67,499లకు సొంతం చేసుకోవచ్చు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ గతేడాది జూలైలో ఆవిష్కరించారు. క్వాల్‌కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్‌గా అందుబాటులో ఉంది. ఈ ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీం (1080ఐ2640 పిక్సెల్స్) ఎల్టీపీఓ పోలెడ్ ఇన్నర్ డిస్‌ప్లే విత్ 165 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 4- అంగుళాల కవర్ డిస్‌ప్లే (1080ఐ1272 పిక్సెల్స్) ఎల్టీపీఓ పోలెడ్ ప్యానెల్ విత్ 165 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్), 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ 2ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఉంటాయి. ఈ కెమెరాలు ఫోల్డబుల్ ఔట్‌సైడ్‌గా నిలుస్తాయి. 32-మెగా పిక్సెల్ కెమెరా ఇన్‌సైడ్ ఉంటుంది. ఈ ఫోన్ 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై 6ఈ, బ్లూటూత్ జీపీఎస్, ఎన్ఎఫ్‌సీ కనెక్టివిటీ, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ ఉంటుంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ స్కానర్ ఉంటది. 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్, 15వాట్ల వైర్‌లెస్ చార్జింగ్, 5వాట్ల రివర్స్ వైర్‌లెస్ చార్జింగ్ మద్దతుతో 4,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోందీ ఫోన్.

# అదానీకి శ్రీలంక సర్కారు షాక్!




విద్యుత్ కొనుగోలు ఒప్పందం రద్దు?

విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి సంబం?ధించి ఆంధ్రప్రదేశ్

ఉన్నతాధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పిందన్న ఆరోపణలపై అమెరికాలో దర్యాప్తు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌నకు తాజాగా మరో షాక్ తగిలింది. ఆ ఆరోపణల నేపథ్యంలో శ్రీలంక కూడా తమ దేశంలో అదానీ గ్రీన్ ఎనర్జీ నిర్మిస్తున్న పవన విద్యుత్ ప్రాజెక్టులపై దర్యాప్తు ప్రారంభించినట్లు అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎఫ్‌పీ కథనం పేర్కొంది. అంతేకాదు, గత ఏడాది మే నెలలో అదానీ గ్రీన్ ఎనర్జీతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ దేశ విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఈ విషయాన్ని ధ్రువీకరించారని తన కథనంలో వెల్లడించింది. శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని మన్నార్, పూణెరిన్‌లో మొత్తం 484 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు ఆ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తి చేసే విద్యుత్‌ను 20 ఏళ్ల పాటు కొనుగోలు చేసేందుకు ఆ దేశ మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అదంతా అవాస్తవం: అదానీ గ్రూప్ ఈ వార్తలను ఖండించింది. అవి పూర్తిగా తప్పుడు, పక్కదోవ పట్టించే కథనాలేనని తన ప్రకటనలో పేర్కొంది. "ప్రాజెక్టు పూర్తిగా రద్దు కాలేదు. సాధారణ సమీక్ష ప్రక్రియలో భాగంగా శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం గత సర్కారు హయాంలో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పంద చార్జీలను పునః సమీక్షించాలని నిర్ణయించింది. శ్రీలంక పునరుత్పాదక రంగంలో 100 కోట్ల డాలర్ల (రూ.8,600 కోట్లు) పెట్టుబడులు పెట్టడంతో పాటు ఆ దేశ హరిత ఇంధన రంగం, ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపించే విషయంలో తమ గ్రూప్ కట్టుబడి ఉంద"ని అదానీ గ్రూప్ అధికారిక ప్రతినిధి పేర్కొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com